ప్రకటనల కోసం
సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం 04.11.2024 | సంపుటి : 11 సంచిక : 113 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



## రుణమాఫీ, రేషన్‌కార్డుకు లింకు సరికాదు

**భాజపా ఎంపీ లక్ష్మణ్**

హైదరాబాద్(జనంసాక్షి): రుణమాఫీ చేస్తామని, రైతుబంధు పెంచి ఇస్తామని చేసిన వాగ్దానాలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎగ్గొట్టిందని భాజపా ఎంపీ కె.లక్ష్మణ్ విమర్శించారు. ఈ మేరకు ఆయన

మిగతా 2లో..

## అంబులెన్స్‌లో ఉత్సవానికి సురేశ్ గోపి

**కేంద్రమంత్రిపై కేసు**

**తిరువనంతపురం(జనంసాక్షి):** కేంద్రమంత్రి సురేశ్ గోపి పై కేసు నమోదైంది. ఆయన అంబులెన్స్‌లో త్రిశ్శూర్ ఉత్సవానికి రావడమే అందుకు కారణం.రాజకీయపక్షాల ఫిర్యాదు మేరకు తాజాగా కేరళ పోలీసులు కేసు నమోదు చేశారు. త్రిశ్శూర్ పూరం అనేది కేరళలో ప్రసిద్ధమైన ఉత్సవం. లోక్‌సభ ఎన్నికల సమయంలో త్రిశ్శూర్ నుంచి పోటీకి దిగిన సురేశ్ గోపి..

మిగతా 2లో..

# రెండో రాజధానిలా వరంగల్



## అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం

### కేంద్రం అనుమతిస్తే అందుబాటులోకి మామునూరు విమానాశ్రయం

### మంత్రి పొంగులేటి కీలకవ్యాఖ్యలు

"రాష్ట్రానికి రెండో రాజధానిగా వరంగల్‌ను అన్నివిధాల అభివృద్ధి చేస్తాం.కేంద్ర ప్రభుత్వం అనుమతిస్తే మామునూరు విమానాశ్రయం అందుబాటులో తెస్తాం. ఇది వరంగల్ నగరవాసులకే కాకుండా జిల్లా పరిసర ప్రాంతాల్లో ఉండే ప్రజలందరికీ కూడా ఉపయోగకరం.నగర అభివృద్ధిపై సీఎం ప్రత్యేక దృష్టితో వ్యవహరిస్తున్నారు భద్రకాళీ దేవాలయాన్ని ఆధునీకరించి, చెరువును సుందరీకరిస్తాం.ఆక్రమణలను అరికడతాం.త్వరలోనే కాళోజీ కళాక్షేత్రాన్ని ప్రారంభిస్తాం. మార్చి తరువాత ఉద్యోగల సమస్యల్ని పరిష్కరిస్తాం"

- త్వరలో కాళోజీ కళా క్షేత్రానికి శంకుస్థాపన
- భద్రకాళి దేవాలయాన్ని ఆధునీకరిస్తాం
- భద్రకాళి చెరువు ఆక్రమణలు అరికడతాం
- వరంగల్ అభివృద్ధిపై సీఎం ప్రత్యేక దృష్టి
- ఉద్యోగుల సహకారంతోనే రాష్ట్రాభివృద్ధి
- మార్చి తరువాత వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వెల్లడి

**వరంగల్(జనంసాక్షి):** తెలంగాణకు రెండో రాజధానిగా వరంగల్‌ను అన్నివిధాల అభివృద్ధి చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ క్రమంలోనే రాజధాని అంశంపై మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుమతిస్తే మామునూరు విమానాశ్రయం అందుబాటులోకి వస్తుందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. మరోవైపు నగరంలోని పలు అభివృద్ధి పనుల పురోగతిని ఆయన పరిశీలించారు. త్వరలోనే నగరంలోని కాళోజీ కళా క్షేత్రాన్ని ప్రారంభోత్సవంతో పాటు పలు అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నట్లు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని వివరించారు. ఆయన మాట్లాడుతూ" "వరంగల్ నగరాన్ని రాష్ట్ర రెండో రాజధానిగా అభివృద్ధి చేసే క్రమంలో భాగంగా భద్రకాళి దేవా లయానికి సంబంధించిన మాఢవీధులు, ఆల యానికి ఆనుకుని ఉన్న లేక్‌ను అభివృద్ధి చేసేం దుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అంతేకా కుండా పలు అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి త్వరలోనే శంకుస్థాపన చేయనున్నారు. భద్రకాళి

మిగతా 2లో..



# బీసీ కులగణనకు ప్రత్యేక కమిషన్

### హైకోర్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

### బీసీ కులగణనపై చిత్తశుద్ధితో ఉన్నాం : సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్(జనంసాక్షి):** బీసీ కులగణనకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. హైకోర్టు తీర్పునకు అనుగుణంగా ప్రత్యేక కమిషన్ ఏర్పాటుకు రేపటిలోగా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. బీసీ కులగణనపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం స్పష్టం చేశారు.స్థానిక సం స్థల ఎన్నికల్లో రిజర్వేషన్‌ల కల్పన కోసం రాజకీయంగా వెనుకబడిన వర్గాల (బీసీ) జనాభా గణాంకాల సేకరణకు ప్రత్యేకంగా కమిషన్ ఏర్పాటు చేయాలన్న పిటిషనర్ మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తిని తక్షణం పరిశీలించి నిర్ణయం తీసుకోవాలంటూ ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు అందిన వారంలోగా నిర్ణయం ఉండాలని పేర్కొంటూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కోర్టు ఉత్తర్వుల మేరకు సోమవారం లోపు డెడికేషన్ కమిటీ ఏర్పాటు కానుంది.

## సమన్యాయం జరగాలన్న అంబేద్కర్ కల నిజం చేద్దాం

**మాదిగల ధర్మయుద్ధ మహాసభలో మందకృష్ణ మాదిగ**




2లో

# విద్యుత్‌రంగంలో దేశంలోకెల్లా మేటిగా నిలుస్తాం




యాదాద్రిప్లాంట్‌కు బొగ్గు సరఫరాచేసే గూడ్స్ రైలును ప్రారంభిస్తున్న దృశ్యం

### త్వరలో నూతన విద్యుత్ పాలసీ

- డిమాండ్ మేరకు విద్యుత్ ఉత్పత్తి మార్పులకు అనుగుణంగా గ్రీన్ ఎనర్జీని ప్రవేశపెడుతున్నాం
- యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు ఉత్తమ్ , కొమటిరెడ్డి
- మే నాటికి 4 వేల మెగావాట్ల విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానిస్తామని వెల్లడి

**నల్గొండ(జనంసాక్షి):** త్వరలోనే రాష్ట్రంలో నూతన విద్యుత్ పాలసీని తీసుకురాబోతున్నట్లు ఉపముఖ్యమంత్రి భట్టి తెలిపారు. విద్యుత్ నిపుణులు, ప్రజల అభిప్రాయాలు తీసుకొని నూతన పాలసీని ప్రకటిస్తామ న్నారు. ఆదివారం ఆయన యాదాద్రిథర్మల్‌పవర్‌ప్లాంట్‌ను మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. అనంతరం రామగుండం నుంచి యాదాద్రి ప్లాంట్‌కు బొగ్గును తరలించే గూడ్స్ రైలును జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. మే నాటికి 4 వేల మెగావాట్ల విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధాని స్తాం. రాష్ట్రంలో డిమాండ్ మేరకు విద్యుత్ ఉత్ప త్తి చేపడుతున్నాం. 2028-29 నాటికి విద్యుత్ డిమాండ్ 22, 488 మెగావాట్లకు చేరొచ్చు. 2034-35 నాటికి డిమాండ్ 31,809 మెగావాట్లకు చేరే అకాశం ఉంది. మార్పులకు అనుగుణంగా గ్రీన్ ఎనర్జీని ప్రవేశపెడుతున్నాం" అని వివరించారు.

# ప్రేమ, ద్వేషాల మధ్య పోరు

- నాన్న హంతకురాలితో ఆలింగనం చేసుకున్న వ్యక్తి ప్రియాంక
- ఆమెను సోదరిగా పొందడం నా అదృష్టం
- వయనాడ్ ఎన్నికల ప్రచారంలో రాహుల్



**వయనాడ్(జనంసాక్షి):** భారత రాజ్యాంగాన్ని పరిరక్షించడం దేశంలో ప్రధాన పోరాటమని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. కోపంతోనో ద్వేషంతోనో రాజ్యాంగం రాయలేదని, వినయం, ఆప్యాయతతో రాశారన్నారు.సోదరి ప్రియాంకకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా వయనాడ్‌లోని మనంతవడిలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ప్రసంగించిన రాహుల్.. తమ తండ్రి హత్య కేసులో దోషిని (నళినిని ఉద్దేశిస్తూ) కౌగిలించుకున్న వ్యక్తి ప్రియాంక అని కొనియాడారు. వయనాడ్‌లో జరుగుతున్న ఎన్నిక ప్రేమ, ద్వేషాల మధ్య జరుగుతోన్న పోరాటమన్నారు. "మా నాన్న (రాజీవ్ గాంధీ) హత్యకేసులో దోషిగా తేలిన వ్యక్తిని కౌగిలించుకున్న వ్యక్తి ప్రియాంకా గాంధీ. నళినిని కలిసిన తర్వాత నా దగ్గరకు వచ్చిన ప్రియాంక ఎంతో భావోద్వేగానికి గురయ్యింది. అంతేకాదు, ఆమెను చూస్తే బాధేసినట్లు చెప్పింది" అని రాహుల్ గాంధీ గుర్తు చేసుకున్నారు. ప్రియాంకను సోదరిగా పొందడం తన అదృష్టమని, ఇప్పుడు వయనాడ్‌లో విజయం సాధిస్తే అత్యుత్తమ ఎంపీగాను ఉంటారని చెప్పారు.దేశంలో ఇప్పుడు రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాటం

మిగతా 2లో..

## రైతులను మోదీ సర్కార్ విస్మరిస్తోంది

**స్నేహితులకేమో రూ.లక్షల కోట్ల రుణమాఫీ**

**వయనాడ్ ర్యాలీలో ప్రియాంక గాంధీ విమర్శలు**

వార్త 2లో

## మద్దతు ధర ఇవ్వండి

**సిద్దిపేట(జనంసాక్షి)** తెలంగాణలో రైతుల పరిస్థితి గాలిలో దీపంలా మారిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో సోయాబీన్ రైతులకు ఇంకా డబ్బులు చెల్లించలేదన్నారు. ఆదివారం సిద్దిపేటలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాలోనే 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండితే ప్రభుత్వం 800 మెట్రిక్ టన్నులే కొనుగోలు చేసిందని ఆరోపించారు."అకాల వర్షానికి చాలా చోట్ల ధాన్యం తడిసిపోయాయి. కొబ్బరికాయలు కొట్టి కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నారు కానీ.. వడ్లు కొనేవారు లేరు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మాటలు ఎక్కువ.. చేతలు తక్కువ. ఈ ప్రభుత్వం

మిగతా 10లో..

# ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టో విడుదల



- గిరిజనులపై వరాల జల్లు
- అన్ని పార్టీలకు భిన్నంగా భాజపా సంక్షేమ పథకాలు
- కేంద్రమంత్రి అమిత్ షా

**రాంచీ(జనంసాక్షి):** ఝార్ఖండ్‌లోకి అక్రమంగా ప్రవేశిస్తున్న చొరబాటుదారులను తరిమికొడతామని కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. సోరెన్ ప్రభుత్వ పాలనలో అక్రమవలసదారుల సంఖ్య ఎక్కువ అవుతున్నందువల్ల సంతాల్ పరగణాలో గిరిజన జనాభా తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. భాజపా అధికారంలోకి వస్తే రాష్ట్రంలో చొరబాటుదారులు ఆక్రమించుకున్న భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడానికి చట్టం తెస్తుందని తెలిపారు. అక్రమార్కులు ఇక్కడికి వచ్చి ఆడబిడ్డలను ప్రలోభపెట్టి

మిగతా 2లో..

# అనుమతులు లేకుండా టెండర్లా!

**'సీతారామ'పనులపై కేటీఆర్**

**హైదరాబాద్(జనంసాక్షి):** సీతారామ ఎత్తిపోతల పథకం పనులకు అనుమతులు లేకుండానే టెండర్లు ఎలా పిలుస్తారని భారాస కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు.కోటి ఎకరాలకు నీరందిస్తున్న కాళేశ్వరంపై కమిషన్ వేశారు. ఇప్పుడు మీపై ఏ కమిషన్‌తో విచారణ చేయించాలని దుయ్యబట్టారు. మత్స్యకారుల జీవితాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మట్టి కొట్టిందని.. రాష్ట్రంలో 20 వేల టన్నుల మత్స్య సంపద దిగుబడి తగ్గడంపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు

మిగతా 10లో..



## ఒక్కటీ గెలవలేదు.. సెంచరీ కొడతారా!

**భారాస వ్యాఖ్యలపై ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఎద్దేవా**

**నిరంకుశత్వాన్ని తరిమికొట్టి ప్రజలు ప్రజాస్వామ్య పాలనను తెచ్చుకున్నారని వ్యాఖ్య**

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో నిరంకుశత్వాన్ని తరిమికొట్టి ప్రజలు ప్రజాస్వామ్య పాలనను తెచ్చుకున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.లోక్‌సభ ఎన్నికల్లో ఒక్కసీటైనా గెలవని పార్టీ.. వంద సీట్లు ఎలా గెలుస్తుందని ప్రశ్నించారు. ఆర్నెళ్ల క్రితమే భారాస పార్టీకి ప్రజలు

మిగతా 2లో..

# నివురుగప్పిన నిప్పులా పశ్చిమాసియా

**ఇజ్రాయెల్‌కు మద్దతుగా గల్ఫ్‌కు చేరుకున్న అమెరికా భారీ బి-52 యుద్ధ విమానాలు**

### ఫైటర్ జెట్లు, ట్యాంకర్ ఎయిర్ క్రాఫ్ట్‌లు, బాలిస్టిక్ మిసైల్స్ కూడా తరలింపు

### అగ్రరాజ్య చర్యలపై భగ్గుమన్న ఇరాన్ • గట్టి సమాధానం చెబుతామని హెచ్చరిక

### తాజా చర్యలతో తమ అణు విధానాన్ని పునః పరిశీలించాల్సి ఉంటుందని వెల్లడి



**టెహ్రాన్(జనంసాక్షి):** అమెరికాకు చెందిన భారీ యుద్ధ విమానాలు బి-52 స్ట్రాటోఫోర్ట్రెస్‌లు పశ్చిమాసియాకు చేరుకున్నాయి. అమెరికా సైన్యానికి చెందిన సెంట్రల్ కమాండ్ ఈ విషయాన్ని ప్రకటించింది. ఇరాన్‌ను ఎదుర్కొనేందుకు తాము ఈ విమానాలను మోహరిస్తామని అగ్రరాజ్యం హెచ్చరించిన కేవలం 24 గంటల్లోనే ఇవి గల్ఫ్ ప్రాంతానికి చేరుకోవడం గమనార్హం. "మినాటో ఎయిర్ బేస్‌లోని 5వ బాంబ్ వింగ్‌కు చెందిన బి-52 స్ట్రాటజిక్ బాంబర్లు ఇప్పుడే సెంట్రల్ కమాండ్ ఏరియాకు చేరుకున్నాయి" అని సెంట్ కామ్ ఎక్స్‌లో పోస్టు చేసింది. శుక్రవారం సాయంత్రం బాంబర్లను ఆ ప్రాంతానికి పంపిస్తున్నట్లు అమెరికా పేర్కొంది. వీటితోపాటు ఫైటర్ జెట్లు, ట్యాంకర్ ఎయిర్ క్రాఫ్ట్‌లు, బాలిస్టిక్ మిసైల్స్ కూడా తరలించింది. ఈ సందర్భంగా పెంటగాన్ ప్రతినిధి మేజర్ జనరల్

మిగతా 10లో..

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
04.11.2024





## పేదింటి అమ్మాయి పెళ్లికి ఉప్పల ఫౌండేషన్ చేయూత


**హైదరాబాద్(జనంసాక్షి):**నాగోల్ లో ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంపు కార్యాలయంలో చింతకుంట వెంకటేశ్వర్లు – ఆది లక్ష్మిల కుమార్తె కీర్తీ వివాహానికి టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త పుస్తె, మెట్టెలు, చీర,గాజులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ఆడపిల్లల వివాహానికి ఉప్పల ఫౌండేషన్ ద్వారా అనేక మందికి పుస్తే మట్టలు అందజేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో చింతల రజినీకాంత్, లోకేష్ , హర్ష వర్ధన్ ,నాగరాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'మహాయుతి'ని ప్రజలు క్షమించరు:జైరాం రమేష్

**జనంసాక్షి:**మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అధికార కూటమి 'మహాయుతి'పై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.ఈ కూటమి ద్రోహంతో ఏర్పాటైందని, ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో జరిగిన వైఫల్యాలను రాష్ట్ర ప్రజలు క్షమించరన్నారు. భాజపా, శివసేన (శిందే వర్గం), ఎన్సీపీ (అజిత్ వర్గం) సారథ్యంలో కొనసాగుతున్న మహాయుతి కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు అత్యంత నిర్లక్ష్యానికి గురవుతున్నారని ఆరోపించారు. పెద్ద పెద్ద హామీలేవీ అమలు చేయలేదని ఆరోపించారు. మరఠ్వాడా నుంచి ప్రతి గ్రామానికీ తాగునీరు పంపిణీ చేసేందుకు వాటర్ గ్రిడ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి నేటికీ నెరవేర్చలేదని జైరాం రమేశ్ మండిపడ్డారు. రైతులు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీల్లో అనేకం నెరవేర్చలేదన్నారు. జలయుక్త్ శివిర్ అని వాగ్దానం చేసి.. జల్‌ముక్త్ శివిర్‌గా మార్చారన్నారు. మహాయుతి కూటమిని ప్రజలు క్షమించబోరని.. 2019లో నాటి సీఎం దేవేంద్ర ఫడణవీస్ రూ.20వేల కోట్ల నుంచి 25వేల కోట్ల ప్యాకేజీతో ప్రతి గ్రామానికీ పైపులైన్ ద్వారా తాగునీరు అందిస్తామని చెప్పిన హామీని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ ఏడాది వేసవి నాటికి ఐదేళ్లు గడిచినా.. ఇంతవరకు తాగునీటి సమస్యకు పరిష్కారం చూపించలేకపోయారన్నారు.

# రెండో రాజధానిలా వరంగల్





జలాశయాన్ని పూర్తిస్థాయిలో తాగునీటి జలాశయంగా మారుస్తాం. త్వరలో సర్వే నిర్వహించి, భద్రకాళి జలాశయం ఆక్రమణలు తొలగిస్తాం. అలానే వరంగల్ నగరవాసులకే కాకుండా జిల్లా పరిసర ప్రాంతాల్లో ఉండే ప్రజలందరికీ కూడా ఉపయోగకరమైన ఒక మంచి విమానాశ్రయాన్ని కూడా ఈ ప్రభుత్వం ఇవ్వబోతోంది." అని అన్నారు.అనంతరం అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న మంత్రి శ్రీనివాస్ రెడ్డి, మాడవీధుల అభివృద్ధి పనులపై కూడా అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరోవైపు జలాశయానికి సంబంధించిన వివరాలను అధికారులను అడగగా సరిగా స్పందించకపోవడంతో అధికారుల తీరుపై మంత్రి మండిపడ్డారు.ఇదిలా ఉండగా గొల్లగూడెం రోడ్డులోని చెరుకూరి వారి మామిడి తోటలో ఆదివారం తెలంగాణ ఉద్యోగులు, గెజిటెడ్ ఆఫీసర్స్, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్స్ (టి.జి.ఈ.జే.ఏ.సి.) ఆధ్వర్యంలో నిర్వహించిన సకల ఉద్యోగుల కార్తీక మాస వన సమారాధన, ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆత్మీయ అతిథులుగా హాజరు కాగా, ఉద్యోగుల ఐకాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాస రావు, చైర్మన్ మారం జగదీశ్వర్ ఆత్మీయ అతిథులకు శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.

## ఒక్కటీ గెలవలేదు.. సెంచరీ కొడతారా!

బుద్ధి చెప్పారని, లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి 16 చోట్ల డిపాజిట్లు కూడా రాలేదన్నారు. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్‌లో పోస్టులు పెట్టడం తప్ప.. ప్రజల వద్దకు వెళ్లింది లేదని విమర్శించారు. ఎక్స్‌వేదికగా తప్పుడు ప్రచారం చేస్తున్న కేటీఆర్‌కు ఎలాన్ మస్క్ సన్మానం చేస్తారని ఎద్దేవా చేశారు.

## అంబులెన్స్‌లో ఉత్సవానికి సురేశ్ గోపి

ఈ ఉత్సవానికి తన వాహనంలో కాకుండా అంబులెన్స్‌లో వచ్చారు. దీన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా ఖండించాయి. సురేశ్ గోపికి సహాయం చేసేందుకే ఉత్సవానికి అంతరాయం కలిగించినట్లు ఆరోపించాయి. నాటి నుంచి దీనిపై వివాదం నడుస్తోంది. తాజాగా దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు.దీనిపై సురేశ్ గోపి స్పందించారు. అవన్నీ ఆరోపణలంటూ తోసిపుచ్చారు. "ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్లు నేను అంబులెన్స్‌లో ఉత్సవానికి రాలేదు. అవన్నీ అవాస్తవాలు. నా సొంత కారులోనే అక్కడికి వచ్చాను. నేను అంబులెన్స్‌లో రావడం ఎవరైనా చూశారా..? ఒకవేళ చూస్తే అందుకు తగిన ఆధారాలు చూపించాలి. మీరు నిజాన్ని బయటపెట్టాలంటే.. సీఎం పినరయి విజయన్ ఆధ్వర్యంలోని పోలీసుల విచారణ సరిపోదు. ఈ కేసు దర్యాప్తు బాధ్యతలను సీబీఐకు అప్పగించాలి. నేను అన్నింటికీ సిద్ధంగా ఉన్నా" అంటూ సవాల్ విసిరారు.సార్వత్రిక ఎన్నికల్లో త్రిశ్శూరు నుంచి సురేశ్ గోపి విజయం సాధించారు. సీపీఐ నేత వీఎస్ సునీల్ కుమార్‌పై దాదాపు 70వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే.

# ఝార్ఖండ్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల

**వారిని తలకిందులుగా వేలాడదీస్తాం: అమిత్ షా**

ఝార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. భాజపా ఇప్పటికే 'సంకల్ప్ పత్ర' పేరుతో మ్యానిఫెస్టోను ప్రకటించింది. ఈ క్రమంలోనే బరకట్టా, సిమారియాల్లో నిర్వహించిన ప్రచార సభల్లో కేంద్ర మంత్రి అమిత్ షా (ఎతిబి రాష్ట్రజీష్ర) పాల్గొని హేమంత్ సర్కారుపై విరుచుకుపడ్డారు. మహిళలను వేధించే చొరబాటుదారులను తలకిందులుగా వేలాడదీస్తామని హెచ్చరించారు. జేఎంఎం ప్రభుత్వం తప్పుడు విధానాల వల్ల ఎక్సైజ్ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ సమయంలో 17 మంది ప్రాణాలు కోల్పోయారని విమర్శించారు. నక్సలిజానికి కొందరు ఆజ్యం పోస్తున్నారని ఆరోపిస్తూ.. 2026 మార్చి నాటికి ఈ సమస్యను నిర్మూలిస్తామని ఉద్ఘాటించారు."ఇటీవలి లోక్‌సభ ఎన్నికల ఫలితాల ప్రకారం చూస్తే.. ఝార్ఖండ్ ఎన్నికల్లో 81 స్థానాల్లో ఎన్డీయే 52 కైవసం చేసుకుంటుంది. అధికారంలోకి రాగానే అవినీతి నేతలను కటకటాల వెనక్కు పంపుతాం. రూ.1.36 లక్షల కోట్లు బొగ్గు గనుల బకాయిలు క్లియర్ చేయమని హేమంత్ సోరెన్ కోరుతున్నారు. కానీ, కేంద్రం ఇప్పటికే ఝార్ఖండ్‌కు రూ.3.80 లక్షల కోట్లు కేటాయించింది" అని అమిత్ షా పేర్కొన్నారు. అంతకుముందు రాంచీలో నిర్వహించిన సభలో చొరబాటుదారులపై మండిపడ్డారు. ఝార్ఖండ్‌లోకి అక్రమంగా ప్రవేశిస్తున్న వారిని తరిమికొడతామన్నారు. ఇదిలా ఉండగా.. రాష్ట్రంలో ఈ నెల 13, 20న రెండు దశల్లో ఎన్నికలు జరగనుండగా.. 23న ఫలితాలు వెల్లడికానున్నాయి.

**భాజపా మ్యానిఫెస్టోలోని ముఖ్యాంశాలు**

రూ.500లకే గ్యాస్ సిలిండర్
ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగావకాశాలు
మహిళలకు ప్రతి నెలా రూ.2,100
ఉమ్మడి పౌరస్మృతి అమలు

పెళ్లిళ్లు చేసుకొని భూములను ఆక్రమించుకుంటున్నారని షా ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్ని అరికట్టకపోతే రాష్ట్ర సంస్కృతికి, ఉపాధికి, ఆడబిడ్డలకు భద్రత ఉండదని అన్నారు. రాష్ట్రంలో ఉమ్మడి పౌర స్మృతి (యూనిఫాం సివిల్ కోడ్) ప్రవేశపెడతామని.. అయితే గిరిజనులను దానికి దూరంగా ఉంచుతామన్నారు. రాంచీలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న అమిత్ షా 'సంకల్ప్ పత్ర' పేరుతో భాజపా మ్యానిఫెస్టో విడుదల చేశారు. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు భిన్నంగా భాజపా సంక్షేమ పథకాలను రూపొందిస్తోందని అన్నారు. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను మాట తప్పకుండా నెరవేరుస్తున్నామని పేర్కొన్నారు. పేపర్ లీక్‌లకు పాల్పడుతున్న వారిపై సీబీఐ, సిట్ సోదాలు నిర్వహించి, దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ఝార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) చొరబాటుదారులను ప్రోత్సహిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు భద్రత కల్పించడంలో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ విఫలమయ్యారని మండిపడ్డారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న ఝార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) చొరబాటుదారులను ప్రోత్సహిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు భద్రత కల్పించడంలో ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ విఫలమయ్యారని మండిపడ్డారు. వారికి తగిన బుద్ధి చెప్పాలంటే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు భాజపాను గెలిపించాలని కోరారు.ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలు ఎన్డీయే, ఇండియా కూటములకు అగ్ని పరీక్షగా మారాయి. ఝార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) అధినేత హేమంత్ సోరెన్ నేతృత్వంలోని ఇండియా కూటమితోపాటు జైరాం మహతో ఏర్పాటు చేసిన కూటమి భాజపాకు సవాలు విసురుతుండగా.. హిందుత్వతోపాటు జేఎంఎం నేతల అవినీతి అంశాలు ఇండియా కూటమిని కలవరపెడుతున్నాయి. ఝార్ఖండ్ లో మొత్తం 81 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఈ నెల 13, 20న రెండు దశల్లో ఎన్నికలు జరగనుండగా.. 23న ఫలితాలు వెల్లడికానున్నాయి.

# నువ్వా..నేనా..

## ఉత్కంఠ భరితంగా అమెరికా ఎన్నికల ఘట్టాలు



**జనంసాక్షి:**2024 అమెరికా అధ్యక్ష ఎన్నిక ల్లో ప్రతిదశలోనూ తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అధ్యక్ష అభ్యర్థిపై హత్యాయత్నం జరగ్గా.. మరోసారి ప్రచారం మధ్యలో ఏకంగా ప్రధాన పార్టీ అభ్యర్థినే మార్చేసింది. ప్రచారం ఆసాంతం నువ్వా నేనా అన్నట్లు సాగుతోంది. ఈ ఏడాది మే 30న ట్రంప్ ఓ హష్ మనీ కేసులో దోషిగా తేలారు. ఇది రిపబ్లికన్లకు తీవ్రమైన షాక్. 2016లో ఎన్నికల విజయం వేళ శృంగార తార స్ట్రామీ డేనియల్స్‌కు కొంత సొమ్ము చెల్లించారు. దీనికి బదులు ఆమె ట్రంప్‌తో సంబంధాన్ని వెల్లడించకుండా ఉండాలన్నది నిబంధన. ఈ సొమ్మును ట్రంప్ వ్యాపారాల్లో తప్పుడు లెక్కలు చూపించి తీసుకొచ్చిందిగా గుర్తించారు. ఈ విచారణ సందర్భంగా ట్రంప్‌తో తన శృంగార అనుభవాలను న్యాయస్థానానికి వెల్లడించింది. కానీ, ఈ తీర్పుతో ట్రంప్ ఎన్నికల్లో పాల్గొనకుండా అనర్హత వేటు వేసే చట్టాలు ఏమీలేవు. దీంతో ఆయన రేసులో కొనసాగారు.అధ్యక్ష ఎన్నికల తొలి డిబేట్‌లో బైడెన్ ప్రదర్శనతో డెమోక్రట్లలో తీవ్ర నిస్పృహ మొదలైంది. పార్టీ నామినీగా ఎన్నికల్లోకి దిగిన ఆయన జూన్ 27న జరిగిన కార్యక్రమంలో ట్రంప్ ముందు తేలిపోయారు. 81 ఏళ్ల బైడెన్ చర్చా కార్యక్రమంలో తరచూ తడబడ్డారు. అంతేకాదు.. చాలా విషయాలు ఆయన మర్చిపోయారు. ఆ తర్వాత రేసు నుంచి వైదొలగాలని విరాళాల దాతల నుంచి బైడెన్‌పై ఒత్తిడి పెరిగింది. కానీ, అదో పీడకల అని చెప్పి ముందడుగు వేశారు. ఆ చర్చ తర్వాత ట్రంప్ మద్దతు గణనీయంగా పెరిగిపోయింది. పెన్సిల్వేనియాలో జులై 13న ట్రంప్‌పై ఓ యువకుడు కాల్పులు జరిపాడు. ఈ ఎన్నికల మొత్తంలో అత్యంత సంచలన ఘటన ఇదే. గాయాలపాలైన ట్రంప్.. రక్తమోడుతూ పిడికిలి బిగించి 'ఫైట్.. ఫైట్.. ఫైట్' అంటున్న వీడియో వైరల్‌గా మారింది. అమెరికా రాజకీయ చరిత్రలోనే అత్యంత కీలక కాల్పులు జరిపిన థామస్ మాథ్యూ క్రూక్స్‌ను సీక్రెట్ సర్వీస్ దళం కాల్చి చంపింది. ఆ తర్వాత ఓ సభలో ట్రంప్ మాట్లాడుతూ 'నేను ప్రజాస్వామ్యం కోసం తూటా దెబ్బతిన్నాను' అని ప్రకటించారు. ఈ ఘటన రిపబ్లికన్ల రేటింగ్‌ను బాగా పెంచింది. ట్రంప్‌పై కాల్పుల ఘటన తర్వాత ఉలిక్కిపడ్డ డెమోక్రట్లు తమ విజయావకాశాలు సన్నగిల్లాయని గ్రహించారు. ఈ నేపథ్యంలో నాన్సీ పెలోసీ వంటి నేతలు అధ్యక్ష అభ్యర్థిత్వం నుంచి బైడెన్ వైదొలగాలని బలంగా డిమాండ్ చేశారు. స్వపక్షంలోనే వ్యతిరేకత తట్టుకోలేక బైడెన్ జులై 21న రేసు నుంచి తప్పుకొంటున్నట్లు ప్రకటించి.. కమలా హారిస్ పేరును నామినేట్ చేశారు. 1968 తర్వాత తొలిసారి సిట్టింగ్ అధ్యక్షుడు ఎన్నికల్లో పాల్గొననట్లైంది. ఇక హారిస్ రాకతో ట్రంప్‌నకు మళ్లీ బలమైన పోటీ మొదలైంది.సెప్టెంబర్ 15న ట్రంప్ ఫ్లోరిడాలోని తన ప్రైవేటు గోల్ఫ్‌కోర్స్‌లో ఉండగా.. కాల్పుల చప్పుళ్లు వినిపించాయి. ఓ దుండగుడు భారీ ఆయుధంతో కనిపించడంతో సీక్రెట్ సర్వీస్ సిబ్బంది వెంటాడారు. అతడిని రెయాన్ రౌత్‌గా గుర్తించారు.రేసులోకి వచ్చిన నాటి నుంచి హారిస్ వేగంగా పుంజుకొన్నారు. ఎన్నికల తేదీ దగ్గరపడే కొద్దీ ఆమె చాలా సర్వేల్లో ట్రంప్‌ను వెనక్కి నెట్టేశారు. ముఖ్యంగా సెప్టెంబర్ 10వ తేదీన జరిగిన చర్చా కార్యక్రమంలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిని ఓడించారు. ఆ తర్వాత చర్చా కార్యక్రమాలకు ట్రంప్ ఆసక్తి చూపించలేదు.ఇక అక్టోబర్ 27న న్యూయార్క్ మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో జరిగిన కార్యక్రమంలో ఓ రిపబ్లికన్ వక్త ప్యూర్టోరికోను చెత్తతో పోల్చడం వివాదం రేపింది. ఆ తర్వాత ట్రంప్ మద్దతుదార్లను బైడెన్ చెత్తతో పోల్చారు. ఈ అంశం కూడా హారిస్ పుంజుకోవడానికి కొంత ఉపయోగపడింది. అక్టోబర్ 29న శ్వేతసౌధం ఎదుట నేషనల్ మాల్ వద్ద జరిగిన కార్యక్రమంలో వేల మంది పాల్గొనడం రిపబ్లికన్లను ఆందోళనకు గురిచేసింది.

**నేను అధికారంలోకి వస్తే ధరలు అదుపులోకి :ట్రంప్**

**న్యూయార్క్(జనంసాక్షి):**అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారం తుది దశకు చేరుకుంది. అభ్యర్థులు డొనాల్డ్ ట్రంప్ కమలా హారిస్ పోటాపోటీగా ర్యాలీలు నిర్వహిస్తున్నారు. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ స్వింగ్ స్టేట్ నార్త్ కరోలినాలోని గ్రీన్స్‌బోరోలో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. మంగళవారం ఎన్నికలు జరిగిన అనంతరం ప్రజల ఓట్లతో గెలిచి అధ్యక్ష పీఠాన్ని అధిరోహిస్తానని ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు. తాను అధ్యక్షుడిగా బాధ్యతలు చేపడితే దేశంలో ఉన్న ద్రవ్యోల్బణాన్ని అంతం చేస్తానని, విపరీత చర్యలకు పాల్పడే నేరస్థులపై కఠిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ప్రజలు తమ ఓటుతో హారిస్‌ను ఇంటికి సాగనంపాలని.. ఆమె ఓటమితోనే అమెరికా రక్షణ సాధ్యమవుతుందన్నారు. తాను అధికారంలోకి వస్తే పన్నులను తగ్గిస్తానని, వేల అమెరికన్ కంపెనీలను వెనక్కి తీసుకొచ్చి కార్మికుల వేతనాలను పెరిగేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. కమలా హారిస్ అధికారంలోకి వస్తే అమెరికాలో అభివృద్ధి కుంటుపడుతుందని, ఆర్థిక వ్యవస్థ పతనమవుతుందని విమర్శించారు. దాని వల్ల అమెరికన్లకు కోలుకోలేని దెబ్బ తగులుతుందని హెచ్చరించారు.అమెరికా అధ్యక్ష ఎన్నికలు నవంబరు 5న జరగనుండగా పలు ప్రాంతాల్లో ముందస్తు ఓటింగ్ నిర్వహిస్తున్నారు. దీని ద్వారా ఇప్పటికే దాదాపు 6.1 కోట్ల మంది ప్రజలు తమ ఓటుహక్కును వినియోగించుకున్నట్లు సమాచారం. అధ్యక్ష అభ్యర్థుల మధ్య గట్టి పోటీ నెలకొంది. మరోవైపు జార్జియా, నార్త్ కరోలినా ప్రాంతాల్లో హారిస్, ట్రంప్‌ల మధ్య గట్టి పోటీ ఉన్నట్లు తాజా సర్వేలు వెల్లడిస్తున్నాయి. జార్జియాలో ట్రంప్‌నకు 48 శాతం, హారిస్‌కు 47శాతం మద్దతుగా ఉన్నారు. ఇక, నార్త్ కరోలినాలో హారిస్‌కు 48 శాతం, ట్రంప్‌నకు 47 శాతం మద్దతుగా ఉన్నట్లు సర్వేలో వెల్లడైంది. 2008 ఎన్నికల్లో డెమోక్రటిక్ నుంచి అధ్యక్ష రేసులో ఉన్న ఒబామాకు నార్త్ కరోలినా మద్దతిచ్చింది. అయితే, తరువాత ఎన్నికల నుంచి రిపబ్లికన్ అభ్యర్థులకు మద్దతుగా నిలవడం గమనార్హం.

# రైతులను మోదీ సర్కార్ విస్మరిస్తోంది



**వయనాడ్‌వయనాడ్** త్వరలో వయనాడ్ లో జరగనున్న ఉప ఎన్నికలో విజయం సాధించేందుకు కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా తీవ్రంగా శ్రమిస్తున్నారు.ఈ నేపథ్యంలోనే అక్కడ ఏర్పాటు చేసిన ర్యాలీలో పాల్గొన్న ఆమె.. వయనాడ్ ప్రజల కోసం రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటాన్ని గురించి ప్రస్తావించారు. ఈ సందర్భంగా భాజపాపై తీవ్ర ఆరోపణలు చేశారు."నా సోదరుడు రాహుల్ గాంధీ సత్యం కోసం ఎంతో పోరాటం చేస్తున్నారు. ఈ విషయం వయనాడ్ ప్రజలకు అర్థమైంది. అతడికి వ్యతిరేకంగా తప్పుగా ప్రచారాలు జరిగాయి. అవన్నీ ఆరోపణలని వయనాడ్ గ్రహించింది. స్థానిక మెడికల్ కళాశాలలో సౌకర్యాలను మెరుగుపరచడానికి ఆయన ఎంతో పోరాడారు. ఆ సమస్యలను పరిష్కరిస్తాను" అని హామీ ఇచ్చారు. "రాహుల్ గాంధీ ఓ మార్గం చూపారు. ఆయన మీ సమస్యలను పార్లమెంట్‌లో లేవనెత్తారు. కానీ, ప్రభుత్వాలు మాత్రం ప్రజల కోసం పని చేయడం లేదు. దేశానికి వెన్నెముక అయిన రైతును మోదీ సర్కార్ పట్టించుకోవడం లేదు. కనీసం మద్దతు ధర ప్రకటించలేదు. వారికి మిత్రులైన కొందరు వ్యాపారవేత్తలకు రూ. 16 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేశారు. కానీ, మీ సమస్యలను పరిష్కరించాలని అనుకోవడం లేదు. ఉద్యోగ అవకాశాలు, మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడం వారి లక్ష్యం కాదు. అధికారం కోసమే వారి పోరాటం. అందుకోసం సమాజాన్ని విభజించి, ద్వేషాన్ని వ్యాప్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నారు" అని ప్రియాంక గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. తన సోదరి తరఫున రాహుల్ ఈ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "ప్రియాంక గాంధీ నా సోదరి కావడం నిజంగా నా అదృష్టం. ఆమె మీకు తల్లి, సోదరి, కూతురిలా ఉంటుంది. మీరు త్వరలో అత్యుత్తమ ఎంపీని పొందుతారని విశ్వసిస్తున్నా" అని అన్నారు.

**ప్రేమ, ద్వేషాల మధ్య పోరాటం**

జరుగుతోందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ద్వేషంతోనో, కోపంతోనే రాజ్యాంగాన్ని రాయలేదని.. బ్రిటిషర్లకు వ్యతిరేకంగా పోరాడి, ఏళ్లపాటు జైళ్లలో గడిపిన వారు వినయంతో, ప్రేమతో దీనిని రాశారన్నారు. అందుకే మనకు కావాల్సింది ద్వేషపూరిత రాజకీయాలు కాదని, ప్రేమ, ఆప్యాయతతో కూడిన రాజకీయాలు అవసరమన్నారు.

# సమన్యాయం జరగాలన్న అంబేద్కర్ కల నిజం చేద్దాం

## 59 కులాల ఆస్తి ఒక్కరికే కావాలంటే అది సమానత్వమా ? మాదిగల ధర్మయుద్ధ మహాసభలో మందకృష్ణ మాదిగ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి(జనంసాక్షి):**మాలలు ఎవరు చెప్పినా వినరా అని 59 కులాల ఆస్తిని ఒక మాలలే అనుభవించాలనేది ఎంతవరకు సమంజసం అని మందకృష్ణ మాదిగ అన్నారు. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇఎస్ఆర్ గార్డెన్లో మాదిగల ధర్మయుద్ధ మహాసభను నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మాలలు ఎవరు చెప్తే వింటారు, రాష్ట్రపతి చెప్పిన, ప్రధానమంత్రి, చివరికి సుప్రీంకోర్టు చెప్పిన వినడం లేదన్నారు. 59 కులాల ఆస్తి ఒకరికి కావాలంటే అది న్యాయమా, సమానత్వం 59 కులాలకు సమాన వాటా అందించాలని ఆనాటి అంబేద్కర్ కల అని, ఆ కలను మనం నిజం చేయాలని, పిలుపునిచ్చారు. త్వరలో ఏ నిర్ణయం తీసుకున్న ఆ నిర్ణయానికి కట్టుబడి ఉండాలని మాదిగలకు పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయకపోతే పెద్ద ఎత్తున దిగ్బంధాలు, ఉద్యమాలు ఉంటాయని మందకృష్ణ మాదిగ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎమ్మార్పీఎస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి బట్ట వెంకట రాములు, ఎమ్మార్పీఎస్ మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు సత్తిగారి లక్ష్మి, సామెల్, నిజాంబాద్ జిల్లా అధ్యక్షులు ప్రమోద్, ఎస్సీ ఎస్టీ జర్నలిస్ట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాదేపురం గంగన్న, పోశెట్టి, పురుషోత్తం, బాలరాజు, పద్మారావు, లావణ్య, బట్ట రమేష్, కొంగల భూమేష్, రాజ నరసయ్య, టీచర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ, రేషన్‌కార్డుకు లింకు సరికాదు

ఓ ప్రకటన విడుదల చేశారు. 'రైతులకు రైతుబంధు రాదు, రుణమాఫీ పూర్తి కాదు, బోనస్ బోగస్ అయిపాయే' అని ఎద్దేవా చేశారు. పంటలు కొనే దిక్కు లేదు.. పత్తి రైతులకు మద్దతు ధర లేదన్నారు. రైతులకు వ్యవసాయ రుణాలు ఇచ్చే సమయంలో రేషన్ కార్డు ఆధారంగా ఇచ్చారా? రుణమాఫీకి, దీనికి లింకు పెట్టడమేంటి?అని ప్రశ్నించారు. "అధికారంలోకి వచ్చేందుకు మాయమాటలు చెప్పారు. రైతు భరోసా ఎకరానికి రూ.15 వేలు ఇస్తామన్నారు. తీరా అధికారంలోకి వచ్చాక రోజుకో మాట మాట్లాడుతూ అన్నదాతలను మోసం చేస్తున్నారు. కాంగ్రెస్ వచ్చాక 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెబుతున్న రేవంత్ రెడ్డి.. ఆ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు, పరీక్షలు ఎప్పుడు నిర్వహించారో చెప్పే దమ్ముందా? గతేడాది శాసనసభ ఎన్నికలకు ముందు ఏడాదిలో 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి విద్యార్థులకు నమ్మబలికారు.. ఆ హామీలన్నీ ఏమయ్యాయి? అధికారంలోకి వచ్చిన పది నెలల్లో కాంగ్రెస్ నాయకులు 25 విదేశీ పర్యటనలు చేశారు. రైతుబంధు, రుణమాఫీకి పైసలు లేవు కానీ మీ విదేశీ పర్యటనలకు డబ్బులు ఎక్కడినుంచి వస్తున్నాయి? పథకాలను అమలు చేయకుండా తెరపైకి రోజుకో డైవర్షన్ తెస్తూ హై'డ్రామా' చేస్తున్నారు. కొత్త ప్రాజెక్టులు నిర్మించడం లేదు.. ఆరు గ్యారంటీలను అమలు చేయడంలేదు. తేమ పేరుతో అడ్డగోలుగా కొర్రీలు పెట్టి పత్తి కొనకుండా నిరాకరిస్తున్నారు. 420 హామీల అమలు చేతకాక రోజుకో డ్రామా ఆడుతున్నారు" అని లక్ష్మణ్ విమర్శించారు.

# ఇండియన్ గ్రాండ్ మాస్టర్ అర్జున్‌కు సత్కారం



**కరీంనగర్ బ్యూరో, నవంబర్ 03 (జనంసాక్షి) :** ప్రపంచ చెస్ , ఒలంపియాడ్ లలో అద్వితీయ ప్రతిభ కనబరిచి విజయాలు సాధించిన ఇండియన్ గ్రాండ్ మాస్టర్ ఎరగైసి అర్జున్ ను ఆదివారం కరీంనగర్ జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి అను కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. భారత నెంబర్ వన్ గ్రాండ్ మాస్టర్ ప్రపంచ 3వ చదరంగం ఆటగాడిగా అర్జున్ 2800 రేటింగ్ నమోదు చేసి తొలిసారి గా తన స్వగృహం వరంగల్‌కు వచ్చిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో అర్జున్ పాటు అతని తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు. చెస్ లో భారత్ ను ప్రపంచ నెంబర్ వన్ గా నిలపడమే తన లక్ష్యమని, భవిష్యత్తులో మెరుగైన కోచింగ్ తీసుకొని ముందుకు వెళ్తానని, చెస్ లో రాణించేందుకు ప్రతి ఒక్క క్రీడాకారులు ముందుకు రావాలని అర్జున్ తెలిపినట్లు జీనియస్ చెస్ అకాడమీ కోచ్, డైరెక్టర్ కంకటి అనుకుమార్ ఈ సందర్భంగా తెలిపారు. చెస్ క్రీడారంగంలో అర్జున్ ఇండియా నంబర్ వన్ గా, ప్రపంచ మూడో స్థానంలో ఉండడం తెలంగాణకి గర్వకారణమని రాబోయే రోజుల్లో తెలంగాణకు పేరు తేవాలని అను కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య, అర్జున్ తల్లిదండ్రులు డాక్టర్ శ్రీనివాస్ జ్యోతి, కోచ్ సృజన్ కుమార్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# కుంటాలలో పెద్దపులి సంచారం

- ఎద్దు, గేదెలను చంపేసిన పులి
- భయాందోళనలో గ్రామస్తులు

**భైంసా, నవంబర్ 03 (జనంసాక్షి) :** నిర్మల్ జిల్లా కుంటాల మండలం సూర్యపూర్,మేదన్ పూర్, అంబుగాం, పెంగళ్ పహాడ్ ఫారెస్ట్ ప్రాంతంలో పెద్దపులి సంచారిస్తుందని గత మూడు రోజులుగా వస్తున్న వార్తలు నిజమని ఆదివారం భైంసా ఫారెస్ట్ అధికారి తెలిపారు. రెండు రోజుల క్రితం కుంటాల మండలం సూర్యాపూర్ గ్రామనికి చెందిన ఒడ్డే సాయన్న అనే రైతు కి చెందిన ఎద్దు పై ,అలాగే అదే గ్రామానికి చెందిన లక్ష్మణ్ అనే రైతు కి చెందిన గేదే పై పెద్దపులి దాడి చేసింది. ఎద్దు అదే రోజు అక్కడికక్కడే చనిపోగా చికిత్స పొందుతూ ఆదివారం గేదె చనిపోయింది.మొదటగా పెద్దపులిని చూసిన గేదెల కాపరి హనుమంతు గ్రామస్తులకు సమాచారమిచ్చారు. భయాందోళనకు గురైన గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. ఫారెస్ట్ అధికారులు మూడు బృందాలుగా విడిపోయి పులి అడుగులను పరిశీలించారు. ట్రాక్ కెమెరాలు అమర్చి పులి సంచారిస్తున్న కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నారు.పులి తిరుగుతుందన్న విషయం తెలుసుకున్న గ్రామస్తులు,చుట్టుపక్క ప్రజలు ప్రస్తుతం భయాందోళనకు గురవుతున్నారు.




**ప్రజలు భయాందోళనకు గురికాక,అప్రమత్తంగా ఉండండి**

**భైంసా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వేణుగోపాల్**

ప్రజలు భయాందోళనకు గురికాకుండా,అప్రమత్తంగా ఉండాలి.పశువుల,మేకల కాపరులు,వ్యవసాయ పనులు చేసే రైతులు,తమ విధులలో ఉన్నప్పుడు శబ్దాలు చేస్తూ,గుంపులుగా ఉండాలి.



## బొమ్మకల్‌లో గ్యార్వి షరీఫ్

- హాజరైన సుడా చైర్మన్ కోమటి రెడ్డి

**కరీంనగర్, నవంబర్ 03 (జనంసాక్షి) :** నగరంలోని బొమ్మకల్‌లో గ్యార్వి షరీఫ్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని స్థానిక యూత్ కాంగ్రెస్ షాహిద్ ఖాన్ నేత ఆహ్వానం మేరకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... పండుగలు మానవ జీవితంలో ఆధ్యాత్మికత వెలివిరుస్తుందని, సుఖ సంతోషాలను పంచుతాయని, మానవీయ సంబంధాలను మెరుగు పరుస్తాయని తెలిపారు. అందరినీ ఆత్మీయంగా కరచాలనం చేసి పండుగ సంతోషాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కి ఘనంగా సన్మానం చేశారు.

# నేటి నుండి సిర్పూర్ ఎమ్మెల్యే ఆమరణ నిరాహార దీక్ష

- దీక్ష స్థలం వద్ద ఎమ్మెల్యే డాక్టర్ హరీష్ బాబు, బిజెపి శ్రేణులు
- అటవీశాఖ అధికారులను సస్పెండ్ చేయాలని ఎమ్మెల్యే డిమాండ్



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో (జనం సాక్షి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) ఆటవీ శాఖ రేంజ్ అధికారి, సెక్షన్ అధికారులను సస్పెండ్ చేయాలని కోరుతూ సోమవారం నుండి సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ఆమరణ నిరాహార దీక్ష చేయబోతున్నారు. ఆదివారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టి రేంజ్ అటవి శాఖ కార్యాలయం ఎదుట గల స్థలంలో ఆమరణ నిరాహార దీక్ష చేయబోతున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే హరీష్ బాబు బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి దీక్ష స్థలంను చదును చేయించారు. జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్ అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని, కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన కంప నిధులలో అక్రమాలకు పాల్పడ్డారని అన్నారు. సిర్పూర్ నియోజకవర్గం లో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, రైతులకు భూములపై హక్కు పత్రాలు ఉన్నప్పటికీ, వారిని ఏదో రకంగా భయపెడుతూ వారి వద్ద నుంచి పెద్ద మొత్తంలో లంచాలు వసూలు చేస్తున్నారని ఆరాపించారు. క్రింది స్థాయి సిబ్బందిని అక్రమాలకు ప్రేరేపిస్తూ, రైతులపై దాడులు చేయిస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. అటవీ శాఖ అధికారుల దౌర్జన్యాలపై రాష్ట్ర అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ, ఆటో శాఖ ముఖ్య కార్యదర్శి డోబ్రియాలకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఎలుములే శంకర్, నాయకులు వాన పటేల్, నేరటి సత్యనారాయణ, వడ్డేటి నానయ్య తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ పత్తిపాక మోహన్‌కు మాచిరాజు బాల సాహిత్య పీఠం బాల సాహిత్య పురస్కార ప్రదానం



**సిరిసిల్ల టౌన్, నవంబర్ 3 (జనంసాక్షి) :** సిరిసిల్లకు చెందిన మారసం వ్యవస్థాపకుడు డా. పత్తిపాక మోహన్ కు ఆదివారం ఉదయం రవీంద్ర భారతిలో 'మాచిరాజు సాహిత్య పీఠం' వారి బాల సాహిత్య పురస్కారం ప్రదానం చేశారు. బాల సాహితీరంగంలో విశేషసేవ, రచన చేసినవారికి అందించే ఈ పురస్కారం కోసం 2024 సంవత్సరానికి గాను డాక్టర్ పత్తిపాక మోహన్ - చొక్కాపు వెంకటరమణలను ను ఎంపిక చేసిన విషయం తెలిసిందే. నవంబర్ 3, 2024 ఆదివారం ఉదయం 11 గంటలకు జరిగిన సభలో కేంద్ర సాహిత్య అకాడమి కన్వీనర్, రచయిత్రి డా. కె. మృణాళిని ముఖ్య అతిథిగా విచ్చేసి పురస్కారం ప్రదానం చేశారు. సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత డా. దాసరి వెంకట రమణ అధ్యక్షతన జరిగిన సభలో, సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత కన్నెగంటి అనసూయ, ఆకాశవాణి విశ్రాంత సంచాలకుడు డా. నాగసూరి వేణుగోపాల్, మాచిరాజు సాహిత్య పీఠం వ్యవస్థాపకులు మాచిరాజు కామేశ్వరరావులతో పాటు దాదాపు మరో ముప్పయి మంది బాల సాహితీవేత్తలు ఈ సభలో పాల్గొనడం విశేషం. పురస్కారం కింద 6000 నగదు, సత్కారం అందించారు. డా. మృణాళిని, డా. నాగసూరి మాట్లాడుతూ మోహన్-చొక్కాపు వంటి ప్రతిభావంతులకు ఈ బాల పురస్కారాలు మరింత శోభనిస్తాయని, మరిన్ని పురస్కారాలు వీరిని వరిస్తాయని అన్నారు.టి.వి. నారాయణ అధ్యక్షులు,ఎలగొండ రవి, ఆడెపు లక్ష్మణ్..జిందం అశోక్, బూర దేవానందం,చిటకేనా కిరణ్ కుమార్, అంకారపు రవి, దూడం గణేష్, గుండెల్లి వంశీ, మారసం కార్యవర్గం అభినందనలు తెలిపారు.

# మైనింగ్ స్టాఫ్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి




**నస్పూర్, నవంబర్ 3, (జనం సాక్షి):** సింగరేణిలో మైనింగ్ స్టాఫ్ ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఏఐటియుసి మైనింగ్ స్టాఫ్ సబ్ కమిటీ బెల్లంపల్లి రీజియన్ సెక్రటరీ వంగరి రాజేశ్వరరావు యాజ మాన్యాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నస్పూర్ పట్టణంలోని నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ లో ఏఐటీయూసీ మైనింగ్ స్టాఫ్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ మైనింగ్ స్టాఫ్ సబ్ కమిటీ బెల్లంపల్లి రీజియన్ సెక్రటరీ వంగరి రాజేశ్వరరావు మాట్లాడుతూ సింగరేణిలో ఖాళీగా ఉన్న 100 అండర్ మేనేజర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలన్నారు.ఓవర్ మెన్ మైనింగ్ సర్దార్,షాట్ ఫైరర్ ల చార్జ్ అలవెన్స్ పెంచాలన్నారు.జేఎమ్ఈటి లకు ఎటువంటి షరతులు లేకుండా హెడ్ ఓవర్మన్,ఓవర్మన్ ప్రమోషన్లు ఇవ్వాలన్నారు.మైనింగ్ స్టాఫ్ సభ్యులు మెడికల్ అన్ఫిట్ అయితే ఎటువంటి షరతులు లేకుండా పర్మినెంట్ గా సూటబుల్ జాబ్ ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మైనింగ్ స్టాఫ్ సబ్ కమిటీ బెల్లంపల్లి రీజియన్ వైస్ ప్రెసిడెంట్ రాజశేఖర్,శ్రీరాంపూర్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు బాలకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆశిష్, అద్దూరి శ్రీనివాస్,వెంకటేష్,జిఎం చర్చల ప్రతినిధి చంద్రశేఖర్, రాజేందర్,సాయి స్వరూప్, అనుదీప్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ట్రైకారు పెండింగ్ నిధులు తక్షణమే విడుదల చేయాలి

- గిరిజనుల ఆగ్రహానికి గురికాక తప్పదంటూ హెచ్చరిక
- జిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి

**నూగూర్ వెంకటాపురం నవంబర్ 3(జనం సాక్షి ):** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.265 కోట్ల ట్రైకార్ నిధులను వెంటనే విడుదల చేయాలని గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంకటాపురం ప్రభుత్వ విశ్రాంతి భవనం లో ఆదివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశం లో సాయి పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో రూ.265 కోట్ల రూపాయలు 32,122 మంది లబ్ధిదారులకు గిరిజన కార్పొరేషన్ ట్రైకార్ నిధులు పెండింగ్‌లో ఉన్నాయని బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులను విడుదల చేయ కుండా నిర్లక్ష్యం చేయడం వల్ల గిరిజనులు ప్రభుత్వం తరపున వచ్చే బ్యాంకు రుణాలకు నాలుగేళ్లు దూరమయ్యారని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన ఉప ప్రణాళిక ద్వారా కేటాయించే వేల కోట్ల రూపాయలు తెలంగాణ షెడ్యూల్డ్ తెగల ఆర్థిక సహాయ సహకార సంస్థ (ట్రైకారు ) ద్వారా గిరిజనుల ఆర్థిక అభివృద్ధి కి వివిధ రూపాల్లో సబ్సిడీ రూపంలో అందించే వారు అని అన్నారు. దళిత బంధు ద్వారా దళితులకు రెండు పర్యాయాయాలు కొంతమరకు పది లక్షల చొప్పున ఇచ్చారని అన్నారు. కానీ



గిరిజనులకు మాత్రం గత నాలుగేళ్లుగా ట్రైకారు నిధులు ఇవ్వకుండా మోసం చేసినట్లు తెలిపారు. ఒక్కో గిరిజనుడికి పది లక్షలు ఇవ్వమని గిరిజనులు అడగలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చి ఏడాది గడిసిన ట్రైకారు ఊసే లేదన్నారు. గత ప్రభుత్వం చేసిన మోసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తూ ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. పెండింగ్ ట్రైకారు నిధులు మంజూరు విషయం పైన ట్రైకారు చైర్మన్ మాట్లాడ కుండా నిద్ర పోతున్నారా అని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ ట్రైకారు నిధులతో పాటు, ఈ ఏడాది ట్రైకారు నిధులు కూడా విడుదల చేయాలనీ లేకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# అకాల వర్షంతో తడిసిన ధాన్యపు రాశులు

- భయాందోళనలో రైతన్నలు
- గన్ని సంచులు సరఫరా లేవంటూ ధాన్యం కొనుగోళ్లు చేపట్టని నిర్వాహకులు..



**కల్లూరు, నవంబర్03 (జనం సాక్షి) :** కల్లూరు మండలంలో ఈ ఏడాది వర్షాకాలం సీజన్లోఆరుగాలం కష్టపడి రైతన్నలు సాగు చేసిన సన్న రకం వరి పంట చేతి కంది వచ్చింది. దీంతో పలు గ్రామాలలో రైతులు వరి పంటను యంత్రాలు సహాయంతో కోసి ఆరబోసిన ధాన్యం అకాల వర్షాలకు తడిసిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కల్లూరు మండలం లో శనివారం రాత్రి ఆకస్మికంగా భారీ వర్షం పడింది. దీంతో రైతన్న కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. మండలంలోని కల్లూరు,చంద్రుపట్ల, లింగాల, ఎర్రబోయినపల్లి, యజ్ఞ నారాయణపురం, వచ్చా నాయక్ తండా, పుల్లయ్య బంజర, లోకారం, బత్తులపల్లి, కప్పల బంధం, లక్ష్మీపురం తదితర గ్రామాల్లో ముమ్మరంగా వరి కోతలు జరుగుతున్నాయి. ఆయా గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలతో పాటు ప్రధాన రహదారుల వెంట ధాన్యం రాశులు ఆరబోసి ఉన్నాయి. ఇదే తరుణంలో కారు మబ్బులతో కమ్ముకున్న వాతావరణంతో అడపాదడపా వర్షపు జల్లులు పడుతుండటంతో రైతన్నలు గుండె ధైర్యాన్ని కోల్పోతున్నారు. ప్రైవేట్ గా ధాన్యం కొనుగోలు చేసే దళారులు వాతావరణం చూసి రోజు రోజుకీ ధర తగ్గిస్తూ అందిన కాడికి దండుకోవాలని చూస్తున్నారు. పచ్చిధాన్యం ప్రారంభంలో 1700 ఉండగా ప్రస్తుతం సాంబ మసూరి రూ 1400 నుండి రూ 1500 లోపు లకు 77 కేజీల బస్తా తీసుకుంటున్నారు. మండలంలో పలు సొసైటీలు, ఐకెపి డి ఆర్ డి ఎ. ల ఆధ్వర్యంలో సుమారు 15 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగింది. కొనుగోలు కేంద్రాల్లో గన్ని సంచులు సరఫరా లేక పోవటం, సన్న వరి ధాన్యం పరీక్షించే యంత్ర పరికరాలు రాకపోవడం తో నిర్వాకులు ధాన్యం కొనుగోలు చేపట్టడం లేదు. మండలంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలలో నేటి వరకు ఒక్క బస్తా ధాన్యాన్ని కూడా ప్రభుత్వ కొనుగోలు చేయలేదు. కొనుగోలు కేంద్రాలలో సన్న రకం వరి ధాన్యానికి కింటాలు 2320 రూపాయలు మద్దతు ధర తో పాటు 500 రూపాయలు బోనస్ లభిస్తుందని ఆశతో అనేకమంది రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి పరదాలపై ఆరబెట్టుకుంటున్నారు. ధాన్యం కొనుగోలు ఇంకా ప్రారంభం కాకపోవటంతో కొంతమంది రైతన్నలు అకాలవర్ష భయంతో పచ్చిధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు.కల్లూరు పట్టణ శివారు పుల్లయ్య బంజర గ్రామ సమీపాన గల శివాలయం ఆవరణలో ఐకెపి డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రానికి అనేకమంది రైతులు చేతి కంది వచ్చిన వరి పంటను అమ్ముకునేందుకు ధాన్యాన్ని ఆరబెట్టేందుకు తరలించారు. సుమారు 5000 వేలబస్తాలకు పైగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు దాన్యపురాశులు పోసి ఆరబెట్టుకుంటున్నారు. ఇంకా కొంతమంది రైతులు పంట కోసి కొనుగోలు కేంద్రానికి తరలిస్తున్నారు. శనివారం రాత్రి ఆకస్మికంగా కురిసిన వర్షానికి పలువురు రైతులకు చెందిన ధాన్యపు రాశులు తడిసి ముద్దయినాయి. దీంతో లబోదిపోమంటూ రైతులు తడిసిన ధాన్యపురాసులను మరోవైపు పర్దాలను పరిచి ఆరపెడుతూ అనేక అవస్థలు పడుతున్నారు. వాతావరణం అనుకూలించక మరో రెండు మూడు రోజులు ఆకస్మికంగా వర్షాలు పడినట్లయితే తమ ధాన్యం పూర్తిగా తడిసిపోవడంతో పాటు మొలకెత్తి నష్టం జరిగే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం స్పందించి గన్ని సంచులు సరఫరా చేసి అధికారుల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేపట్టి రైతులను ఆదుకోవాలని పలువురు రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.




## శ్రీరాంపూర్ జిఎంగా ఎల్వి సూర్యనారాయణ బాధ్యతల స్వీకరణ

**నస్పూర్, నవంబర్ 3, (జనం సాక్షి):** శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ గా ఎల్వి సూర్యనారాయణ ఆదివారం జిఎం కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ జిఎంగా పనిచేసిన బి.సంజీవరెడ్డి పదవి విరమణ పొందడంతో ఆయన స్థానంలో ఆర్జీ 2 ఏరియా జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహించిన ఎల్వి సూర్యనారాయణ బదిలీపై శ్రీరాంపూర్ ఏరియాకు వచ్చారు.శ్రీరాంపూర్ ఇంచార్జ్ జనరల్ మేనేజర్ టి.శ్రీనివాస్ పూల బొకేతో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం ఎన్. సత్యనారాయణ,అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు వెంకటేశ్వర రెడ్డి,ఏజిఎం ఫైనాన్స్ మురళీధర్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏవీ రెడ్డి,ఏజెంట్లు రాముడు,శ్రీధర్, డీజీఎంలు అరవిందరావు,చిరంజీవులు,ఆనంద్ కుమార్,డివై సిఎంఓ డాక్టర్ రమేష్ బాబు,చంద్ర లింగం,ఏరియా సర్వే అధికారి వెంకటేశం, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ జక్కారెడ్డి,ఏరియా ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి,పర్చేస్ అధికారి చంద్రశేఖర్, ఎన్విరాన్మెంటల్ అధికారి హనుమాన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహా ఎన్నికల్లో బాలీవుడ్ ఎటు?






ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

మహారాష్ట్ర ఎన్నికల్లో బాలీవుడ్ ఎటు? అనేది స్పష్టంగా చెప్పలేని పరిస్థితి ఉన్నది. అయితే నటుల బంధువులు కొందరు పోటీలో ఉన్నారు.మహారాష్ట్ర లో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్నాయి. ఇక్కడి మాజీ సీఎం, దివంగత విలాస్ రావ్ దేశ్ ముఖ్ కొడుకులు ధీరజ్ దేశ్ ముఖ్, అమిత్ దేశ్ ముఖ్ లు ఇద్దరూ కాంగ్రెస్ టికెట్ మీద పోటీలో ఉన్నారు. విలాస్ రావ్ రెండు సార్లు మహారాష్ట్ర లో సీఎం గా పని చేశారు. విలాస్ రావ్ కు ముగ్గురు కుమారులు ఇద్దరు రాజకీయాల్లో ఉండగా మరో కొడుకు రితేష్ దేశ్ ముఖ్ బాలివుడ్ హీరోగా ఉన్నాడు. ఇతని భార్య జెనిలియా కూడ ప్రముఖ హీరోయినే కావడం విశేషం! విలాస్ రావ్ దేశ్ ముఖ్ అత్తగారు మన తెలంగాణ లోని ఆదిలాబాద్ జిల్లా నే కావడం విశేషం! ఆదిలాబాద్ నుంచి కూడ ప్రచారానికి క్యాడర్ కాంగ్రెస్ పార్టీ నుంచి వెళ్లే అవకాశం ఉన్నది. తెలుగు ఓటర్లు ఈ దేశ్ ముఖ్ బ్రదర్స్ కె ఓట్లు వేస్తారు, అంటున్నారు. మరోవైపు బాలీవుడ్ నటుల మద్దతు కూడ ఉంటుంది, అంటున్నారు. మహారాష్ట్ర ఎన్నికలను అటు ఇండియా కూటమి, ఇటు బీజేపీ దాని కూటమి లోని పార్టీ లు ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. ఈ ఎన్నికల్లో చీలిన ఎన్సీపీ, శివసేన పార్టీ లు ఒకటి ఉద్ధవ్, మరోటి సీఎం షిండే, ఒకటి శరద్ పవార్, మరోటి ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ గ్రూపులు గా, ఒకరు బీజేపీ, మరొకరు కాంగ్రెస్, ఇండియా కూటమి తో ఉన్నారు.మహారాష్ట్ర ఎన్నికలు చాలా ఆసక్తికరంగా కొనసాగుతున్నాయి. ఈ ఎన్నికల లో గెలుపు ఇండియా కూటమికి ఇప్పుడు ప్రదానం అయిపోయాయి. విలాస్ రావ్ కొడుకులు అమిత్, ధీరజ్ లకోసం కాంగ్రెస్ స్టార్ ప్రచారక్, కవి, ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్ గడి వచ్చి ప్రచారం చేసారు. లక్షల మంది ఇమ్రాన్ సభకు హాజరు అయ్యారు. కాంగ్రెస్ పార్టీ లో కనహ్యకుమార్ కు ఉన్నత క్రేజ్ దేశంలోని చాలా చోట్ల ఇమ్రాన్ కు ఉన్నది. ఆయన కవితలు మానవీయ కోణంలో సాగుతూ ఉంటాయి. ఆయన ఉపన్యాసంలోనూ పక్కా స్టఫ్ ఉన్న మాటలు ఉంటాయి. మొత్తానికి కాంగ్రెస్ పార్టీ కి ఇమ్రాన్ ప్రతాప్ గడి ఒక ఎస్సెట్ గా పేర్కొనవచ్చు!మరోనటి స్వరా భాస్కర్ భర్త కూడ కాంగ్రెస్ టికెట్ మీద పోటీ చేస్తున్నాడు.మహారాష్ట్ర రాజకీయాల్లో పరివార్ వాద్, పైసా వాద్ దాదాపు అన్నీ రాజకీయ పార్టీ ల్లో పుష్కలంగా ఉంది. బీజేపీ లో నైతే ఈడీ, సిబిఐ, ఐటి కేసులు ఉండి, జైలు గోడలు చూసివచ్చిన వారు సయితం ఉన్నారు. అందరూ ఇప్పుడు బీజేపీ పంచన,ఆ పార్టీ లో చేరడం తో పురుషోత్తములు అయిపోయారు.కేసులన్నీ హుష్ కాకి అయిపోయాయి!మహారాష్ట్ర ఎన్నికల లో బాలివుడ్ ఎటూ అనేది తేల్చే పరిస్థితి లేదు. మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ హత్య, నటుడు సల్మాన్ ఖాన్ ను చంపుతామని, ఒకసారి ఐదుకోట్లు, మరోసారి రెండు కోట్లు డిమాండ్ చేయడం, లాంటి పరిణామాల వల్ల మొత్తం బాలీవుడ్ లో పరిస్థితి డిస్టర్బ్ అయి ఉన్నది. సల్మాన్ ఖాన్ కు రక్షణను కూడ భారీగా పెంచేసారు, ఈ పరిస్థితుల్లో కొద్ది మంది, ఎన్నికల్లో పోటీ చేస్తున్న వాళ్ళ బందు గణంలో ని నటులు మాత్రమే ప్రచారం లో కనిపిస్తున్నారు. మాజీ నటుడు, మాజీ కేంద్ర మంత్రి దివంగత సునీల్ దత్ కుటుంబ సభ్యులు కూడ ఎన్నికల్లో ప్రచార సభల్లో కనిపించడం లేదు!ప్రస్తుతం బెంగాల్ నుంచి తృణముల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ గా ఉన్న ప్రముఖ నటుడు శత్రు ఘన్ సిన్హా లాంటి వాళ్ళు ఇంకా ప్రచారం లో కనిపించలేదు. ఒక మిథున్ చక్రవర్తి మాత్రం బీజేపీ నుంచి ప్రచారంలో కనిపిస్తున్నారు. మొత్తానికి దేశ్ ముఖ్ బ్రదర్స్ పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలి.



# సమత, మమత లేని సనాతనం




శతాబ్దాలుగా గ్రామ నిర్మాణం కొనసాగిన తీరు మనుషుల్లో అంతరాలను స్పష్టంగా చూపిస్తుంది. కులాల వారిగా నిర్మితమైన గృహ సముదాయాలను మనం గమనించవచ్చు. ఊరి వెలుపల వెలివాడ లోని జనం కంపును పీల్చి, చెత్తతో సహవాసం చేస్తూ, సౌకర్యాలకు దూరంగా, పశువుల కంటే హీనంగా జీవిస్తారు. చాతుర్వర్ణం లోని పై మెట్టు వర్గాలకు, ఊరి ప్రజలకు ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా పనిచేయడానికి వీరు జన్మించినట్లు ఆదిపత్యం, అణచివేత ఎలా కొనసాగిందో.. రాచరికము, రాజకీయము ఎలా నడిచిందో సనాతనం పుస్తక రచయిత శరణ్ కుమార్ లింభాలే గారు వివరించారు.

పశువులను, పక్షులను పెంచి పోషించి, వ్యవసాయానికి తమ జీవితాలను అంకితం చేసి ఊరి ఆకలి తీర్చి కంపును తొలగించి ఆకలి అవమానాలు ఆస్తిగా బతికిన మహర్ జీవితాలను మనం చూడవచ్చు. చనిపోయిన పశువుకు హారతి ఇచ్చి మొక్కటం, చనిపోయిన పశువు మాంసం కోసం పిల్లలు పెద్దలు యువకులు మహిళలు ఎదురుచూడటం వారి దయనీయ స్థితికి నిలువుటద్దం. పశువుల యెడల ప్రేమకు నిదర్శనం. దేవుడు, మతము ఒక్కటే అయినప్పుడు ఈ అంతరాలు ఎందుకు ఏర్పడ్డాయి, దీని వెనుక ఎలాంటి కుట్రలు జరిగాయి, ప్రపంచంలోనే ఏ మతానికి మానవత్వం లేదని, ధర్మం పేరిట అధికారం అనుభవించడానికి కొన్ని వర్గాలు గీసిన గీతలు, చేసిన మోసమే కొందరికి శిక్షగా మారాయని అర్థం చేసుకోవచ్చు. సృష్టికి మూలమైన "స్త్రీ"కి కూడా ఏ మతంలోనూ ఆదరణ లేదని, కేవలం పునరుత్పత్తి కోసమే వీరు ఆవిర్భవించినట్లు చెబుతూ ఎలా అనిచివేయబడ్డదో, ధర్మ పరిరక్షకుడిగా నిలిచిన పూజారి సరసోపంత్ భార్య సరస్వతి, ఎదుర్కొన్న కష్టాల ద్వారా వివరిస్తాడు. రాజులు, బ్రిటీషర్ల పాలనలో ప్రజా క్షేమం కంటే వారి అధికారాన్ని నిలబెట్టుకోవడానికి ఎక్కువగా ప్రయత్నించారు. ప్రజల మధ్య కుల, మతం, ఉన్నత - అధమ, మోక్షము - పాపము, వాటి ఫలితం పేరు మీద పుట్టుకలు - కర్మ సిద్ధాంతాలు చెబుతూ మనిషిని భయంలోకి ఏ రకంగా నెట్టారో తెలియపరుస్తుంది. దేవుడు ప్రసన్నం కావాలని తపస్సు చేసిన శంభూకుడిని రాముని ద్వారా చంపివేయించిన మునుల దమన నీతిని, దుర్నీతిని అర్థం చేసుకోవాలి. మనిషి చదువుకోవడం, వాస్తవాన్ని తెలుసుకోవడం, తప్పును ప్రశ్నించడం, అన్యాయాన్ని ఎదిరించడం నేరం.అది రాజుల కాలం నుండి నేటికీ అమలుపరుస్తున్న పాలనా న్యాయం. ఒక రాజు మరో రాజ్యంపై యుద్ధం చేయడం వెనుక విస్తరణ కాంక్ష, సంపద దోచుకోవడం, అందమైన స్త్రీలను చెరబట్టడం, ప్రజలను బానిసలుగా చేసుకుని, సుఖ భోగాలు అనుభవించడానికే అని అర్థం చేసుకోవచ్చు. భూగర్భంలో దాగివున్న ఖనిజ సంపదను, అడవిలో నిక్షిప్తమై ఉన్న విలువైన సహజ వనరులను తమ సొంతం చేసుకోవడానికి. అడవి పై పెత్తనం కోసం అటవీ సంరక్షకులను, ఆదివాసీలను లోబర్చుకోవడం, ఎదురు తిరిగిన వారిని అంతమొం దించే ప్రక్రియ వందల ఏళ్ళుగా కొనసాగుతున్నదని ఆధారాలతో చెప్పారు. రాజులు చేసే యుద్ధంలో కత్తుల కోలాటం, తలలు తెగి పడటం, రక్త ప్రవాహం, అందమైన స్త్రీ పాదాలు రక్తంతో పారాణిగా మారటం. అందమే "స్త్రీకి" శాపంగా మారి గెలిచిన రాజుల వద్ద జీవచ్ఛంల బతకడం అని రాణి ప్రమీల అంతరంగం ద్వారా అర్థం చేసుకోవచ్చు. మనుషులంతా దేవుని బిడ్డలని, మతం మారితే కులం నశిస్తుందని, పాపపుణ్యాల ఆధారంగానే పుట్టుక ఆధారపడి ఉంటుంది అని వేర్వేరు మతాలు వేర్వేరుగా చెప్పిన తీరు ఇందులో గమనించవచ్చు.

రాజులు, పాలకులు తమ అధికారంతోపాటు సంస్కృతిని, వారి మతాన్ని కూడా ప్రజలపై రుద్దారు. మత విస్తరణ కోసమే మతమార్పిడులను ప్రోత్సహించారు. ఊరి చెరువులోని తాగునీటి కోసం, వైద్యం కోసం, ప్రార్థన చేసుకునే అవకాశం కోసం, కింది కులాల వారు ఇతర మతాల్లోకి వెళ్లారు. మతం మారిన కుల వివక్ష పోలేదని ఫిలిప్ వివాహ విషయంలో తన మాతృ మత వాడకే వెళ్లి పెళ్లిపిల్లను వెతుక్కోవడం ఇందులో కనిపిస్తుంది. మత సంరక్షణకు, వారి మత అభివృద్ధి కోసం హింసను ప్రోత్సహించడం, అవసరమైతే మతాధిపతులు భాగస్వామ్యం వహించడం ఇందులో కనిపిస్తుంది. ఇతరులకు అహింసను, శాంతిని వీరే బోధించడం గమనించవచ్చు. మనుషుల మధ్య మతం పేరిట, దేవుడి పేరిట అంతరాలను సృష్టించి, సమాజాన్ని రెండుగా విడదీయడం, వీరి అధికారాన్ని కాపాడుకోవడం, సంపదను పోగు చేసుకోవడం, సుఖ, భోగాలను అనుభవించడం కోసమేనని చెప్పిన తీరు, ఆరు భాగాలుగా రాసిన ఈ పుస్తకం ద్వారా అర్థం చేసుకోవచ్చు. దీనికి వ్యతిరేకంగా ఆలోచించే మేధావులను, ప్రశ్నించే ఉద్యమకారులను, పోరాడుతున్న ప్రజలను ఉక్కు పాదంతో అనిచి వేస్తున్నారు. ఈ పద్ధతిలో నాటికి,నేటికీ అనువంత తేడా లేని విషయాన్ని గమనించవచ్చు. సనాతనం అంటే ప్రాచీన పద్ధతులు తిరిగి ఆహ్వానించడం! మళ్లీ బడి, గుడికి దూరమవుటమే! కొందరి సుఖం కోసం కోట్లాదిమంది మరు మనుషులుగా బతకటమే! ఆకలి, అవమానాలు తమ పూర్వజన్మ ఫలితమేనని భావించి బతకడమే! ఆలోచించాలి రాకెట్ యుగంలో మతమా? మానవత్వమా? అణిచివేతనా? సమానత్వమా? విద్వేషమా? హింసనా? అహింసనా తేల్చుకోవాలి! అధికారం అందరి కోసమా? కొందరి కోసమా? సహజ వనరుల సంరక్షణా? విధ్వంసమా? తెలుసుకోవాలి. ఇదే సనాతనం మనకు వదిలిన ఆలోచించే కొత్త బాట. ఆఖరుగా అనువాదకులు రామచంద్రారావు గారికి కృతజ్ఞతలు, శుభాకాంక్షలు, ధన్యవాదాలు. ప్రచురించిన ఛాయా సంస్థకు అభినందనలు. జై భీమ్.. జై భీమ్.. జై భీమ్..

మాదాసి రామమూర్తి
సీనియర్ జర్నలిస్ట్

# స్త్రీ వాద సాహిత్య విమర్శ - ఒక పరిశీలన



డా ఐ.చిదానందం
8801444335

ఫెమినిజం అనే మాట కు సమానార్థకం గా తెలుగు లో వచ్చిన మాట స్త్రీ వాదం బీ 1943 లో అస్థిత్వ వాద బీజాలు ఏర్పడి ఫ్రెంచి లో స్త్రీ వాద సాహిత్యం రావడం జరిగింది. 1953 లో ది సెకండ్ సెక్స్ అనే పుస్తకం స్త్రీ వాద దృక్పథం కు భూమిక గా మారింది. అప్పటి నుంచే స్త్రీ వాదం బలం గా రావడం ప్రారంభం అయినది. 1975-85 అంతర్జాతీయ మహిళ దశాబ్ది. ఈనాటికే పురుష వైఖరి పై స్త్రీ విమర్శ కోణం ప్రారంభం అయింది. నీలి మేఘాలు కవితా సంకలనం ద్వారా స్త్రీ వాద కవిత్వం బల పడింది. అయితే ఇలాంటి కవిత్వం మిశ్రమ స్పందనలు వచ్చాయి.

స్త్రీ వాద కవితలు చదివి యవ్వనం లో ఉన్న ఆడపిల్లలు పెళ్లి సంసార బంధాలు బాధ్యత పట్ల అసహ్యం ఏర్పరుచుకుంటే అదే వీరు సాధించిన సాహిత్య ప్రయోజనమా అంటూ మంజీర లాంటి వారు ప్రశ్నించారు.

**స్త్రీ వాద విమర్శలో ప్రధానం గా విమర్శకులు పరిశీలన చేసిన విషయాలు**

- పెళ్లి బీ సంసారం బీ ఇంటి పని బీ గర్భధారణ వంటివి స్త్రీల సాధరణ జీవిత విషయాలు స్త్రీ వాదమేనా..?
- స్త్రీ వాదము లో ఎంచుకున్న వస్తువు పై మరియు అభివ్యక్తీ పై విమర్శ.
- స్త్రీ లైంగికత్వ శ్రమ దోపిడి పై వివేచన.
- నవల బీ కథలలో స్త్రీ పాత్రలు చిత్రణ పై విమర్శ.
- కవిత్వం లో జెండర్ వివక్ష పై పరాధీనత పై నిరసన వ్యక్తీకరణ విధానం పై చర్చ విమర్శ.

స్త్రీ వాద కవిత్వం విషయం కు వస్తే 1984 మార్చి 23 న ఆంధ్రజ్యోతిలో వచ్చిన కవిత బంధీపోట్లు.దీనిని సావిత్రి రాసారు. దీనిని తొలి స్పష్టమైన స్త్రీ వాద కవిత గా చాలా మంది అంగీకరించారు. అప్పట్లో చేరా గారు ఈ కవిత వాక్య నిర్మాణ పద్ధతులపై వ్యాసం కూడా రాసారు. అంతేకాదు విమల కవిత్వం పై జయప్రభ కవిత్వం లో పోలికలను బీ కొండేపూడి నిర్మల కవిత్వం లో కొత్తదనం పై బీ ఘంటసాల నిర్మల కవిత్వం లో వస్త్వంశాలను ఇలా అన్నీ రకాల అంశాల పై విమర్శ చేస్తు చేరా మంచి వ్యాసాలేన్నో రాసారు. కేతవరపు రామకోటి శాస్త్రి గారు కూడా స్త్రీ వాదం పై విమర్శ వ్యాసాలు రాసారు. వీరు హృదయానికి బహువచనం (కొండేపూడి) బీ కఠోర షడ్జమాలు (వసంత కన్నాభిరామ్) బీ మూడు తరాలు (నవల) వంటి రచనలపై వ్యాసాలు రాసారు. కాత్యాయనీ విద్మహే రాసిన వ్యాస సంకలనం సంప్రదాయ సాహిత్యం - స్త్రీ వాద దృక్పధం. (1998). దీనిలో 1986 నుంచి 1997 వరకు దాదాపు దశాబ్ది కాలం కు పైగా వున్న స్త్రీ వాదం పై 13 వ్యాసాలు గలవు.

**స్త్రీవాదముపై కాత్యాయనీ విద్మహే సాహిత్య విమర్శ గ్రంథాలు**

- ఇటీవలి నవలలు - స్త్రీ వాద ధోరణులు (1994)
- స్త్రీ వాదం (2012)
- అలంకార శాస్త్రం లో స్త్రీ (1987)
- భరతుని నాట్య శాస్త్రం లో మహిళల జీవితం (2005)
- సాహిత్య ఆకాశం లో సగం
- ప్రాచీన సాహిత్యం మరో చూపు
- ఆధునిక తెలుగు సాహిత్యం స్త్రీ వాద భూమిక

**స్త్రీ వాద విమర్శ సంబంధిత వ్యాసాలు**

- స్త్రీ విముక్తి పథం లో రంగనాయకమ్మ (1986) - చేరా
- తెలుగు సాహిత్యం లో స్త్రీ వాదం - పి.సంజీవమ్మ
- స్త్రీ వాద సాహిత్యం ఒక పరిశీలన (2010) - డా.నళిని
- స్త్రీ వాదం - భాష వస్తు రూప నవనీత (2011) - ఎమ్.ఎమ్. వినోదిని
- సంప్రదాయ సాహిత్యం - స్త్రీ వాద దృక్పధం (1998) - కాత్యాయనీ విద్మహే
- మీకు మీరే మాకు మేమే - శోభా రాణి
- ఔను....! ఇదీ .....విశృంఖలం - మంజీర
- ఎమిటీ విద్దూరం - జి.కె.మూర్తి
- ప్రశ్నించండి సాహిత్య పీఠాధీపతుల్నీ - కాత్యాయనీ విద్మహే
- విరసానిది వినయమే అహంకారం కాదు - వరవర రావు
- ఇంతకీ ఈ కవిత్వం పేరేమిటి - చేరా
- వచన కవిత్వం - ఫేమినిజం (1993) - కాత్యాయనీ విద్మహే

విమర్శల విషయంలో ఎడేళ్ల క్రితం కవిత్వ భాషలో భావంలో కనిపించని తెగువ, ఆత్మస్థైర్యం ఈ తరం స్త్రీవాదం లో కనిపించిదనీ ఆఫ్సర్ స్త్రీ వాదంను సమర్థించారు. కాని జ్వాలాముఖి వంటి వారు కాస్మోటిక్ పూత లలో కవి సమయం కూరుకుపోయిందని స్త్రీ వాద కవిత్వం వాక్య విన్యాసం అనుభూతి విశేషం వున్నా కూడా ఇది నీలి కవిత్వం వార కవిత్వం అనీ తీవ్ర స్థాయి లో జ్వాలాముఖి మండిపడ్డారు. దీనికి ప్రతి గా జయప్రభ గారు జ్వాలాముఖి పై ఒక కవిత రాయగా దానికీ స్పందించి డాలర్ ప్రభ అనే కవిత రాసారు. ఆడవాళ్లు ఇంత ధైర్యం గా రాస్తున్న విషయాలు వీరికీ (జ్వాలాముఖి) విచ్చల విడిగా రాస్తున్నట్టు కనిపిస్తున్నాయా. అసలు సంకోచాలు లేకుండా మాట్లాడడం దిగంబర కవులే నేర్పరారు. కాని ఇప్పుడు జ్వాలాముఖి ఫ్యూడల్ వ్యవస్థ వాసనల ఉబిలో జ్వాలముఖి కూరుకుపోయారనీ చేరా విమర్శించారు. అయితే దీనికి ప్రతిగా ఎస్వీ సత్యనారాయణ ఎదుటి వాళ్ల ను ఫ్యూడల్ అనీ తాము ప్రోగేసివ్ లా ఫోజు కొట్టడం నేడు ఫ్యాషన్ అయ్యిందనీ ఘాటుగా స్పందించారు.




**స్త్రీ వాదంపై అనుకూల దృక్పథంతో రాసినవారు**

- చేరా
- సీతారామ్
- తిరుపతి రావు
- వరవర రావు
- రావి ప్రేమ లత
- రావి భారతి
- సోదం జయరాం
- ఎన్. గోపి

**వ్యతిరేక దృక్పధంతో రాసిన వారు**

- జ్వాలాముఖి
- ఎస్వీ సత్య నారాయణ
- రావి శాస్త్రి
- జి.లక్ష్మీ నరసయ్య
- ముదిగొండ వీరభద్రయ్య

తెలుగులో స్త్రీ వాద దృక్పధం తో నవలలు రాసిన రంగనాయకమ్మ తన నవలలని స్త్రీ పాత్రల ద్వారా స్త్రీ వాదం వినిపించారు.స్త్రీ వాదం లో తొలి స్త్రీ వాద నవల జానకీ విముక్తి (1978-ముప్పాళ్ళ రంగనాయకమ్మ ). నవలా ప్రక్రియ పరంగా చూస్తే 1983 లో ఉప్పల లక్ష్మణ రావు రాసిన నవల అతడు - ఆమె.ఈ నవల పై ఓల్గా ఒక విమర్శ ను రాసారు. ఇదీ స్త్రీ వాద కోణం లో సాగింది. చలం రాసిన మైదానం లోని రాజేశ్వరి పాత్రను ఫెమినిస్టుగా ఓల్గా వ్యాఖ్యానించారు. అలాగే చలం రాసిన మైదానం నవల ను విశ్వనాధ వారి చెలియలి కట్ట నవల తో పోలుస్తూ జయ ప్రభ గారు మన చలం అనే సంకలనం లో ఒక వ్యాసం రాసారు. ఇదీ కూడా స్త్రీ హృదయ ఆవిష్కరణ పై సాగింది. 2008 లో కె.లక్ష్మి నారాయణ, రాచపాళేం చంద్ర శేఖర్ రెడ్డి గార్ల సంపాదకత్వం లో తెలుగు స్త్రీ వాద నవల అనే వ్యాస సంకలనం వచ్చింది. దీనిలో దాదాపు 20-25 నవలలోని స్త్రీ పాత్రలు స్త్రీ చైతన్యపు దృక్పథం పై విమర్శలు కలవు.

ఇక స్త్రీ వాద కథ విమర్శ కు వస్తే చేరా గారు 1987 లో పి.సరళాదేవి బీ కె.రామలక్ష్మి కథలపై స్త్రీ వాద కోణం లో వ్యాసాలు రాసారు. అలాగే చేరా గారు తన వ్యాసాలలో ఓల్గా రాజకీయ కథల పై బీ కుప్పిలి పద్మ మనసుకో దాహం (కథల సంపుటి ) పై బీ పి.సత్యవతి ఇల్లలకగానే కథల సంపుటం పై మరియు అబ్బూరి ఛాయా దేవి అయిదు నక్షత్రాలు అనే కథ పై చేరాతలలో విమర్శ వ్యాసాలు రాసారు. ఇక కాత్యాయనీ విద్మహే గారు చలం కథ లైన నాయుడి పిల్ల బీ భార్య బీ నేనేం చేశాను బీ అనసూయ వంటి కథ లపై విమర్శ రాసారు. మరో స్త్రీ వాద విమర్శకురాలు డా.నళినీ గారు పి.సత్యవతి ఇల్లలకగానే కథల పై బీ ఓల్గా రాజకీయ కథలపై మోక్కుపాటి సుమతీ (అ)మానవ సంభాందాలు వంటి కథలపై విమర్శలు రాసారు.

ప్రబంధ సాహిత్యం లోని స్త్రీని గురించి చెబుతూ నాయిక పై లైంగిక కాముకత కేవలం నాయకుడి కి మాత్రమే కాదు. నాయకుడి తో పాటు కవి కామ వాంఛ తో ఉంటాడనీ కట్టమంచి రామలింగా రెడ్డి గారు ఒక రచన లో ప్రబంధాలపై విమర్శ చేశారు. ఇదే విషయం పై సమాంతరం గా జె.కనుకదుర్గ గారు నంది తిమ్మన పారిజాతాపహరణం లోని లైంగిక రాజకీయాలను విప్పి చెబుతూ ఒక వ్యాసం రాసారు. అలాగే జయప్రభ గారు మంచన రాసిన కేయూర బాహు చరిత్ర లోని కథలను స్త్రీ కోణం లో విమర్శ చేస్తూ వ్యాసాలు రాసారు.

**స్త్రీ వాదంపై వచ్చిన కొన్ని పరిశోధనలు**

- విశ్వనాథ నవలా సాహిత్యం లో స్త్రీ - ఉషారాణి
- స్త్రీ వాదం తాత్వికత - ఓల్గా సాహిత్యం (2010) - కిన్నెర శ్రీదేవి
- స్త్రీ వాద కవిత్వం సమగ్ర పరిశీలన (1999- ఎయూ) - బి.బాపిరెడ్డి
- స్త్రీ వాద కవిత్వం పరిశీలన (1999- ఎస్వీయూ) - వి .విజయ లక్ష్మీ
- తెలంగాణ స్త్రీ వాద నవలల్లో సాంఘికోద్యమం (1998- బనారస్ ) - జి.శ్యామల
- స్త్రీ వాద కవిత్వం వస్తు వైవిద్యం అభివ్యక్తీ (2005-టియూ) - పి.సత్యవతి
- తెలంగాణ రచయిత్రుల - సాహిత్య దృక్పధం (ప్రస్తుతం - ఓయూ ) - బి.రజిత
- తెలుగు కవిత్వం స్త్రీ స్వభావ చిత్రణ (ప్రస్తుతం -ఓయూ ) - బి.నాగరాజు
- తెలుగు సాహిత్య విమర్శ - స్త్రీల కృషి (2012) - కందాళ శోభరాణి
- కవయిత్రుల కవిత్వంలో స్త్రీ మనో భావాలు (1993-ఎమ్.ఫిల్) - పి.లక్ష్మి

ఇక తెలంగాణ విషయంకు వస్తే బండారు అచ్చమాంబ గారు తొలి సారి గా స్త్రీ వాద విమర్శ చేసారనీ చేప్పవచ్చు. వీరు అబల సచ్చరిత్ర రత్నమాల (1905) లో స్త్రీల పై పురుషాధికృత ను ప్రశ్నించారు. అలాగే తెలంగాణ మాండలికం (నిజామాబాద్ యాసలో) తొలిసారిగా వచ్చిన స్త్రీ వాద నవల ఆమే అడవిని జయించింది (భారతి). ఇంకా తెలంగాణ లో పని ప్రాంతాలలో స్త్రీ పురుషుల మధ్య గల వ్యత్యాసాలను పేర్కొంటూ అస్మిత అనే సంస్థ మహిళావరణం అనే పుస్తకం ను ప్రచురితం చేసింది.సి.మృణాళి గారు రామయణ భారతం లోని స్త్రీ పాత్రలను స్త్రీ కోణం లో ఒక్కోక్కటీ గా ప్రస్తావన చేస్తూ ఇతిహాసం అనే రచన చేసారు. చివరగా నిజానికీ స్త్రీలు రాసిన ఇలాంటి సాహిత్యంను తొలినాళ్ళలో స్త్రీ చైతన్య కవితగా పిలిచేవారు. ఆతర్వాతే స్త్రీ వాదం గా స్థిరపడింది. అనేకాచర్చోపచర్చలకు బీ సాహిత్య చైతన్యం కు ఆలవాలం అయిన ఇలాంటి ఉద్యమ సాహిత్యాలు మళ్లీ రావాలనీ కోరుకుంటూ..

# పార్టీ ప్రక్షాళన లేకుండా పాదయాత్ర సాధ్యమేనా..?

పార్టీలో జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీలే లేవు. కమిటీలే సరిగా లేనప్పుడు పాదయాత్ర చేసి ఏం లాభం. పాదయాత్ర చేయాలంటే ఆ జిల్లాకు సంబంధించినటువంటినాయకులు సమన్వయం చేయాల్సి వస్తుంది. గ్రామాల వారిగా, మండలాలవారీగా, జిల్లాల వారీగా అందరి నాయకులను కలుపుకొని పాదయాత్రను చేస్తే బాగుంటుంది. కానీ పార్టీ ప్రక్షాళన చేయకుండా జిల్లా స్థాయి పూర్తి కమిటీలను నియమించకుండా, రాష్ట్రస్థాయి పూర్తి కమిటీని నియమించకుండా, జిల్లా ఇన్చార్జులను, నియోజకవర్గ ఇన్చార్జులను నియమించకుండా,బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాదయాత్ర చేస్తే ఏం జరుగుతుందని అనుకుంటున్నారు ముఖ్యనాయకులు, ఉద్యమకారులు, ప్రజలు.

బిఆర్ఎస్ పార్టీ ఓటమికి ఎవరు కారణం అనేది ఆలోచిస్తే, ముమ్మాటికి కెసిఆర్ కారణమని చెప్పవచ్చు. 10 సంవత్సరాల పాలనలో స్థానికంగా ఉన్నటువంటి ఎమ్మెల్యేల పైన వ్యతిరేకత ఏర్పడినప్పటికీ ఆ సీట్లను వేరే వారికి కేటాయించకపోగా రేవంత్ రెడ్డి మాటలకు లొంగిపోయి సెట్టింగులకే సీట్లు కేటాయించారు. అలా కేటాయించడం వల్ల చాలా చోట్ల ఓటమిపాలయ్యారు. 2001 తెలంగాణ రాష్ట్ర సమితి ఉద్యమ పార్టీగా ఏర్పడినప్పటి నుండి నాటి నుండి నేటి వరకు కెసిఆర్ ను నమ్మి జెండాను భుజాన ఎత్తుకొని నడిచినటువంటి ఉద్యమకారులు, పార్టీ కార్యకర్తలను బి ఆర్ ఎస్ అధ్యక్షుడు కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పట్టించుకున్న పాపాన పోలేదు.మరి ఇప్పుడు వారే ఎక్కువ శాతం పార్టీలో పని చేస్తున్నారు. మధ్యలో వచ్చినటువంటి నాయకులకు పెత్తనం ఇస్తే ఉపముఖ్యమంత్రి, మంత్రులై,ఎమ్మెల్యేలై , ఎమ్మెల్సీ లై ఇంకా ఇతరత్రా నామినేటెడ్ పదవులు అనుభవించినటువంటి వారే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లడం జరుగుతుందే తప్ప, నికాసైన తెలంగాణ రాష్ట్ర సమితి ఉద్యమకారులు ఎవరూ కూడా కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లడం లేదు. అప్పుడు ఉన్నటువంటి ఎమ్మెల్యేలు చీదరించుకున్న ఎన్నో అవమానాలు పరిచిన, ఆటంకాలు ఏర్పరిచిన గుండె నిబ్బరంతో,మనో ధైర్యంతో, పార్టీ కోసం ఇంకా పాటు పడుతూనే ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్న ఆ పార్టీలో ఉన్నటువంటి వారికి గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ఉన్నటువంటి నామినేటెడ్ పదవులను భర్తీ చేయడం జరుగుతుంది. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అలా చేయలేదు. అప్పటి బిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు నచ్చినటువంటి వ్యక్తులకే పదవులు ఇచ్చారు. మరి ఇప్పుడు వాళ్ల ఎక్కడున్నారు.అధికారం కోసం, ఆర్థికంగా ఎదగడానికి, తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి పార్టీ మారుతున్నారు. కానీ నిజమైన కార్యకర్తలు తెలంగాణ పార్టీలోనే ఉన్నారు. అధికారం కోల్పోయిన బిఆర్ఎస్ పార్టీ పది నెలలు గడుస్తున్న కూడా జిల్లా కమిటీలు,రాష్ట్ర కమిటీలు వేయడం లేదు. పాతవే గ్రామ, మండల స్థాయి కమిటీలు పనిచేస్తున్నాయి.పార్టీ ప్రక్షాళన లేదు.పార్టీలో పని చేసినటువంటి వారికి గుర్తింపునిద్దాం అనేటువంటి ఆలోచన లేదు. ఇంకా అధికారంలోనే ఉన్నామనేటువంటి అపోహలో ఉన్నారనుకుంటున్నారని అంటున్నారు ప్రజలు, నాయకులు.కానీ అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ.దీనిని గమనించుకోవాల్సిన అవసరం ఉంది.అధ్యక్షులు, ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ ఏ విషయంలోనూ పెద్దగా స్పందించడం లేదు. వీలైనప్పుడల్లా మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్, శ్రీనివాస్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, సబితా ఇంద్ర రెడ్డి, సత్యవతి రాథోడ్ అప్పుడప్పుడు స్పందిస్తున్నారు. ఇంకా అడపాదడపా జిల్లా అధ్యక్షులు తప్ప ఉన్నత చదువులు చదివి, మేధావులుగా ఉన్నటువంటి వారు ఏ పదవులు లేకపోవడం వల్ల వారు సరిగా స్పందించడం లేదు. ఒక మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేయాలంటే పార్టీలో ఒక గుర్తింపు అవసరం. గుర్తింపు లేనప్పుడు ఏవిధంగా మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు. ఏ పదవితో జనాల్లోకి వెళ్తారు. ఏ పదవితో అందరి నాయకులను సమన్వయం చేస్తారు.ఇవన్నీ కూడా ఆలోచించుకోవాల్సిన అవసరం బి ఆర్ ఎస్ పార్టీకి ఉంది.ప్రజల మనోభావాలను, కార్యకర్తల మనోభావాలను గుర్తించినటువంటి నాయకుడు తెలంగాణ భవన్ కు వారానికి రెండు,మూడు రోజులు వచ్చినా చాలు అనుకుంటున్నారు. కానీ నాయకుడు ఎక్కడున్నాడు. ఏ విషయాన్ని అయినా చెప్పుకోవాలంటే ఎవరి దగ్గరికి వెళ్ళాలి. కష్టం వచ్చినప్పుడు దిశా నిర్దేశం చేసేటువంటి నాయకత్వం ఎక్కడికి వెళ్లింది. ఏదైనా అత్యవసరం వస్తే కేటీఆర్, హరీష్ రావు దగ్గరికి పోవడం తప్ప ఎక్కడికి వెళ్ళనటువంటి పరిస్థితి దాపరించింది. ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి రండి. కూర్చోండి, సమయాన్ని కేటాయించండి, సమస్యలు వినండి, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయండి. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలోనే రాబోతున్నాయి. రాష్ట్ర, జిల్లా కమిటీలు,అనుబంధ సంఘాల కమిటీలు అన్నీ కూడా త్వరగా ఏర్పాటు చేయండి. సమస్యల పట్ల పోరాటం చేస్తే రాబోయే ఎన్నికల్లో అధికారం చేపట్టే అవకాశం ఉంటుంది. ఏమవుతుందిలే అనుకొని లేట్ చేస్తే పార్టీ కి పునర్ వైభవం వచ్చే అవకాశం ఉండదు.ఎప్పుడో జిల్లా అధ్యక్షులు ప్రకటించి కొన్ని కొన్ని జిల్లాలలో ఉన్నటువంటి అధ్యక్షులు పార్టీలు మారారు, వేరే పార్టీ నుండి పోటీ చేశారు.అయినా కానీ అక్కడ జిల్లా అధ్యక్షులను నియమించలేదు.రాష్ట్ర కార్యవర్గంలో ఉన్నటువంటి వారు కూడా వేరే పార్టీల లోకి వలసలు వెళ్లారు. కాబట్టి కమిటీల ప్రక్షాళన అవసరం. కాలం గడుస్తున్న కమిటీల ఊసే లేదు. ఇప్పటికైనా కార్యకర్తల మనోభావాలను గుర్తె రిగి ఆయా కమిటీలలో అవకాశాలు కల్పించడం ముఖ్యం.అది ఎంత త్వరగా చేస్తే అంత మంచిది అని అనుకుంటు న్నారు కార్యకర్తలు.అందుకే ముందుగా గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు బి ఆర్ ఎస్ పార్టీ ని బలోపేతం చేయాలి దాని అనుబంధ సంఘాలను కూడా బలోపేతం చేసి, కమిటీలను వేసి ముందుకు సాగినప్పుడే పార్టీకి భవిష్యత్తు ఉంటుంది.



డాక్టర్ మోటె చిరంజీవి
సామాజిక వేత్త,విశ్లేషకులు.
సెల్ : 9949194327.

# దళారులను నమ్మి మోసపోవద్దు

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి
- పీఏసీఎస్ ఆధ్వర్యంలో పలు గ్రామాలలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**శివ్వంపేట నవంబర్ 3 (జనంసాక్షి):** కష్టపడి పడించిన దాన్యాన్ని రైతన్నలు దళారులకు విక్రయించి మోసపోవద్దని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని దంతాన్ పల్లి, కొంతాన్ పల్లి, పోతులబోగూడ, ఉసిరికపల్లి గ్రామాలలో శివ్వంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డితో కలిసి ఆదివారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు వారు పండించిన ధాన్యాన్ని తీసుకువచ్చి ఇక్కడే విక్రయించుకొని అధిక లాభాలు పొందాలని సునీతా లక్ష్మారెడ్డి సూచించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు రానియొద్దని అధికారులను ఆమె ఆదేశించారు. ఉసిరికపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు మండల సీనియర్ నాయకులు తూము కృష్ణారావు తేనిటీ, అల్పాహార విందుతో మంచి ఆథిత్యం ఇచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ మాజీ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, గొర్రె వెంకట్ రెడ్డి, రైతుసమన్వయ సమితి మాజీ అధ్యక్షులు నాగేశ్వరరావు, సీఈఓ మధుయాదవ్, మండల పార్టీ అధ్యక్షులు రమణగౌడ్, రాజశేఖర్ గౌడ్, గూడూరు యాదాగౌడ్, వాకిటి సునీత భిక్షపతి రెడ్డి, కుమ్మరి వీరస్వామి, ఆకుల ఇందిర శ్రీనివాస్, జగన్ రెడ్డి, సంతోష్ కుమార్, దుర్గం రమేష్, ఏనుగు అంజిరెడ్డి, చింత స్వామి,ఎడ్ల హరికిషన్ రావు శరభయ్య, పెంటాగౌడ్, కృష్ణారావు, శ్రీనివాస్ గౌడ్, సిలువేరి వీరేశం, మన్నే సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, బాలరాజ్, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### పిల్లుట్లలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామంలో పీఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే సునీతారెడ్డి ఆదివారం సొసైటీ చైర్మన్ చింతల వెంకట్ రాం రెడ్డితో ప్రారంభించారు. కొనుగోలు కేంద్రం ప్రారంభానికి విచ్చేసిన అతిథులను బీఆర్ఎస్ మండల నాయకులు చింతస్వామి ఆధ్వర్యంలో శాలువాలతో వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వెంకట్రాంరెడ్డి, మాజీ ఎంపీపీ హరికృష్ణ, కో ఆప్షన్ మాజీ మెంబర్ మన్సూర్, మాజీ గ్రంధాలయ చైర్మన్ చంద్రాగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు రమణగౌడ్, రాజశేఖర్ గౌడ్, మాజీ అధ్యక్షులు నాగేశ్వరారావు, మండల నాయకులు దామోదర్ రెడ్డి, సీఈఓ మధు యాదవ్, మాజీ సర్పంచ్ పెద్దపులి రవి, చింత స్వామి, బుర్ర పెద్ద పోచగౌడ్, బాసంపల్లి శ్రీధర్ గౌడ్, చిన్న పోచగౌడ్, అనిల్ గౌడ్, కమ్మరి సురేష్, పిల్లి బోను పుల్లయ్య, డాక్టర్ సంద్ర సుదర్శన్, నాయిని నర్సింహారెడ్డి, మధు,జింక వెంకటేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిషాకరిస్తా



### కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి

**ఎల్‌బి నగర్ నవంబర్ 3(జనం సాక్షి)** బియన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్ హ్మడా పార్క మరియు గౌతమ్ బుద్ధ పార్కులను బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పార్కులోని వీధి దీపాలు, చెత్తాచెదారాలు, బాత్రూమ్స్ మెయింటెనెన్స్, వాకింగ్ ట్రాక్ మరియు ఓపెన్ జిమ్, ప్లే ఎక్విప్మెంట్స్ చాలా వరకు సరైన విధంగా నిర్వహణ లేక ఇబ్బంది కరంగా ఉందని వాకర్స్ సభ్యులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పార్క్‌లో శిథిలావస్థకు చేరుకున్న పరికరాలకు వెంటనే మరమ్మతులు చేయించి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలన్నారు. అంతేకాకుండా చిల్డ్రన్స్ పార్క్, ఓపెన్ జిమ్ పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సంబంధిత సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగింది మరియు పార్క్ వచ్చే సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సదుపాయాలు ఏర్పాట్లు చేసే విధంగా అతి త్వరలోనే చర్యలు చేపడతామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హ్మడా వాకర్స్ అసోసియేషన్ సెక్రటరీ రామకృష్ణ, జగన్మోహన్, వెంకటేష్, పిట్ట శ్రీనివాస్ రెడ్డి, రామ్ రెడ్డి, హనుమంతరావు, శరత్, చందు, సుధీర్, సితార్ హారా, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ప్రోత్సహం



### చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

**మొయినాబాద్,03(జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ, ఉద్యోగ, ఉపాధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మొయినాబాద్ మండల పరిధిలోని హిమాయత్నగర్ చౌరస్తాలో ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొన్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ నిరుద్యోగ ఉపాధి కోసం ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగ, నియామకాలతో పాటు నిరుద్యోగ సమస్యలు పరిష్కరించడంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. స్వయం ఉపాధి కోసం నిరుద్యోగులు ఎంచుకున్న వ్యాపారాలను అభివృద్ధి చేసుకునే దిశగా ముందుకు వెళ్లాలని సూచించారు. నిరుద్యోగుల కోసం ప్రభుత్వం ద్వారా వివిధ బ్యాంకుల ద్వారా రుణాలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. హిమాయత్నగర్ చౌరస్తాలో మొయినాబాద్ మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహ్మద్ ఏర్పాటు చేసిన సిల్వర్ ట్రాక్ కారు బేకర్స్ స్వయం ఉపాధి కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రభుత్వం ద్వారా స్వయం ఉపాధి కోసం నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ మధుసుధన్రె డ్డి, మాక్ కాలేజ్ ఫార్మసీ కళాశాల చైర్మన్ జాకీర్ ఉస్మాన్ సాబ్, అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంజులరవియాదవ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు మోత్కుపల్లి రాములు, బీఆర్ఎస్ నాయకులు శ్రీహరియాదవ్, రాఘవేందర్, షాబాద్ దర్శన్, బాకారం మాజీ ఉపసర్పంచ్ ఎలిగేపల్లి శ్రీనివాస్యాదవ్, బాకారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంధి అనిల్ జెల్లాల మల్లేష్, మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోటలో ఉద్యోగాలు

### ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి




**మక్తల్ నవంబర్ 03 (జనంసాక్షి)** నారాయణపేట్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి. గోపాలం ఆధ్వర్యంలో ఈనెల 4 నుండి 6 వరకు జనగామ జిల్లా కేంద్రంలో జరుగు రాష్ట్రస్థాయి రోడ్ స్పీడ్ 20 కిలోమీటర్ల సైకలింగ్ పోటీలలో జిల్లా నుండి 48 మంది బాలబాలికలు పాల్గొనుటకు వెళుతున్న తరంలో సైకిలింగ్ బాలబాలికలకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి క్రీడాకారులకు క్రీడా దుస్తులను, హెల్మెట్స్‌ను ఆదివారం స్టేడియం గ్రౌండ్లో అందజేసి, వారిని అభినందించారు. మక్తల్‌లో వందల మంది క్రీడాకారులను వివిధ క్రీడలలో తయారు చేస్తూ సొంత ఖర్చులతో క్రీడా దుస్తులను, అందిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న రిటైర్మెంట్ అయిన తర్వాత కూడా క్రీడలకు సేవలందిస్తున్న బి.గోపాలమును అభినందిస్తూ, రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలలో రాణించి గెలుపొందాలని క్రీడాకారులను ఆశీర్వదిస్తూ ,మునుముందు క్రీడలకు ,క్రీడాకారులకు ఏ విధమైన అవసరం ఉన్న పూర్తి సహకారం అందిస్తానని మాట ఇస్తూ, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోటాలో పై చదువుల కొరకు ,ఉద్యోగాల కొరకు సర్టిఫికెట్స్ ఉపయోగపడతాయని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వము నూతన క్రీడా పాలసీని తెచ్చి, హైదరాబాద్ లో క్రీడా యూనివర్సిటీని స్థాపించి, గ్రామీణ ప్రాంతాలలోని క్రీడా ఆణిముత్యాలను వెలికి తీసి వారికి అవసరమైన తర్ఫీదిచ్చి, మెరుగైన శిక్షణతో క్రీడాకారులను తయారు చేసి, రాబోవు ఆసియా క్రీడ లకు, ఒలంపిక్ క్రీడలకు సిద్ధం చేయడానికి ప్రభుత్వ ము కంకణము కట్టుకున్న దని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి తెలియజేశారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో సైక్లింగ్ క్రీడాకారులు ప్రజ ల్లో అవగాహన కల్పించుటకు, పురవీధుల గుండా సైక్లింగ్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి లలితమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, కోళ్ల వెంకటేష్, పీడీలు, పీఈటీలు మీనా కుమారి, జిల్లా కోశాధికారి బి.రూప, సౌమ్య, స్వరూప ,రేణుక ,దామోదర్, రమేష్ ,కాంగ్రెస్ నాయకులు దండు రాము, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




### వినియోగదారులకు సంతృప్తికర సేవలు అందించాలి

### చేర్యాల ఏడీఈ కే. వెంకటి గౌడ్

### విద్యుత్ శాఖ వినియోగదారుల దినోత్సవం

**చేర్యాల నవంబర్ 03 (జనంసాక్షి) :** విద్యుత్ వినయోగదారులకు సంతృప్తికర సేవలను అందించాలని ఏడీఈ కే. వెంకటి గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో విద్యుత్ శాఖ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినియోగదారుడు సంస్థపై ఆధారపడ లేదని, మనమే వారిపై ఆధారపడ్డామనే విషయం దృష్టిలో పెట్టుకొని వివిధ సేవల కోసం తమ వద్దకు వచ్చే వినియోగదారులతో మర్యాద పూర్వకంగా మెలగాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో చేర్యాల రూరల్ ఏఈ దయ్యాల కనకయ్య, కొమురవేల్లి,మద్దూరు ఏఈ జెర్రిపోతుల మధు, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఆడేపు నరేందర్, చెవిటి లింగం, కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకుడు అంబటి అంజయ్య గౌడ్, ఖాత శ్రీనివాసు, వెంకట్ గౌడ్, తుమ్మలపల్లి సంతోష్, ఎండి.మతీన్, లైన్ మెన్, లైన్ ఇన్సు పెక్టర్, జేఎల్ఎంలు, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# నర్సాపూర్ ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే

**మెదక్ బ్యూరో, నవంబర్ 4 (జనంసాక్షి):** జిల్లాలోని నర్సాపూర్ మున్సిపల్ పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి ఆదివారం సందర్శించారు. ఈ సందర్బంగా పట్టణ మున్సిపల్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి రోగుల పరిస్థితిని వారికి వైద్య సదుపాయాలు ఏ విధంగా అందుతున్నాయని, అలాగే ఏమైనా సమస్యలు ఉన్నాయి అని అడిగి తెలుసుకున్నారు. అలాగే రేపు ప్రారంభించనున్న కిడ్నీ డయాలసిస్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ బల్దియా అధ్యక్షులు అశోక్ గౌడ్, ఉపాధ్యక్షులు నయీం ఉద్దీన్, సీనియర్ నాయకులు సత్యం గౌడ్, ప్రసాద్, చౌటి బాలరాజ్, మాయిని శ్రీకాంత్, వీరేందర్, సలీం, సద్దాం తదితరులు పాల్గొన్నారు

# జిల్లా అంతటా 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలు



జిల్లా ఎస్పీ డి.జానకి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)** మహబూబ్ నగర్ జిల్లాలో శాంతి భదతల పరిరక్షణ కోసం ఈ నెల 2 వ తేదీ నుండి డిసెంబర్ 1 వరకు జిల్లా అంతట 30 పోలీస్‌ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డి. జానకి తెలిపారు. ఈ ఆక్ట్ అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు నిర్వహించరాదని, నిషేదిత ఆయుధాలు కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, తుపాకులు, ప్రేలుడు పదార్థములు, నేరలకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదన్నారు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను మరియు జనసమూహం ప్రోగు అవుట వంటివి నిషేధమని, రాళ్ళను జమ చేయుట, ధరించి సంచరించుట వంటివి నిషేధమని, లౌడ్ స్పీకర్ లు, డీజే ల వంటివి కూడా ఈ సమయంలో నిషేధమనీ, పోలీసు నియమాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ 1861 కింద శిక్షార్హులు అవుతారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పి హెచ్చరించారు.

**జిల్లాలో షీటీమ్స్ తో మహిళలకు, బాలికలకు భద్రత, భరోసా**

**విద్యసంస్థల వద్ద, రద్దీ ప్రదేశాల్లో షీటీమ్స్‌తో నిరంతరం నిఘా**

అక్టోబర్ నెలలో జిల్లాలో షీ టీమ్ సిబ్బంది మహిళలను, విద్యార్థినులను వేధిస్తున్న పోకిరీలను అదుపులోకి తీసుకొని వారి తల్లిదండ్రులు సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ డి. జానకి తెలిపారు. అక్టోబర్ నెలలో నాలుగు ఫిర్యా దులు రాగా ఇద్దరికీ కౌన్సిలింగ్ ఇచ్చామని, మరో రెండు ఫిర్యాదు లపై ఎఫ్ఐర్ నమోదు చేశామన్నారు. జిల్లాలో 40 ప్రాంతాలను విసిట్ చేసి 15 ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించా మన్నారు. జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్‌లలో కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్, ఇవిటీ జింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ లపై నిత్యం అవ గాహన కల్పిస్తున్నామని అన్నారు. మహిళలు, బాలికల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకంగా షీ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, మహిళలు, విద్యార్థిని విద్యార్థులకు రక్షణగా నిలుస్తూ సేవలు అందిం చడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో షీ టీమ్స్ ప్రత్యేక గుర్తిం పు పొందిందని తెలిపారు. మహిళలు, విద్యార్థినిలు షీటీమ్స్ సేవలు విని యోగించుకోవాలని ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తా మని ఎస్పీ తెలిపారు. మహిళలు, విద్యార్థినిలు ఎలాంటి వేధింపులకు గురైన వెంటనే షీటీమ్ కు పిర్యాదు చేయాలని, క్రియేట్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేకా జిల్లా షీ టీమ్ నెంబర్ (8712659365) కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని ఎస్పీ డి. జానకి సూచించారు.



### గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

### సీఐ వెంకటేశ్వర్లు

**వీపనగండ్ల, నవంబర్ 4 (జనంసాక్షి)** వీపనగండ్ల మండల కేంద్రంలో వీపనగండ్ల ప్రీమియర్ లీగ్ క్రికెట్ సెమీఫైనల్ పోటీలను సిఐ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇరు జట్లు గెలుపు కోసం కృషి చేయాలని గెలుపు ఓటమి సమానంగా స్వీకరించాలని ఇది క్రీడాకారుల లక్షణమని వారు తెలిపారు. వి.పి.ఎల్ క్రికెట్ సభ్యులు సీఐని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జొల్లు గంగన్న, సిపిఎం మండల నాయకులు జక్కుల ఆశన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముదిగొండ గోపి, రఘు, కిట్టు, క్రికెట్ జట్టు సభ్యులు పాల్గొన్నారు.



# ఉత్తమ సేవలకు ప్రశంస

### ఉత్తమ కోర్ట్ కానిస్టేబుల్‌గా అవినాష్ కుమార్ ఎంపిక

**తలకొండపల్లి నవంబర్03(జనంసాక్షి):** తలకొండపల్లి పోలీస్ స్టేషన్‌లో కోర్టు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న అవినాష్ కుమార్ 2024 సంవత్సరానికి గాను ఉత్తమ కోర్ట్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. ఈ మేరకు సైబరాబాద్ కమిషనరేట్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో సైబరాబాద్ సీపీ మహంతి చేతుల మీదుగా అవినాష్ కుమార్ ప్రశంస పత్రాలు అందుకున్నాడు. 2011 బ్యాచ్,కి చెందిన అవినాష్ గత 3 ఏళ్లుగా తలకొండపల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నాడు. పోలీస్ స్టేషన్ లో నమోదు అయిన రెండు మర్డర్ కేసులు,వరకట్న హత్య కేసులో నిందితులకి జీవితకాల శిక్ష పడేలా తన వంతు కృషిచేసిన సేవలను గుర్తించి ఉత్తమ కోర్ట్ కానిస్టేబుల్,గా అవినాష్ కుమార్,ను ఎంపిక చేసి ప్రశంస పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎస్సై ఏ.శ్రీకాంత్ మాట్లాడుతూ ఉత్తమ కోర్టు కానిస్టేబుల్ గా ఎంపికైన అవినాష్ కుమార్,ను అభినందించారు. ఈ ఏడాది గాను సైబరాబాద్ కమిషనరేట్లో తలకొండపల్లి పోలీస్ స్టేషన్ సంబంధించిన కేసులలో నిందితులకు శిక్ష పడే విషయంలో తలకొండపల్లి పోలీస్ స్టేషన్ ప్రథమ స్థానంలో ఉన్నట్లు తెలిపారు.

# తెలంగాణలో ప్రజా పాలన కాదు పోలీస్ పాలన నడుస్తోంది

### తెలంగాణ ఉద్యమ నాయకుడు రుద్రసముద్రం రామలింగం

**మక్తల్ నవంబర్ 03 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్రంలో పూర్తిగా ప్రజా పాలన కాదు పోలీసు పాలన నడుస్తుందని ఉమ్మడి పాలమూరు జిల్లా తెలంగాణ ఉద్యమ నాయకుడు రుద్రసముద్రం రామలింగం అన్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాల్లో ముప్పై యాక్ట్ అమలు చేయడంపై ఆయన రేవంత్ ప్రభుత్వంపై ఆగ్రహ వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా పరిపాలన జరిగినప్పుడు ఏ సమయంలో కూడా ఇలాంటి ముప్పై యాక్ట్ చర్యలు ఎ ముఖ్యమంత్రి అమలు చేయలేదని ఆయన గుర్తు చేశారు. యువత ప్రశ్నిస్తే దాడులు చేయడం అనవసరమైన కేసుల్లో ఇరికించి వారిని భయభ్రాంతులకు గురి చేయడం ఎంతవరకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి సమందేశం అని, మేధావులతో జతకట్టలేనంత అద్భుతమైన మేధస్సు కలిగిన కేసీఆర్ ని ఢీకొనే సత్తా రేవంత్ రెడ్డికి లేదని అన్నారు. ఐటి రంగంను దేశంలో తెలంగాణ అగ్ర భాగాన నిలిపిన విజ్ఞాన సూర్యుడు కేటీఆర్ అని




అభివృద్ధిలో కేటీఆర్‌తో పోల్చుకుంటే రేవంత్ రెడ్డి ఎంత అని అన్నారు. కేటీఆర్ తెలంగాణకు ఒక వజ్రం లాంటి నాయకుడని రాష్ట్రంలో పరిపాలన గాడిన పెట్టాలంటే మరో ఐదేళ్లయిన మీ వల్ల కావడం లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జూబ్లీహిల్స్ యువ నారాయకుడు అక్షయ్, మహేష్ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

**మక్తల్ నవంబర్ 03 (జనంసాక్షి)** మక్తల్ నియోజకవర్గం కొత్త గార్ల పల్లి గ్రామానికి చెందిన లక్ష్మప్ప కు ఎమ్మెల్యే నివాసంలో సీఎం సహాయా నిది కింద మంజూరైన 46500 చెక్కును డా వాకిటి శ్రీహరి, బాలకృష్ణా రెడ్డి లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రవికుమార్, అశోక్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అబద్ధాల్లోనే ఆరు గ్యారెంటీలు

## సీఎం రేవంత్ రెడ్డిపై ఎంపి డికె అరుణ ఫైర్



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలను అమలు చేయడం చేతకాక అబద్దాలతో అమలు చేస్తున్నాడని పాలమూరు ఎంపి డి కే.అరుణ ఒక ప్రకటనలో మండిపడ్డారు.రేవంత్ రెడ్డి ట్వీట్‌పై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సోనియా గాంధీ పుట్టిన రోజే అన్ని హామీలు అమలు చేస్తాం అని ప్రకటించి ఏడాది కావస్తున్నా ఇంతవరకు ఏ ఒక్క హామీ పూర్తిగా అమలు చేయలేదనీ విమర్శించారు. ఇప్పటికీ ఒక్క ఇల్లు మొదల పెట్టలేదనీ కేంద్రం నిధులు లేకుండా వీళ్ళు ఇళ్లు కడతారానీ ప్రశ్నించారు. నేటికీ రైతు రుణమాఫీ సగం మందికి కాలేదనీ కానీ సిగ్గులేకుండా సిఎం అబద్ధాలు చెప్తున్నారనీ మండిపడ్డారు. పక్క రాష్ట్రం కర్నాటకలో ఉప ముఖ్య మంత్రి డికె శివకుమార్ ఫ్రీ బస్ ఎత్తేస్తాం అంటున్నారనీ అన్నారు. రాష్ట్రంలోగ్రామాలకు బస్సులు బంద్ చేసి ఫ్రీ బస్ అంటున్నారనీ విమర్శించారు.అన్ని అమలు చేస్తున్నాం అనడానికి సీఎం రేవంత్‌కు సిగ్గు ఉండాలనీ ఎద్దేవా చేశారు.ప్రధాని నరేంద్రమోడీ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల వైఫల్యాలు ఎత్తి చూపారనీ అన్నారు. 500 రూపాయలకే సిలిండర్ అంటున్నారని అందులో కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ 375 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఎంత అని ప్రశ్నించారు.ఉజ్వల గ్యాస్ కనెక్షన్‌లు అన్ని కేంద్రానీవే కదా అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను భ్రమలో ఉంచుతున్నారనీ అన్నారు. కానీ ప్రజలు మేల్కొన్నారు.అన్ని అర్థం చేసుకుంటారనీ తెలిపారు. రైతు భరోసా ఉసు లేదన్నారు. కౌలు రైతులకు, కూలీలకు సాయం దిక్కు లేదనీ అన్నారు కాలేజీ చదివే అమ్మాయిలకు స్కూటీ లు ఎటు పాయేనని ప్రశ్నించారు.11 నెలలో 50 వేల ఉద్యోగాల భర్తీ మాట పెద్ద బోగస్ అని విమర్శించారు.10 లక్షల రూపాయల వైద్యం ఈ పది నెలల్లో ఎంతమందికి, ఎక్కడెక్కడ చేయించారో బయట పెట్టాలని డిమాండ్ చేశారు. చెప్పిన మాట నిలబెట్టు కోకుండా దబాయించాలని చూస్తున్నారనీ అన్నారు. కొత్తగా ఒక ఫించను దరఖాస్తు కూడా తీసుకోలేదనీ కొత్త వితంతు ఫించన్లు రాక మహిళలు ఇబ్బందులు పడుతున్నారనీ విమర్శించారు. ఇకనైనా అబద్ధాలు మాని ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**తూప్రాన్ నవంబర్ 2 (జనం సాక్షి):**
ప్రభుత్వ ఆసుపత్రులు రైతులు సిబ్బంది మెరుగైన వైద్యం అందించాలని ప్రసవాలు ఆసుపత్రిలోనే జరగాలని మందులు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. వైద్య శాఖ కు సంబందించిన అన్ని అంశాలలో వంద శాతం పురోగతి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఆదివారం మెదక్ జిల్లా మనోరా బాద్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి సమయపాలన పాటించాలని, అన్ని సబ్ సెంటర్, పిహెచ్సి, జిల్లా ఆసుపత్రిలో ప్రజల కు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య బృందాన్ని ఆదేశించారు. రోజుకి రెండు పీహెచ్సీల వైద్య అధికారులతో, ఏఎన్ఎంలతో ఓపి గర్భిణీ నమోదు తదితర అంశాలలో మెరుగైన సేవలు అందేలా సమీక్షించాలని అన్నారు. పీహెచ్సీ వైద్య అధికారులు సబ్ సెంటర్ సిబ్బంది తో రివ్యూ చేసుకోవాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల మీద ప్రత్యేక దృష్టి పెట్టి వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. అంగన్వాడీ, ప్రభుత్వ పాఠశాలలో 1 సంవత్సరం నుండి 15 సంవత్సరాలు గల విద్యార్థులను ఆర్‌బిఎస్ కే టీం క్షుణ్ణంగా పరిశీలించి వారి ఆరోగ్య పరిస్థితుల పైన నివేదిక సమర్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే సాధారణ ప్రసవాలు జరగాలనిప్రయివేట్ ఆసుపత్రిలో అధిక సంఖ్య లో సి సెక్షన్ లు జరుగుతున్నాయని దీని మీద వైద్య శాఖ అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ప్రైవేట్ గైనకాలజిస్ట్ డాక్టర్స్, సిబ్బందికి ప్రసూతి సేవలపై ఓరియంటేషన్ శిక్షణ ఇచ్చి సాధారణ ప్రసవాలు చేసేలా అవగాహన కల్పించాలన్నారు. సబ్ సెంటర్, పీహెచ్సీ లా వారీగా వైద్య సేవలు మెరుగు పడాలన్నారు. వచ్చే నెల 5 వ తేదీ వరకు 100% శాతం ఎన్సీడీ స్క్రీనింగ్ సేవలు పూర్త చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కాసులకు కక్కుర్తి పడి చెట్లు నరికివేత

- **చిన్నారులకు నిలువ నీడ లేకుండా చేశారు**
- **టేకు చెట్లు అలిపిన వారితో చర్యలు తీసుకోవాలి**
- **విద్యార్థుల తల్లిదండ్రుల శాపనార్థాలు**



**మునిపల్లి,నవంబర్ 3(జనంసాక్షి):**
మునిపల్లి మండలం చీలపల్లి పాఠశాలలో టేకు చెట్లను నరికి వేసి చిన్నారులకు నిలువ నీడ లేకుండా చేశారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.కాసులకు కక్కుర్తి పడి కొందరు రాజకీయ నాయకులు ఈ దుశ్చర్యకు పాల్పడటం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నిస్తున్నారు. టేకు మొద్దుల లోడ్ ఏపీ 10యూ 7055 నెంబర్ గల డీసీఎం వ్యాన్ లో దొంగ చాటున తరలించుకు పోవడాన్ని గ్రామస్తులు అడ్డుకుంటే బాధ్యత గల అధికారులు వారిని తప్పించడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వాల్టా చట్టం ప్రకారం తమ స్వంత స్థలంలో పెంచుకున్న టేకు చెట్లు సైతం నరకి వేయాలనుకున్న అనుమతి కోసం తహసీల్దార్ కు దరఖాస్తు చేసుకోవాలి. విచారణ అనంతరం తహసీల్దార్ అనుమతి ఇస్తేనే వాటిని నరికి ఉపయోగించుకోవచ్చు.ఇటీవల మండలంలోని ఓ గ్రామంలో అనుమతి లేని టేకు మొద్దులను లభించడంతో అతని షాప్ సీజ్ అయిన ఘటన మరవక ముందే చీలపల్లిలో ఈ అక్రమానికి పాల్పడ్డారు.నిబంధనలు బేఖాతరు చేసి ప్రభుత్వ పాఠశాలలో గల టేకు చెట్లను ఎలాంటి అనుమతులు లేకుండా యదేచ్చగా నరికివేశారు. ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా భావిస్తున్న స్వచ్ఛదనం – పచ్చదనం పథకాన్ని బాధ్యతాయూతంగ అమలు చేయవల్సిన అధికారులు అక్రమార్కులతో కుమ్మక్కయి వృక్ష సంపదను దోచుకు తింటున్నారాన్ని మండల ప్రజలు విమర్శిస్తున్నారు.

# సీరియల్ ప్రకారం రైతుల ధాన్యం తూకం వేయాలి

- **ధాన్యం తడిసిపోకుండా టార్పాలిన్‌లు సిద్ధంగా ఉంచాలి**
- **ధాన్యం కొనుగోలు కేంద్రాలు తనిఖీ చేసిన కలెక్టర్ క్రాంతి వల్లూరు**



**సంగారెడ్డి ప్రతినిధి, నవంబర్ 3 (జనంసాక్షి)**
రైతుల ధాన్యం సీరియల్ ప్రకారం తూకం వేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. ఆదివారం కంది మండలంలోని ఆరుట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం వద్ద రైతుల సీరియల్ రిజిస్టర్ కలెక్టర్ పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యం తీసుకురాగానే రైతుల వివరాలు సీరియల్ ప్రకారం రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆ ప్రకారమే రైతుల ధాన్యం తూకం వేయాలన్నారు. రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యం తీసుకువచ్చేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తుర్పార బట్టి యంత్రాలు అకాల వర్షాలకు ధాన్యం పడకుండా టార్పాలిన్లు సిద్ధంగా ఉండాలన్నారు. తాలు తప్ప, చెత్త రాకుండా రైతులు తమ పంటలను కోత కోసే సమయంలో మిషిన్ ఆర్‌పిఎం (రేవల్యూషన్స్ పర్ మినిట్) 18 కన్నా ఎక్కువగా ఉండేలా సర్దుబాటు చేయాలని పేర్కొన్నారు. ధాన్యం తేమ శాతం 17 లోపు ఉన్నప్పుడే తూకం వేయాలని సూచించారు. అధిక తేమ ఉన్న ధాన్యాం నాణ్యత కోల్పోతుంద న్నారు. తూకం వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని మిల్లులకు తరలించగానే వివరాల ను ట్యాబ్‌లలో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు నమోదు చేయాల న్నారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రం వద్ద రైతుల తో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ కొండలరావు, జిల్లా సహకారశాఖ అధికారి కిరణ్ కుమార్ కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఉత్సాహ భరితంగా సాగిన పోలీస్ మీడియా ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్



### విన్నర్‌గా పోలీస్ టీం

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
నారాయణపేట పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో ఆదివారం ఉదయం పోలీసులు వర్సెస్ జర్నలిస్టుల మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఉత్సాహభరితంగా ఉత్కంఠగా సాగింది.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ డి పి ఆర్ ఓ రషీద్ ముఖ్య అతితులుగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుని అనంతరం టాస్ వేశారు.మీడియా టీమ్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసింది.మ్యాచ్ చివర్లో ఎస్పీ బౌలింగ్ చేయాగా డి పి ఆర్ ఓ రషీద్ బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు.మీడియా టీమ్ మొత్తం 16 ఓవర్ల లో 97 పరుగులు సాధించింది.అనంతరం బ్యాటింగ్ దిగిన పోలీస్ టీమ్ ఎస్పీ , అడిషనల్ ఎస్పీ రియాజ్, డీఎస్పీలు లింగయ్య బ్యాటింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహపరచారు, మ్యాచ్ మొత్తం హెూరా హెూరీ గా కొనసాగి చివరి వరకు ఉత్కంఠంగా సాగి పోలీసు టీమ్ 15 ఓవర్లలో 98 పరుగులు చేసి విజేతగా నిలిచింది.ఈ సందర్భంగా ఎస్పీ రెండు టీంలను అభినందించి ముందుగా రన్నర్స్ మీడియా టీమ్‌కి బహుమతి అందిజేశారు. అనంతరం పోలీస్ టీమ్‌కి విన్నర్స్ బహుమతి అందించారు. ఈ మ్యాచ్లో మొత్తం 41 రన్స్ చేసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచిన కృష్ణ ఎస్సై ఎస్ ఎం.నవీద్‌కి మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అవార్డును ఎస్పి అడిషనల్ ఎస్పీ అందజేశారు.ఈ సందర్భంగాజిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతు రెండు జట్లనుఅభినందించి శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం పని ఒత్తిడిలో ఉండే పోలీసులకు, జర్నలిస్టులకు క్రీడలతో ఆట విడుపు, ఆనందం, సంఘటిత భావం, సాధించాలనే పట్టుదల ఇలా చాలా సమకూర్తాయని, క్రీడలతో మానసిక వత్తిడి తగ్గి ఉత్సాహం ఇస్తాయని తెలిపారు. నారాయణ పేట జిల్లా అభివృద్ధి కోసం మీడియా, పోలీస్ శాఖ సమన్వయంతో పని చేయాలని జర్నలిస్టులకు పూర్తి సహకారం అందిస్తామని ఎస్పీ అన్నారు. ప్రజలకు పోలీసులకు మధ్య వారధిగా మీడియా వ్యవస్థ పని చేయాలని అన్నారు. క్రికెట్ మ్యాచ్ ఆడడానికి, వీక్షించడానికి వచ్చిన మీడియా మిత్రులందరికీ ఎస్పీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ. నరసింహ, సీఐ రామ్ లాల్, ఎస్ఐలు, టియుదబ్లుజే జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, రఘు, అంబదాస్, సురేష్, శ్రీధర్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు పాల్గొన్నారు.

# ఇంకెన్నాళ్లు.. బీసీ కులాల వెనుకబాటు!



**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి సురగౌని రామన్ గౌడ్**

పెబ్బేరు నవంబర్ 3 (జనం సాక్షి)
ఇంకెన్నాళ్లు బిసి కులాల వెనుకబాటు అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వనపర్తి జిల్లా ఇన్చార్జ్ సురగౌని రామన్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం పెబ్బేరు ప్రెస్ క్లబ్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఈ నెల 8 తేదీ శుక్రవారం రోజు ఉదయం 10 గంటలకు బి సి కమిషన్ చైర్మన్, సభ్యులు అభిప్రాయ సేకరణ ఉంటుందని, బీసీ నాయకులు బీసీలకు కావలసిన వివిధ అంశాలపై విజ్ఞప్తులు అందించాలని కోరారు. బీసీలకు అన్యాయం జరిగితే సహించేదే లేదని 4 శాతం ఉన్న జనాభాకు 10 శాతం రిజర్వేషన్లా ఆరోపించారు. స్థానిక సంస్థలలో బీసీల వాటా ఎంతో తేల్చాలని కోరారు.

### మేమెంతో మాకంత వాటా..?

బీసీల డిమాండ్లను ప్రభుత్వం ముందు ఈడబ్ల్యూఎస్, ఎమ్మెస్ ఎంఈతో పాటు కులగణన అనే అంశంపై తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీ కులాలు అప్రమత్తంగా ఉంటూ రాబోవు రోజులలో ఉద్యమించాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యన విడుదల చేసిన జీవో 18 కొంత ఆహ్వానించదగ్గ పరిణామమని, ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేసేదాకా అప్రమత్తంగా ఉండాలి. కులగణన చేసి, స్థానిక సంస్థలలో బీసీలకు ఇచ్చిన మాట ప్రకారంగా 42 శాతాన్ని కేటాయించి వారి నిబద్ధతను నిలబెట్టుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. అన్ని రంగాలలో బీసీల వాటా కోసం పోరాటం ఉధృతం చేయాలి. గత కొన్ని ఏళ్లుగా బీసీలకు అన్ని రంగాలలో అన్యాయం జరుగుతుంది. బీసీల వాటా తేల్చకుండా ఎన్నికలలో బీసీ వర్గ ప్రజలకు అన్యాయం చేసారు. కులగణన విషయంలో అగ్రవర్ణాల ఆధిపత్య పోరుతో పాటు, ఎన్నో కుట్రలు, కుతంత్రాలు దాగుండే అవకాశం ఉంది దీనితో బిసి వాదులంతా అప్రమత్తంగా ఉండాలని ఎన్నికలలో బీసీ వాదులను గెలిపించుకునేలా బీసీ వాదులంతా ఏకం అవ్వాలని రాష్ట్ర వాల్మీకి సంఘం అధ్యక్షులు హరిశంకర్ నాయుడు, బీసీ సంక్షేమం జిల్లా అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, బీసీ కులాల నాయకులు గోల్డ్ బాలస్వామి, వడ్డే రమేష్, పరమేష్ నాయి, ఉప్పరి రాజు, జనార్దన్ నాయుడు, బస్వరాజ్ గౌడ్, తదితరులు కోరారు



### వరి కొనుగోలు సక్రమంగా నిర్వహించాలి

**డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం**

**సంగారెడ్డి ప్రతినిధి,నవంబర్ 3 (జనం సాక్షి)**
వరి కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసే బాధ్యత అధికారులపై ఉందని డిసిసిబి వైస్ చైర్మన్ పట్నమాణిక్యం అన్నారు. ఆదివారం సంగారెడ్డి మండలం ఇస్మాల్ ఖాన్ పెట్ గ్రామం వద్ద గల వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో మాట్లాడి రైతుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పట్నం మాణిక్యం మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రం ద్వారా రైతులు పండించిన ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలోని సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం



### కుటుంబీకులకు శవాలను అప్పగించిన డాక్టర్లు

**తూప్రాన్ నవంబర్ 3(జనం సాక్షి):**
మనోహరాబాద్ మండలం పోతారం వద్ద నిన్న రాత్రి జరిగిన ట్రాక్టర్ బైక్ ఢీకొన్న సంఘటనలో నలుగురు చనిపోగా, సోమవారం మృతుల పోస్టుమార్టం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య బృందం పోస్టుమార్టం నిర్వహించి కుటుంబీకులకు శవాలను అప్పగించారు. ఒకే గ్రామానికి చెందినవారు కావడంతో అదే గ్రామానికి చెందిన ట్రాక్టర్ యజమాని కావడంతో దీనితో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది గ్రామస్తులు ఆగ్రహానికి గురై ఆందోళనకు దిగడంతో పోలీసులు టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలో నాయకులు రంగ ప్రవేశం చేసి ఇరు వర్గాలను సముదాయించే ప్రయత్నం చేశారు. మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాజీ ఎంపీపీ కల్లూరు హరికృష్ణ పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి నాయకుల ఆధ్వర్యంలో మృతుల బంధువులకు నచ్చజెప్పి శాంతింప చేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు ఈ ప్రమాదంలో మృతి చెందిన నలుగురి కుటుంబ సభ్యులకు పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఈ ప్రమాదంలో మృతి చెందిన పోతారం గ్రామానికి చెందినవారు మన్నె ఆంజనేయులు(50) మరదలు లావణ్య(30) లావణ్య కూతుర్లు సహస్ర ( 9) శాన్వి (7) లకు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి మరియు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామ్ రెడ్డి, శివంపేట మాజీ ఎంపిటిసి జంగం వెంకటేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, నర్సింహారెడ్డి ఘోర రోడ్డు ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబాలకు పరామర్శించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి .10.000 రూపాయలు వారి కుటుంబానికి అందజేశారు. ఆదివారం సాయంత్రం గ్రహణ సంస్కారాలు కుటుంబీకులు బంధువులు గ్రామస్తుల సమక్షంలో నిర్వహించారు

# ఉమామహేశ్వర ఆలయ అభివృద్ధికి 1.20 కోట్లు

## అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన మంతి జూపల్లి



**అచ్చంపేట నవంబర్ 3 (జనం సాక్షి):**
అచ్చంపేట నియోజకవర్గంలోరూ. 1.20 కోట్లు వివిధ అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణతో కలిసి మంత్రి జూపల్లి పాల్గొన్నారు. ముందుగా మంత్రి జూపల్లి కృష్ణారావు ఎమ్మెల్యే తో కలిసి ఉమామహేశ్వర క్షేత్రంలో ప్రత్యేక పూజలు చేశారు. మీడియాతో మాట్లాడుతూ..నల్లమల్ల ప్రాంతం దేశంలోనే పర్యాటక కేంద్రానికి తలమానికమని పుణ్యక్షేత్రాలైన మల్లెల తీర్థం అక్రమాదేవి గుహలు మద్దిమడుగు ప్రాంతాలలో భక్తుల సౌకర్యాలతో పాటు ఆలయాల అభివృద్ధికి ప్రత్యేకమైన శ్రద్ధ ఈ ప్రభుత్వం పెడుతుందన్నారు. గత రెండు రోజుల క్రితం కొల్లాపూర్ నుండి శ్రీశైలం వరకు కృష్ణా నదిలో టూరిజం ఓటును ప్రారంభమైందని ఇటు అచ్చంపేట అటు కొల్లాపూర్ రెండు ప్రాంతాలను టూరిజం అభివృద్ధికి ప్రత్యేకమైనచర్యలు తీసుకుంటామన్నారు. తదుపరి అచ్చంపేట పట్టణంలో రూ. 60 లక్షలతో నూతన గ్రంథాలయ భవనానికి మంత్రి భూమి పూజ చేశారు నల్లమలలో 16 పురాతన పర్యాటక కేంద్రాలు ఉన్నాయని ఉమామహేశ్వర క్షేత్రాన్ని తలమాలికంగా చేస్తూ టూరిజం హబ్‌గా మార్చేలా నల్లమల్ల ముద్దుబిడ్డ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణ రావు త్వరలో ప్రకటించేలా కృషి చేయాలనీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ కొరారు. అలాగే జాతీయ రహదారి భూతుపూర్ నుండి మద్దిమడుగు వరకు ప్రతిపాదనలు, అలాగే మద్దిమడుగు వద్ద ఉన్న కృష్ణనది హై లేవల్ బ్రిడ్జి ద్వారా పై రెండు తెలుగు రాష్ట్రాల ఇంటర్ కనెక్టివిటి జాతీయ రహదారి కోసం త్వరలో మంత్రులతో ఢిల్లీ పర్యటన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ లాయర్ రాజేందర్, ఆలయ చైర్మన్ మాధవరెడ్డి, డైరెక్టర్లు, ఆలయ అధికారులు, నాయకులు మాజీ ఎంపీపీ రామనాథం, కట్ట గోపాల్ రెడ్డి, కాశన్న యాదవ్, కుందా మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోళ్ల నిర్వహణ పారదర్శకంగా ఉండాలి

### జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి జ్యోతి

**హత్నూర, నవంబర్ 3 (జనం సాక్షి)**
వరి ధాన్యం కొనుగోళ్ల నిర్వహణ పారదర్శకంగా ఉండాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి జ్యోతి అన్నారు. మండల కేంద్రమైన హత్నూర, దౌల్తాబాద్‌లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఆదివారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.కొనుగోలు కేంద్రాల నిర్వహణ తీరును ఆమె పరిశీలించారు. కేంద్రాల వద్ద త్రాగు నీటితో పాటు అక్కడ రైతులకు కావలిసిన కనీస సౌకర్యాలను విధిగా కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు.ఈ సందర్భంగా వరి ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించారు. తూకం వేసి కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ ఉంచకుండా ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో డిపిఎం. జయశ్రీ, ఎపిఎం.దేవేందర్, సిసి.మహేష్, విఒఎ.లక్ష్మయ్య, జ్యోతి, ఎఈఒ.రమేష్ తదితరులు ఉన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

**చౌడపూర్, మండలం నవంబర్ 03( జనం సాక్షి):**
చౌడాపూర్ మండల కేంద్రంలో పిఎసిఎస్, డిసిఎంఎస్, ద్వారా రైతు వేదిక దగ్గర వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారంటీ లలో రైతులకు హామీ ప్రకారం వడ్లకు క్వింటాల్‌కి 500 బొనస్ ఇస్తాము అని చెప్పడం. ఇపుడు రైతులకు క్వింటాల్ కి 500 బోనస్ ఇచ్చి ఎన్నికలలో ఇచ్చిన మాట నిలబెటుకుంటునం అని అన్నారు అలాగే రైతులకు 2. లక్షల రుణమాఫీ చేస్తాము అని చెప్పిన ప్రకారం 2 లక్షల రుణమాఫీ చేస్తాము అన్నారు అలాగే ఏవో చిన్న చిన్న మిస్టెక్ ల వల్ల కొంత మందికి రుణమాఫీ కానీ మాట వాస్తవం అలాంటి రైతులకు కూడా రుణమాఫీ పక్కగా చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అశోక్ కుమార్, డీసీసీ ఉప అధ్యక్షులు భీమ్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ మోగులయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, కులకచర్ల మండల అధ్యక్షులు ఆంజనేయులు, గ్రామ కమిటీ అధ్యక్షుడు యాదయ్య.మండల ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి, యువ నాయకుడు కోకటం శివశంకర్, ఉప అధ్యక్షులు యాదయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సలీమ్ వెంకటయ్య గౌడ్, రామ్మోహన్ శర్మ, మండల ఎస్సీసెల్ అధ్యక్షులు చెన్నయ్య, మండల



ఎస్టి. సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్, చాకల్ పల్లి మాజీ సర్పంచ్ శేఖర్, నిల్య నాయక్, జె వెంకట్.రాజు, అనంత రెడ్డి, రాజేందర్ రెడ్డి మండల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ జరిగేంతవరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి

- ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోల్ల నరసింహా మాదిగ

**షాద్ నగర్ (జనంసాక్షి) :** అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ అమల్లోకి తీసుకువచ్చిన తర్వాతనే ఉద్యోగాలు భర్తీ చేయాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంట నోల్ల నరసింహ మాదిగ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో దేశంలోనే తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలబెడతామని అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని అన్నారు ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా 11వేల టీచర్ పోస్టులు భర్తీ చేసి మాదిగలకు ద్రోహం చేశారని ఎస్సీ రిజర్వేషన్ కేటగిరిలోని టీచర్ పోస్టుల్లో 80% పైగా మాలలకే చెందాయని అన్నారు రేవంత్ రెడ్డి మాలలా ఒత్తిడికి తలొగ్గి ఎస్సీ కేటగిరి ఉద్యోగాలని మాలలకు దోచిపెడుతున్నారని అన్నారు తక్షణమే ఉద్యోగాల భర్తీ నిలిపివేయాలని అన్నారు ప్రతి ఉద్యోగ నోటిఫికేషన్కు ఎస్సీ వర్గీకరణ వర్తింప చేస్తామని అవసరమైతే అందుకు ఆర్డినెన్సు తీసుకొస్తామని అసెంబ్లీలో ప్రకటించిన రేవంత్ రెడ్డి ఆ ప్రకటనకు ఎందుకు కట్టుబడి లేరని ప్రశ్నించారు కమిటీలు కమిషన్ల పేరుతో కాలయాపన చేయకుండా తక్షణమే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలనీ అప్పటి వరకు ఉద్యోగ నియామకాల నిలిపివేయాలని డిమాండ్ చేశారు ఎస్సీ



వర్గీకరణ అమలు కోసం మాదిగల ధర్మయుద్ధ సదస్సును ఈ నెల 6వ తేదీన తుక్కుగూడ శ్రీకాళహస్తిలో జరిగే ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ధర్మ యుద్ధ మహాసభను నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని అన్నారు రంగారెడ్డి జిల్లాలోని అన్ని మండలాల నుండి గ్రామాల నుండి మాదిగలు ఉపకులాలు విద్యావంతులు మేధావులు అధిక సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చెన్నగల్లా శ్రవణ్ కుమార్ అన్నేగాళ్ళ ఆనంద్ మాదిగ కల్లేపల్లి బాలరాజు మాదిగ ఎమ్మార్పీఎస్ ఫరూక్ నగర్ మండల సీనియర్ నాయకులు జాంగారి రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు..

# ఇథనాల్ పరిశ్రమ అనుమతులు రద్దు చేయండి

- ఇథనాల్ మహమ్మారి సమస్యను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్తా
- బీఆర్ఎస్ జిల్లా కో ఆర్డినేటర్ కుర్వ పల్లయ్య

**రాజోలి, నవంబర్ 03 (జనంసాక్షి) :**
ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా మండలంలోని పెద్ద ధన్వాడ శివారులో ఏర్పాటు చేయనున్న ఇథనాల్ పరిశ్రమను వెంటనే రద్దు చేయాలని బీఆర్ఎస్ జిల్లా కో ఆర్డినేటర్ కుర్వ పల్లయ్య డిమాండ్ చేశారు. ఆదివారం ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇష్టరాజ్యాంగ ఇథనాల్ పరిశ్రమలకు అనుమతిలిస్తూ ప్రజల ప్రాణాలకు ముప్పు తీస్తున్నాయని ఆరోపించారు. ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటుతో భవిష్యత్తులో చుట్టుప్రక్కల గ్రామాలకు పూర్తిగా అంధకారమేనన్నారు. ప్రభుత్వం దీనిని పరిగణనలోకి తీసుకొని వీలైనంత త్వరగా పరిశ్రమను నిలిపేయాలని, లేకపోతే తమ పోరాటాలను ఉద్ధృతం చేస్తామని చెప్పారు. ఈ సమస్యను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు దృష్టికి తీసుకెళ్తానని కుర్వ పల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న ధన్వాడ మాజీ సర్పంచ్ నారాయణ, నసనూర్ మాజీ సర్పంచ్ లక్ష్మన్న, తిరుపతయ్య,



రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా అధికారులకు వినతి

ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మిస్తే పది గ్రామాలపై ప్రభావం ఉంటుందని, కాలుష్యం కారణంగా పంటలు దెబ్బతింటాయని నేడు గద్వాల జిల్లా కలెక్టర్, ఎస్పీ అధికారులకు ఫ్యాక్టరీ నిర్మాణం అనుమతులు రద్దు చేయాలని కోరుతూ నేడు ఆయా గ్రామాల ప్రజలు వినతి పత్రాలు అందజేస్తున్నట్లు పెద్ద ధన్వాడ మాజీ సర్పంచ్ జయరాం రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి

**యాచారం, నవంబర్ 2 (జనం సాక్షి) :**
యాచారం మండలం నందివనపర్తి గ్రామానికి చెందిన జాపాల భూదేవి అనారోగ్యంతో మరణించడం జరిగింది..గ్రామస్తులు ద్వారా విషయం తెలుసుకున్న బి ఎన్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి అక్కడికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బి ఎన్ ఆర్ ట్రస్ట్ ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటుందని తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 10 కేసులు నమోదు

**చంపాపేట్ (జనం సాక్షి) :** చంద్రయాన్న గుట్ట డివిజన్ చౌరస్తా వద్ద బండ్లగూడ ట్రాఫిక్ పోలీసులు ఆదివారం రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. సౌత్ జోన్ ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసిపి ఆదేశం మేరకు సీఐ శ్రీను నాయక్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించగా సుమారు 10 కేసులను నమోదు చేసినట్టు ట్రాఫిక్ ఎస్సై అక్బర్ షరీఫ్, ఆర్ ఎస్ ఐ ఎన్. రాఘవేందర్ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 10 మంది ద్విచక్రవాదారులు, ఆటో డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్టు పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. ఎన్ని అవగాహన కార్యక్రమాలను నిర్వహించినా వాహనదారుల్లో మార్పు రావడం లేదన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు సిబ్బంది అబ్దుల్ రహమాన్, వెంకటయ్య, సురేందర్, సయ్యద్ హమీద్, సామ్సన్, అబ్దుల్ అజీమ్ పాషా, లక్ష్మీనారాయణ, రాజేష్, కృష్ణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు




## మంత్రి కొండ సురేఖకు శుభాకాంక్షలు తెలిపిన టీజీ కాపు జాక్

**ఎల్ బి నగర్ నవంబర్ 3 (జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్ర అడవులు పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖని వారి స్వగృహంలో కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేసి మరోసారి తెలంగాణ రాష్ట్రంలో కాపు కార్పొరేషన్ గురించి చర్చించడం జరిగింది. కాపు కార్పొరేషన్ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ స్టేట్ కాపు జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ ఎం ఏసుబాబు, ఎల్బీనగర్ నియోజకవర్గం కన్వీనర్ లయన్ డా. విజయ రంగ ఆధ్వర్యంలో మంత్రిని కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ ఆకుల వెంకటరమణమూర్తి, అడప ఉదయ భాస్కర రావు, కర్ణ మురళీకృష్ణ, ప్రభావతి సత్యనారాయణ, దుర్గారావు ఉమామహేశ్వరరావు, దంతు నాగేశ్వరావు, అల్లం నాగేశ్వరరావు, దివాకర్ రావు, రామ్మూర్తి నాయుడు, తదితర కాపు నాయకులు పాల్గొన్నారు.



## ప్రణాళికాబద్ధంగా శివారు మున్సిపాలిటీల అభివృద్ధి చేపడుతాం




**కుత్బుల్లాపూర్ నవంబర్ 3 (జనం సాక్షి) :** నియోజకవర్గంలోని శివారు మున్సిపాలిటీ లను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పరుస్తా మని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకా నంద గౌడ్ అన్నారు. ఆదివారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డులో సి ఎస్ ఆర్ నిధులతో దాదాపు కోటి రూపాయల వ్యయంతో చేపట్టిన భూగర్భ డ్రెనేజీ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. రానున్న కాలంలో శివారు మున్సిపాలిటీలతోపాటు, నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బెంబిడి బుచ్చిరెడ్డి, శంబిపూర్ కృష్ణ, మురళి యాదవ్, సింహపురి కాలనీ ప్రజలు దేవేందర్ రెడ్డి, దశరథ్ రెడ్డి, సందీప్ రెడ్డి, మనీ వర్ధన్, రవీంద్ర, సందీప్ రావు, శ్రీనివాసరావు, సత్యనారాయణ రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.


## జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ 4వ వార్షికోత్సవాలు

- పార్టీలకు అతీతంగా ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు
- ట్రస్ట్ సేవలను మరింత విస్తృతం చేస్తాం : కడ్తాల్ మాజీ జెడ్పీటిసి దశరథ నాయక్

**కడ్తాల్ నవంబర్ 03(జనంసాక్షి):**
జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి మూడు వసంతాలు పూర్తి చేసుకుని నాలుగోవ వసంతంలోకి అడుగుపెడుతున్న తరుణంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో వార్షికోత్సవ సభ నిర్వహిస్తామని ట్రస్ట్ చైర్మన్ మాజీ జెడ్పీటిసి దశరథ్ నాయక్ తెలిపారు.కడ్తాల్ మండలంలో పార్టీలకు అతీతంగా ఆపత్కర పరిస్థితులలో పేద ప్రజలందరికీ అండగా నిలబడుతూ వినూత్న కార్యక్రమాలను చేపడుతున్నారు. ప్రజా సేవలోనే కడ్తాల్ మాజీ జెడ్పీటిసి దశరథ్ నాయక్ నిరంతరం ప్రజాగొంతుకై పలువురికి ఆదర్శంగా నిలుస్తూ ప్రజల ఆశీర్వాదం పొందుతున్నారు.తన కుమారుడైన రాధాకృష్ణ పేరుమీద మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి మండల కేంద్రంలో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని చేపడుతున్నారు.నిరుపేదల అకాల మరణం చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తూ బాసటగా నిలుస్తున్నారు.తాను సంపాదించిన సంపాదనను ప్రజల కొరకే ఖర్చు చేయడానికి తన కుమారుడి జ్ఞాపకార్థంగా ఏర్పాటుచేసిన రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్టు ద్వారా చేస్తున్న సేవలను మరింత విస్తృత పరచడానికి పూనుకున్నారు.రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహిస్తున్న నాలుగోవ వార్షికోత్సవ వేడుకలకు ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకున్న రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ విఠల్

**కీసర, (జనంసాక్షి)** కార్తీక మాసం మొదటి ఆదివారం సందర్భంగా శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ విట్టల్ దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఫౌండర్, చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ వేద పండితులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి దర్శనం అనంతరం స్వామివారి శేష వస్త్రాలు తీర్థ ప్రసాదాలతో ఘనంగా ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీహరి పాల్గొన్నారు.



## కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**కొడంగల్, నవంబర్ 03(జనం సాక్షి):**
కొడంగల్ పట్టణంలోని కలాల్ వాడికి చెందిన ప్రసాద్ (43) అనే వ్యక్తి శనివారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో కుటుంబ కలహాల కారణంగా జీవితంపై విరక్తి చెంది ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.కొడంగల్ ఎస్ఐ జీవి. సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు కొడంగల్ పట్టణంలోని కలాల్ వాడికి చెందిన పార్వతమ్మకు నలుగురు సంతానం.అందులో పెద్ద కుమారుడు ప్రసాద్ (43) మొదటి భార్య లలిత అనారోగ్యంతో చనిపోయింది.వీరికి ఇద్దరు కూతుళ్లు. అయితే 11 సంవత్సరాల క్రితం సేడం తాలూకా అడికే గ్రామానికి చెందిన సురేఖను రెండో వివాహం చేసుకోగా సంవత్సరం క్రితం ఓ బాబు జన్మించాడు. కుటుంబ కలహాల నేపథ్యంలో భార్య సురేఖ తల్లి వాళ్ళ గ్రామం అడికేలో ఉంటుంది. ప్రసాద్ గత నెల 31న భార్యను చూసేందుకు అడికే కు వెళ్లి తిరిగి కొడంగల్ కు వచ్చాడు.ఈ క్రమంలో శనివారం రాత్రి జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటనపై మృతుడి అమ్మ పార్వతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**తాండూరు నవంబర్ 3(జనంసాక్షి) :**
పట్టణంలోని జేబీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత సంతాన సాఫల్యత శిబిరానికి విశేష స్పందన లభించిందని ప్రముఖ హైదరాబాద్ వైద్యులు స్వప్న చేకూరి తెలిపారు. సుమారు 30 మంది దంపతులు శిబిరానికి రావడం జరిగిందని అన్నారు. మీ అందరికీ తగిన పరీక్షలను ఉచితంగా నిర్వహించడం జరిగిందని జేబీ హాస్పిటల్ నిర్వాహకులు తెలిపారు. మరోవైపు మధ్యకాలంలో సంతాన సమస్యలతో బాధపడుతున్న వారికి నూతన పద్ధతుల ద్వారా సంతానం పొందవచ్చని డాక్టర్ స్వప్న తెలిపారు. అదేవిధంగా హాస్పిటల్లో వారానికి ఒకసారి వైద్యం చేయడానికి సిద్ధంగా ఉనట్లు నిర్వాహకులు తెలిపారు.

# అబీల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 03 (జనంసాక్షి):**
ఫరూక్ నగర్ యూత్ అబీల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షాద్‌నగర్‌లో ఆదివారం జరిగిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు వైద్య సేవలు అందించేందుకు ముందుకు వస్తున్న అబీల్ ఫౌండేషన్ ప్రత్యేక కృతజ్ఞతలు అని అన్నారు.ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. దీర్ఘకాలిక సీజనల్ వ్యాధులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యులను సంప్రదించాలన్నారు. అబీల్ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతు పేదలకు ఎప్పుడు వెన్నుదన్నుగా ఉంటుందని, ప్రజలకు సేవ చేయడం ఈ ఫౌండేషన్ యొక్క ముఖ్య ఉద్దేశం అని ఆయన తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 745 మందికి ఉచితంగా వైద్యసేవలు అందించారు.ఈ కార్యమంలో ఫ్రీ మెడికల్ క్యాంప్ నిర్వాహకులు ఫరూక్ నగర్ యువకులు ఇర్ఫాన్, ఎండీ సాధాక్ (లడ్డు), ఎండీ నవాజ్, హాఫిజ్ రహీం,హాఫిజ్ అన్వార్, అజర్, ఎండీ అశ్రఫ, ఇర్ఫాన్ ఖాన్, ఆదిల్, హాజీ, పర్వేజ్, అబాబీల్ ఫౌండేషన్ డాక్టర్లు డాక్టర్



ముజేతబా హుస్సేన్,డాక్టర్ మిర్ ఖాదర్ అలీ, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పీసీసీ మెంబెర్ బాబర్ ఖాన్,రఘు నాయక్, బసవేశ్వర్, ఇబ్రహీం,జమృద్ ఖాన్, సర్వర్ పాషా, బాలరాజ్ గౌడ్, జితేందర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, సయ్యద్ ఖదీర్ , ముబారక్ ఖాన్,కృష్ణ రెడ్డి, అలీం సఖిబ్, జాఫార్ ఖాన్,కబీర్ అహ్మద్,తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపడిపితే కఠిన శిక్షలే

**శేరిలింగంపల్లి, నవంబర్ 03 (జనం సాక్షి) :**
మద్యం సేవించి వాహనాలు నడపడం క్షేమకరం కాదని, చిన్న చిన్న ఆనందాలకు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని సైబరాబాద్ ట్రాఫిక్ విభాగం పోలీస్ అధికారులు స్పష్టం చేస్తున్నారు. వారాంతపు 'డ్రంక్ అండ్ డ్రైవ్' కార్యక్రమాన్ని నిర్వహించడంలో భాగంగా నవంబర్ ఒకటవ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి ఆదివారం ఉదయం 6 గంటల వరకు మధ్య నిషేధిత వాహనాల ఛోదన తనిఖీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మొత్తం 513 మందిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని, ఇందులో 425 మంది మద్యం సేవించి ద్విచక్ర వాహనాలను నడపగా 24 మంది ఆటోలను నడుపుతూ పట్టు పడడం జరిగిందని అధికారులు తెలిపారు. కాగా 60 మంది ఫోర్ వీలర్ వాహనాలను నడుపుతూ పోలీసులకు చిక్కగా మరో నలుగురు భారీ వాహనాల డ్రైవరు మద్యం సేవించి దొరికిపోయారు. ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే 64 మంది డ్రైవరు మోతాదు పరిమితికి మించి(200 ఎంజి/100 ఎంఎల్ నుండి 550 ఎంజి/100 ఎంఎల్ స్థాయి) బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్(బిఏసి) తో పట్టుబడడం. ఈ స్థాయిలో మద్యం సేవించిన వారు మెదడుతో శరీరానికి విచక్షణను కోల్పోతారని, డ్రైవింగ్ దాదాపుగా అదుపుతప్పినట్టే కొనసాగుతుందని వారు తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడిపిన 513



మందిని కోర్టు ముందు హాజరు పరచడం జరిగిందని, భారతీయ న్యాయ సంహిత 105 ప్రకారం వారి మద్యం సేవన స్థాయిని బట్టి పది సంవత్సరాల కారాగార శిక్ష తోపాటు జరిమానాలు సైతం విధించే అవకాశం ఉందని పోలీస్ అధికారులు తెలిపారు. ప్రతి వ్యక్తి జీవితంలో సరదాలు తప్పనిసరి అని... అయితే అవి కుటుంబ సభ్యులతో కలిసి పంచుకునేలా ఉంటే ఆ ఇంట ఆనందం వెల్లివిరుస్తుందని, లేని పక్షంలో అనుకోని ప్రమాదాలు జరిగి ఆయా కుటుంబాలలో పెనువిసాదం చోటు చేసుకునే అవకాశం లేకపోలేదని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# సమాజం నిర్మాణం కోసమే కుల గణన

- బీసీలు ఏయే రంగాల్లో వెనకబడ్డారో గుర్తించి న్యాయం చేస్తాం
- మహేశ్వరం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 03 (జనంసాక్షి):**
బీసీలను రాజకీయాలు, ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం సామాజిక, ఆర్థిక కుల గణన చేపట్టిందన్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఆదివారం తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో మాట్లాడుతు నవంబర్ 6 నుంచి చేపట్టబోయే కుల గణన సర్వేకు కాంగ్రెస్



శ్రేణులు, అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు.అన్ని రంగాల్లో సమాన హక్కులు కల్పించేందుకు ఈ సర్వే ఉపయోగప డుతుందని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. తెలిపారు. వెనుకబడిన కులాల వారు ఏ స్థితిగతుల్లో ఉన్నారు ఎస్సీ ఎస్టీలనూ ఆర్థిక, సామాజిక రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు కుల గణన సర్వే ఉపయోగపడుతుందని లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా కాంగ్రెస్ నాయకత్వం సమసమాజ నిర్మాణం కోసం పని చేస్తుందని కేఎల్ఆర్ గుర్తు చేశారు. విపక్షాలు ప్రజల్లో అపోహాలు సృష్టించేందుకు కుట్ర చేస్తున్నాయని కెఎల్ఆర్ మండిపడ్డారు.

## చిన్నమంగళారం గోపులారం మధ్య బ్రిడ్జి పనులు పునః ప్రారంభం

**మొయినాబాద్, (జనం సాక్షి) :**
చిన్నమంగళారం గోపులారం మధ్య బ్రిడ్జి పనులు పునః ప్రారంభించి నందుకు అందుకు సహకరించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే కాలే యాదయ్యకి, చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ కి సంబంధిత కాంగ్రెస్ మంత్రికి, ప్రభుత్వ అధికారులకు మరియు కాంట్రాక్టర్‌కి ధన్యవాదాలు తెలిపిన చిన్నమంగళారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు, గ్రామ ప్రజలు.బ్రిడ్జి నిర్మాణం తొందరగా పూర్తిచేసి గ్రామస్థులకు అందుబాటులోకి తేవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బాలమణి రాములు, వాసుదేవులు, మాజీ ఎంపీటీసీ విజయ యాదయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆంజనేయులు గౌడ్, సీనియర్ నాయకులు నియాజుద్దీన్, గ్రామ పెద్దలు మోహన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ గౌడ్, వెంకటేష్, నరేష్, గోపాల్, నర్సింహులు, రాజు, శివ శంకర్, మల్లేష్, మల్లేష్, రమేష్, నవీన్ గౌడ్, కృష్ణ, నర్సింహులు, నాగేష్, భూషణం గ్రామ యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అసమానతల్లేని సమాజ నిర్మాణం జరగాలి

**డివైఎఫ్ఐ నాయకులు**
**కుత్బుల్లాపూర్ నవంబర్ 3 (జనం సాక్షి)**
అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని డివైఎఫ్ఐ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు ఆది నాగరాజు, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పసుల అంజయ్యలు అభిప్రాయపడ్డారు. ఆదివారం డివైఎఫ్ఐ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని షాపూర్ నగర్ లోని కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1980 నవంబర్ 1న లూథియానాలో డివైఎఫ్ఐ ఆవిర్భవించిందన్నారు. మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వము అనే నినాదంతో ఆ రోజు నుండి ఈరోజు వరకు దేశంలో డివైఎఫ్ఐ చురుకుగా పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా ఉగ్రవాదానికి, మతోన్మాదానికి, వేర్పాటు వాదానికి వ్యతిరేకంగా తాము ప్రాణ త్యాగాలు చేయడం జరిగిందన్నారు. దేశ సమైక్యత సమగ్రతలను కాపాడాలని విద్య వైద్యం ప్రభుత్వం ఆధీనంలోఉండాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్ శ్రీనివాస్, డి కరుణాకర్, భాష, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.



జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
04 నవంబర్ 2024
తెలంగాణ

# సంకల్పం మంచిదైతే సమాజ తోడ్పాటు ఉంటుంది..

- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- సంస్థ మరిన్ని ప్రజా సేవలు చేయాలి : ఎమ్మెల్యే కూనంనేని
- అట్టహాసంగా కాశయ్య, ఎస్వి నారాయణ విగ్రహాల ఆవిష్కరణ



**ఖమ్మం రూరల్, నవంబర్ 03 (జనంసాక్షి):** సంకల్పం మంచిదైతే సమాజతోడ్పాటు ఎల్లప్పుడూ ఉంటుందని, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ఖమ్మంరూరల్మండలం పోలెపల్లి పంచాయతీపరిధిలోని గురుదక్షి ణఫౌండేషన్లో ఆ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెరుకూరి కాశయ్య, ఎస్వి నారాయణ విగ్రహాలను మంత్రి తుమ్మల, వ్యవస్థాపకులు దుగ్గినేని సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి తుమ్మల మాట్లాడారు... గురుదక్షి ణఫౌండేషన్ వారు తీసుకున్న సంకల్పం మంచిది కాబట్టే అన్ని పక్షాల నుంచి సహాయ సహకరాలు అందుతున్నాయన్నారు. ప్రజలకు ఎన్నో మంచి కార్యక్రమాలను చేస్తున్న సంస్థకు తమలాంటి వారు సహాయం చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. సంస్థను మరింత ముందుకు తీసుకువెళ్లడంలో తమ నుండి పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. సంస్థ యొక్క భూముల హద్దులను ఏర్పాటు చేసి ఆక్రమణకు గురికాకుండా చూడాలని కలెక్టర్ ముజమ్మిల్ఖాన్కు సూచించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో మరిన్ని సేవ కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ప్రజల కష్టా, సుఖలలో పాలు పంచుకుంటున్న ఇటువంటి సంస్థలకు తోడ్పాటును అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, ప్రజలపై ఉందన్నారు. కాశయ్య, ఎస్ వి నారాయణ సేవలు వెలకట్టలేనవని కొనియాడారు. అనంతరం ఎస్వి నారాయణ కుమారుడు డాక్టర్ జతిన్ రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుల పువ్వాళ దుర్గా ప్రసాద్, నాయకులు కృష్ణ ప్రసాద్, ఖమ్మం మేమర్ నీరజ, గురుదక్షిణ ఫౌండేషన్ చైర్మన్ చావా సత్యనారాయణ, సెక్రటరీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం..

- రైతుబంధు లేక రైతులు ఇక్కట్లు..
- స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రం మొత్తం గులాబీ జెండా కైవసం..
- మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా..



**దమ్మపేట నవంబర్ 3 (జనంసాక్షి):** దమ్మపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అధ్యక్షతన కార్యకర్తల సమక్షంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మెచ్చా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అనే బూటకపు మాటలు చెప్పి ప్రభుత్వం ఏర్పాటు చేసి 300 రోజులు కావస్తున్న ఇంతవరకు హామీలు అమలుపరచలేదని విద్యా జ్యోతి పథకం కింద ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు ఇచ్చిన హామీలను మరిచారని, ధాన్యం కొనే పరిస్థితి లేక రైతులు కష్టాలు పడుతున్న ప్రభుత్వానికి కనపడటం లేదని, కాంగ్రెస్ లోని వర్గపోరుతో ప్రభుత్వం సతమతమవు తుంటే ప్రజలను పట్టించుకునే వాళ్ళ కష్టాలు తెలుసుకునే ఖాళీ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని స్థానిక సంస్థల ఎన్నికల్లో వాళ్ళ కష్టాలు తీర్చడానికి రాష్ట్రం మొత్తం గులాబీమయం అవుతుందని జమిలి ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెబుతారని కెసిఆర్ విస్తరింపజేసిన పామాయిల్ సాగును కాంగ్రెస్ విస్తరింప చేసిందని భ్రమలో ఉన్నారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి 32,820 ఎకరాల్లో మాత్రమే పామాయిల్ సాగులో ఉందని కెసిఆర్ ప్రభుత్వం ఏర్పాటు చేశాక 1,94,180 ఎకరాల్లో విస్తరింప చేశారని కెసిఆర్ ముందుచూపు తో రైతుల కష్టాలు తీర్చడానికై పామాయిల్ సాగును విస్తరింప చేశారని కరోనా సమయంలో రైతులకు రైతుబంధు ఇచ్చి ఆదుకున్న ఘనత కేసిఆర్ కు దక్కుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతుబంధు ఊసే లేదని రాష్ట్రంలో 30% రైతులకు రుణమాఫీ కాలేదని దొంగ హామీలతో ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఈ ప్రభుత్వం ఎన్నో రోజులు నిలవదని ప్రజలు ఇప్పటికే గ్రహించారని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు గుణపాటం నేర్పుతారని కేటీఆర్ పాదయాత్ర తో బిఆర్ఎస్ పార్టీ మరింత బలంగా పుంజుకుం టుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, మండల కార్యదర్శి దొడ్డ రమేష్, నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం,ధార యుగంధర్, గాజుబోయిన ఏసు,మాజీ కో ఆప్షన్ ఎంపీటీసీ బుడే, మహేష్,యువ నాయకులు మద్దెల పుల్లారావు, అబ్దుల్ జిన్నా,మడిపల్లి పోలయ్య, కొండ్రముచ్చు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో సంపదతో పాటు పేదరికం పెరుగుదల








**ఖమ్మం టౌన్, (జనంసాక్షి ) :** దేశంలో సంపదతో పాటు పేదరికం పెరుగుతోందని సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. మోడీ ప్రభుత్వ హయాంలో దేశంలోని సంపద కొద్ది మంది చేతుల్లోనే కేంద్రీకృతం అవుతుందని అన్నారు. మానవాభివృద్ధి సూచీలో భారతదేశం స్థానం నానాటికి పడిపోతుందని తెలిపారు. స్థానిక మంచికంటి మీటింగ్ హాలులో ఆదివారం ఏర్పాటుచేసిన సీపీఐ (ఎం) ఖమ్మం టూ టౌన్ కమిటీ 8వ మహాసభల్లో నున్నా ముఖ్యోపన్యాసం చేశారు. అమెరికా సామ్రాజ్యవాద కుట్రపూరిత చర్యలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సోషలిస్ట్ దేశంగా ఉన్న క్యూబా పై ఆంక్షలు ఎత్తివేయాలని ఐక్యరాజ్యసమితి సూచిస్తున్నా అమెరికా పెడచెవిన పెడుతోందన్నారు. అమెరికా ప్రయోజనం కోసం చైనా వ్యతిరేక వైఖరిని మోడీ ప్రభుత్వం అనుసరిస్తోందన్నారు. అమెరికా డాలర్ కు దీటుగా బ్రిక్స్ దేశాల కూటమి ప్రత్యేక కరెన్సీని రూపొందిస్తున్నట్లు చెప్పారు. సామ్రాజ్యవాద వ్యతిరేక కూటములు ఏకమవుతుండడం శుభపరిణామంగా పేర్కొన్నారు. మోడీ చెబుతున్నట్టుగా అభివృద్ధి రేటు బాగా ఉంటే మానవాభివృద్ధి ఎందుకు జరగట్లేదని ప్రశ్నించారు. మోడీకి ముందు ఆకలి సూచీలో ప్రపంచంలోనే 127 దేశాల్లో 55 స్థానాల్లో ఉన్న దేశం ఇప్పుడు 105వ స్థానానికి ఎందుకు పడిపోయిందని నిలదీశారు. భారతదేశంలో సంపదతో పాటు పేదరికం కూడా పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సంపదనంతా ప్రధాని నరేంద్ర మోడీ కొద్ది మంది చేతుల్లో పెడుతున్నారని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని లేకుండా చేసి, రాజ్యాంగ హక్కులను హరించి మనవాదమును ముందుకు తీసుకొచ్చే మోడీ ప్రభుత్వ చర్యలను ఖండించాలని పిలుపునిచ్చారు. మైనారిటీలను లక్ష్యంగా చేసుకొని వారికి వ్యతిరేక చట్టాలను రూపొందిస్తున్నారని, మెజారిటీ హిందువులకు మైనారిటీలకు మధ్య ఘర్షణలు సృష్టిస్తున్నారని తెలిపారు. దేశంలో మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా లౌకిక శక్తులు బలపడుతున్నాయని చెప్పారు. మొన్నటి పార్లమెంటు ఎన్నికల్లో 400 సీట్లు సాధిస్తాం అన్న బిజెపి, గతంలో ఉన్న 303 ఎంపీ స్థానాలను కూడా కోల్పోయి 246 సీట్లకు పరిమితమైన విషయాన్ని గుర్తు చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ విధానాల వల్ల రాష్ట్రంలో బిజెపి బలపడుతోందని తెలిపారు. ఇచ్చిన హామీలను నిలుపుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమవుతోందని చెప్పారు. అవకాశం ఉంటే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోసి బిజెపి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మినహా మరే పథకం సక్రమంగా అమలు కావడం లేదని చెప్పారు. ఇంటిలిజెన్స్ రిపోర్టుల్లో సైతం కాంగ్రెస్ పై మొన్నటి వరకు అసంతృప్తిగా ఉన్న ప్రజానీకం వ్యతిరేకంగా మారుతోందని తెలిపారు. ఆరు గ్యారెంటీలలో ఆసరా పింఛన్లు, ఆడపడుచులకు రూ.2,500 భృతి, రైతు భరోసా, రైతు రుణమాఫీ తదితర పథకాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరీతో వ్యవహరిస్తుందని చెప్పారు. బీఆర్ఎస్ అణచివేత ధోరణితో అధికారాన్ని కోల్పోయిందని, హామీల అమలులో కాంగ్రెస్ నిర్లక్ష్యం వహిస్తే బీఆర్ఎస్ కు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. హామీల అమలులో నిర్లక్ష్యంపై పోరాటాలే శరణ్యమని ప్రజానీకం భావిస్తున్న తరుణంలో కమ్యూనిస్టు పార్టీలు మరింత కీలకంగా వ్యవహరించాలని సూచించారు. గెలిచే పార్టీకే ఓటు వేసే సంప్రదాయం మొదలైందని, డబ్బులకు ఓట్లు అమ్ముకునే పరిస్థితి కమ్యూనిస్టులకు ఉండవద్దని హితవు పలికారు. ప్రజాస్వామ్య యుతంగా నడుస్తున్న పార్టీ సీపీఐ (ఎం) అని పునరుద్ఘాటించారు. 'విజన్ 2020, వై నాట్ 175, సారు 'కారు' 16 ' అంటూ విర్రవీగిన పార్టీలు ఇప్పుడు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. మన దేశంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలనే శ్రీలంకలో అక్కడ అధికార పార్టీ అనుసరించిన ఫలితంగానే ఆ దేశస్తులు కమ్యూనిస్టు పార్టీకి పట్టం కట్టినట్లు వివరించారు. దోపిడీని కూలదోసి సమ సమాజ స్థాపనే కమ్యూనిస్టుల లక్ష్యమన్నారు. మచ్చా సూర్యం అధ్యక్షతన జరిగిన పార్టీ టూ టౌన్ కమిటీ మహాసభల్లో కార్యదర్శి బోడపట్ల సుదర్శన్ నివేదిక సమర్పించారు. తిరిగి పార్టీ టూ కార్యదర్శి గా బోడపట్ల సుదర్శన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఈ కార్యక్రమంలో ఐలూ రాష్ట్ర కార్యదర్శి కొల్లి సత్యనారాయణ, సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్ర శ్రీకాంత్, వై. విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, ట్రస్ట్ మేనేజర్ వై శ్రీనివాసరావు, జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, జబ్బర్ ,నవీన్ రెడ్డి, ఝాన్సీ, తిరుపతిరావు , మెరుగు సత్యనారాయణ, మనోహర్, ప్రకాష్ , త్రీ టౌన్ సెక్రటరీ బి శ్రీనువాసురావు, అర్బన్ సెక్రటరీ ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయాలుగా లో లెవెల్ కాజ్ వేలు



**నాంపల్లి, నవంబర్ 3 (జనంసాక్షి ):** మండల పరిధిలోని రహదారులపై నిర్మించబడిన లోలెవెల్ బ్రిడ్జిలతో వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. వర్షాకాలంలో లో లెవెల్ బ్రిడ్జిపై నీరు నిలవడంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. గట్ల మల్లేపల్లి పాఠశాల ముందు రెండు నెలల నుంచి నీరు నిలవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. రేవల్లి, చిట్లం పహాడ్, చిన్న మాదారం గానుగుపల్లి గ్రామాల్లో రోడ్లపై నిలిచిన నీటితో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. లో లెవెల్ బ్రిడ్జిపై ప్రయాణించేటప్పుడు వాహనాలు ఎక్కడ జారిపడి ప్రమాదాల బారిన పడుతామేమోనని భయపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే లో లెవెల్ బ్రిడ్జిపై నిలిచిన నీటిని తొలగించి ప్రమాదాల బారిన పడకుండా చూడాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.





## కురిసిన వర్షం తడిసిన ధాన్యం

**గుర్రంపోడు మండలం నవంబర్ 3 (జనంసాక్షి):** గుర్రంపోడు మండల వ్యాప్తంగా శనివారం అర్ధరాత్రి కురిసిన వర్షంతో రైతులు ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో తూకానికి తీసుకువచ్చిన ధాన్యం తడిసిపోయింది. ఆరబోసిన ధాన్యం తేమశాతం వచ్చి మరో నాలుగు ఐదు రోజుల్లో తూకానికి వెళదాం అనుకున్న తరుణంలో కురిసిన వర్షానికి ధాన్యం తడిసిపోయి రైతులను ఆవేదనకు గురిచేసింది. గుర్రంపోడు మండలంలో శనివారం ఎండగా ఉండి అర్ధరాత్రి ఒక్కసారిగా వర్షం కురిసింది. దీంతో అమ్మకానికి తీసుకువచ్చిన ధాన్యం తడిసిపోయింది. గుర్రంపోడు చామ్ లేడు, గ్రామాలలో వరి ధాన్యం వర్షానికి పూర్తిగా తడిసిపోయింది. ధాన్యాన్ని తడవకుండా కవర్లు కప్పడానికి అర్ధరాత్రి రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్పాలిన్లు లేక రైతులు కిరాయికి తీసుకువచ్చి ధాన్యాన్ని కాపాడుకుంటున్నారు. పూర్తిగా ఆరిన ధాన్యం తడవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తడిసిన ధాన్యాన్ని తేమశాతానికి ముడి పెట్టకుండా కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

## సూర్యాపేట ఫెర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా యోగి. రాము ఎంపిక పట్ల హర్షం..

తుంగతుర్తి నవంబర్ 3 (జనం సాక్షి)
సూర్యాపేట ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా మొరిశెట్టి యోగి, శ్రీకా కోలపు రాము ఏకగ్రీవంగా ఎన్నిక పట్ల తుంగతుర్తి డివిజన్ ఫెర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పూసపల్లి యాదగిరి, సోమ వెంకన్నలు ఒక ప్రకటనలో వర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు వారు విలేకరుల తో మాట్లాడుతూ గౌరవ అధ్యక్షులు ఉప్పుల ఆనంద్. పోతు భాస్కర్ తో పాటు గౌరవ సలహాదారులుగా మిర్యాల రామ్మూర్తి. పబ్బా ప్రకాష్ రావు. చలపతిరావు. శ్రవణ్ రావు. ఉపాధ్యక్షులుగా ఉప్పుల ప్రవీణ్. రుక్మా ధర్ రావు. ప్రభాకర్ రెడ్డి నారాయణరావు ఆర్గనైజింగ్ సెక్రటరీగా. ఉప్పుల రవి. నాగరాజు. సహాయ కార్యదర్శిగా బద్దం వెంకటరెడ్డి. సంయుక్త కార్యదర్శిగా శ్రీరంగం కృష్ణమూర్తి కృష్ణారావు లు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు ఈ సమావేశంలో డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# కుటుంబ సర్వే వివరాలు సమగ్రంగా నమోదు చేయాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతు రావు



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో నవంబర్ 3 (జనంసాక్షి) :** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు సమగ్రంగా నమోదు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు రావు అన్నారు. ఇంటింటా సమగ్ర సర్వేఈ నెల 6న ప్రారంభమై 15 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 2,47,354 ఇళ్లు ఉండగా 1938 మంది ఎన్యూమరేటర్ల నియామకం చేసి పీఎస్ల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లతో సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సర్వే పూర్తయిన ప్రతీ ఇంటికి స్టిక్కర్ వెయ్యాలన్నారు. ప్రధాన, ఉప ప్రశ్నలతో కలిపి మొత్తంగా 75 అంశాలపై వివరాలు సేకరించి ఏ రోజుకారోజు మండల స్థాయిలో వివరాలను ఆన్లైన్ చేయనుండడంతో ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందుతున్న వారు, ఇంకా మిగిలిన అర్హుల వివరాలు లెక్క తేలుతుందన్నారు. ప్రభుత్వ పరంగా చేపట్టే కార్యక్రమాలకు ఈ సర్వే కీలకంగా మారనుందన్నారు.

**పదేళ్ళ తర్వాత ఇంటింటికి..**

2011లో జన గణన జరిగింది. 2014 లో సమగ్ర కుటుంబ సర్వే జరిగినది మళ్లీ 10 ఏళ్లకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటి సర్వే చేయిస్తోంది. జిల్లాలో ఇళ్లలను 6, 7,8 వ తేదీల్లో గుర్తిస్తారు. ఆతర్వాత 9 వ తేదీ నుంచి ఎన్యూమరేటర్లు క్షేత్ర స్థాయికి వెళ్లి సర్వే మొదలుపెడతారు. జన గణన సమయాన చేసినట్లుగా 150 ఇళ్లను ఒక ఎన్యూమరేషన్ బ్లాక్(ఈబీ)గా తీసుకుంటున్నాం. ఒక్కొక్కరు రోజుకు పది ఇళ్ల చొప్పున పదిహేను రోజుల్లో 150 ఇళ్ల సర్వే పూర్తి చేయాలి. పాత జనాభా లెక్కల ప్రకారమే ఈబీలను పరిగణనలోకి తీసుకున్నాం. అయితే, జనాభా పెరిగినందున ఎన్యూమరేషన్ బ్లాక్లోనే 250 ఇళ్లు ఉంటే మొదటి 150 ఇళ్లకు ఒకరు, మిగతా 100 ఇళ్లకు ఇంకో ఎన్యూమరేటర్ను నియమించి దీనిని 100/ఏ, 100/బీగా గుర్తిస్తామన్నారు.

**కుటుంబానికి అరగంట..**

సర్వేపై ఇటీవల పైలట్ ప్రాజెక్టు నిర్వహించాం. ప్రశ్నావళిలో 75 ప్రశ్నలు ఉండడంతో ఒక్కో ఇంట్లో సేకరించడానికి అర గంట పట్టింది. అందుకే రోజుకు పది ఇళ్ల చొప్పున 15 రోజుల్లో ఎన్యూమరేటర్ సర్వే పూర్తిచేయాలి. సర్వే చేసిన ప్రతీ ఇంటికి స్టిక్కర్ వేస్తారు. అలాగే, ఎన్యూమరేటర్లకు స్టేషనరీతో కూడిన బ్యాగ్ ఇస్తున్నామన్నారు.

**ప్రాథమిక పాఠశాలల టీచర్లతో..**

సర్వేకు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల1249 మందిని తీసుకున్నామని మొత్తంగా ఎన్యూ మరేటర్లలో వీరు 50 శాతం ఉంటారు. ఒక పూట పాఠశాలకు వెళ్లి మధ్యాహ్న భోజనం అనంతరం సర్వేలో పాల్గొనాలి. అలాగే, అంగన్వాడీ టీచర్లు , సీఆర్పీలు, వీఓఏలు, పంచాయతీ కార్యదర్శులు ఇతర శాఖల సిబ్బంది ఉంటారు. వీరంతా రెగ్యులర్ ఉద్యోగులనే తీసుకున్నామన్నారు. 2011 జన గణన ప్రకారం జిల్లాలో 1746 ఎన్యూమరేషన్ బ్లాక్లు ఉన్నాయి. ప్రస్తుత జనాభా ప్రకారం 1800 బ్లాక్లు వచ్చాయి.

**అభివృద్ధికి ఈ లెక్కలే ఆధారం**

ప్రస్తుతం చేస్తున్న సర్వే కేవలం జనాభా లెక్కల కోసమే కాదు. ఎవరు ఎక్కడ ఉన్నారు.. ఎక్కడ వెనుకబడిపోయారు అనేది తేలితే ఎక్కడ అభివృద్ధి చేయాలనేది ప్రభుత్వానికి స్పష్టత వస్తుందని చెప్పారు. అభివృద్ధి పనులే కాక పథకాల అమలు ఈ లెక్కలతో సాధ్యమవుతుంది. ఈ సర్వే సమాచార సేకరణ మాత్రమే తప్ప పథకాలేవీ రద్దు కావని ప్రజలు గుర్తించాలి. చాలామందికి సరైన ఆధారాలు లేక ప్రభుత్వ పథకాలు పొందలేకపోతున్నారు. ఇప్పుడు సర్వేతో ఇది సులభమవుతుంది. సర్వే చేసే ప్రాంతాల్లో ఒక రోజు ముందుగానే సమాచారం ఇచ్చి ప్రజలు అన్ని పత్రాలు అందుబాటులో ఉంచుకునేలా అవగాహన కల్పిస్తాం. తద్వారా నిర్దేశిత సమయంలో సర్వే పూర్తవుతుందన్నారు.

**రోజుకారోజు ఆన్లైన్**

సర్వే విరాలను ఏ రోజుకారోజు మండలాల వారీగా ప్రణాళిక అధికారుల పర్యవేక్షణలో పది మంది ఆపరేటర్లతో ఆన్లైన్ చేయిస్తాం. మొత్తంగా 20రోజుల్లో డేటా ఎంట్రీ పూర్తవుతుందని ఆ తర్వాత సమగ్ర వివరాలను ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. ఈ సర్వే ద్వారా జిల్లాలో ఇళ్లు, జనాభా ఇతర వివరాలు అన్నీ స్పష్టంగా తెలిసిపోతాయన్నారు.

**పదిమందికి ఒక సూపర్వైజర్**

పది మంది ఎన్యూమరేటర్లకు ఒక సూపర్వైజర్ చొప్పున 194 మందిని కేటాయించామని జిల్లా లోని 17 మండలాలకు ప్రతి మండలానికి ఎంపీడీఓ ని నోడల్ అధికారిగా, ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించామని జిల్లాలోని 6 మున్సిపాలిటీ లకు మున్సిపల్ కమిషనర్ లను నోడల్ అధికారి గా నియమించడం జరిగిందన్నారు.




## కాలువలను చెరువులను పరిశీలించిన కలెక్టర్

**భువనగిరి కలెక్టరేట్ ,నవంబర్ 3 (జనంసాక్షి)** వలిగొండ మండలం లోని నాగారం సమీపంలో ని అసిఫ్ నగర్ కాలువ కాత్వ నుంచి రామన్న పేటలోని తుమ్మలగూడెం చెరువు దగ్గర గల కాల్వ ను , తుమ్మలగూడెం చెరువు యొక్క అలుగును, తూమును యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు పరిశీలించారు. అనంతరం వలిగొండ నాగారం మధ్యలో గల మూసి వంతెన కాల్వ ను అయన పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు అదిరిపోయే ఆఫర్..

### బస్ ఆన్ కాంట్రాక్ట్ చార్జీల తగ్గింపు



**దేవరకొండ, నవంబర్ 03 (జనం సాక్షి)** అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ బస్సు చార్జీలను తగ్గించినట్టు దేవరకొండ డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. పల్లె వెలుగు కిలోమీటర్లకు 11 రూ,,ఎక్స్ ప్రెస్ 7 రూ, డీలక్స్ 8 రూ, సూపర్ లగ్జరీ 6రూ మేర తగ్గించినట్లు పేర్కొన్నారు. శబరిమలకు, శుభ ముహూర్తాలకు అద్దెకు ఆర్టీసీ బస్సులను తీసుకొని క్షేమంగా గమ్యాలకు చేరుకోవాలని సూచించారు. అదేవిధంగా కార్తీకమాసంలో ప్రతి సోమ వారం ఒకేరోజు పంచారామ దర్శనాల కొరకు ప్రతి ఆదివారం రాత్రి దేవరకొండ డిపో నుంచి ఏర్పాటుచేసిన ప్రత్యేక డీలక్స్ బస్సులు సద్వినియోగం చేసుకోవాలని భక్తులను కోరారు. అదేవిధంగా కార్తీక పౌర్ణమి సందర్భంగా అరుణాచల గిరిప్రదక్షిణ కొరకు నవంబర్ 13 నాడు సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరి, 14తేదిన కాణిపాక దర్శనం మరియు వేలూరు గోల్డెన్ టెంపుల్ దర్శించుకుని,15వతేదిన అరుణాచల గిరిప్రదక్షిణ దర్శనం పూర్తి చేసుకుని 16న ఉదయం దేవరకొండ డిపో కు చేరుకుంటుం దని తెలిపారు. టికెట్టు ఛార్జి, మరిన్ని వివరాలకు 7382833031, 9666599890, 8790155040, 9848847419, 99597 87725 లను సంప్రదించగలరు.

# బీఎస్ఈ టాప్ 10 సంస్థల్లో ఆరింటికి లాభాలు!




**ముంబై, నవంబర్ 3 (జనంసాక్షి) :** గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈలోని టాప్-10 సంస్థల్లో ఆరు సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,07,366.05 కోట్లు పెరిగింది. వీటిలో భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), ఐసీఐసీఐ బ్యాంకు భారీగా లబ్ధి పొందాయి. సంవత్ 2081 ప్రారంభం సందర్భంగా శుక్రవారం బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో మూరత్ ట్రేడింగ్ నిర్వహించాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 321.83 పాయింట్ల లబ్ధి పొందింది. మూరత్ ట్రేడింగ్ లో రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంకు, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), ఐటీసీ, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) లాభ పడ్డాయి. టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, ఇన్ఫోసిస్ నష్టాలతో ముగిశాయి.

భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.36,100.09 కోట్లు పెరిగి రూ.7,32,755.93 కోట్లకు చేరుకున్నది. ఐసీఐసీఐ బ్యాంకు ఎం- క్యాప్ రూ.25,775.58 కోట్లు పుంజుకుని రూ.9,10,686.85 కోట్లకు చేరింది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.16,887.74 కోట్లు వృద్ధి చెంది రూ.5,88,509.41 కోట్లకు చేరుకుంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎం-క్యాప్ రూ.15,393.45 కోట్ల వృద్ధితో రూ.18,12,120.05 కోట్ల వద్ద స్థిర పడింది. ఐటీసీ ఎం-క్యాప్ రూ.10,671.63 కోట్లు పెరిగి రూ.6,13,662.96 కోట్ల వద్ద ముగిసింది. హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) ఎం-క్యాప్ రూ.2,537.56 కోట్లు పుంజుకుని రూ.5,96,408.50 కోట్ల వద్ద నిలిచింది.

ఇన్ఫోసిస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.38,054.43 కోట్ల నష్టంతో రూ.7,31,442.18 కోట్ల వద్ద స్థిర పడింది. భారతీ ఎయిర్ టెల్ ఎం-క్యాప్ రూ.27,299.54 కోట్ల పతనంతో రూ.9,20,299.35 కోట్లకు చేరుకున్నది. టీసీఎస్ ఎం-క్యాప్ రూ.26,231.13 కోట్లు నష్టంతో రూ.14,41,952.60 కోట్ల వద్ద ముగిసింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఎం-క్యాప్ రూ.3,662.78 కోట్లు నష్టపోయి రూ.13,20,076.65 కోట్లకు చేరుకున్నది. గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ-30లోని టాప్-10 సంస్థల్లో రిలయన్స్ మొదటి స్థానంలో కొనసాగుతున్నది. తర్వాతి స్థానాల్లో టీసీఎస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు, భారతీ ఎయిర్ టెల్, ఐసీఐసీఐ బ్యాంకు, భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ), ఇన్ఫోసిస్, ఐటీసీ, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్), ఎల్ఐసీ నిలిచాయి.

## విపణి

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 512 | ₹ 61 |
| వరంగల్ | ₹ 512 | ₹61 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | ₹75,110 (24 క్యారెట్లు) | ₹ 68,850 (22 క్యారెట్లు) |
| చెన్నై | ₹68,850 (22 క్యారెట్లు) | ₹75,110 (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹97,500

# రెండు రోజుల్లో రూ.1000 పెరిగిన స్టాక్




**ముంబై, అక్టోబర్ 3 (జనంసాక్షి) :** నవంబర్ నెల ప్రారంభమైన తర్వాత ఇన్వెస్టర్లు తమ కొత్త ట్రేడింగ్ ప్లాన్ సిద్ధం చేసుకుంటున్నారు. ప్రస్తుతం దేశీయ స్టాక్ మార్కెట్లలో చాలా మంది తమ డబ్బును వెనక్కి తీసుకుంటున్న వేళ భారీగా అమ్మకాల ఒత్తిడి కనిపిస్తోంది. దిగ్గజ ఇన్వెస్టర్లు సైతం తమ డబ్బును చైనా మార్కెట్లో ఇన్వెస్ట్ చేసేందుకు తరలిస్తున్నప్పటికీ కొన్ని కంపెనీల షేర్ల వెనుక మాత్రం కొనుగోలుదారులు వెర్రిగా పరిగెడుతూనే ఉన్నారు.

ఇటీవల కంపెనీ తన రెండవ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. దీంతో కంపెనీ షేర్లలో మెగా ర్యాలీ కొనసాగుతోంది. ఈ క్రమంలో గురువారం, శుక్రవారం ట్రేడింగ్ సెషన్లలో ఏకంగా 14 శాతం చొప్పున రెండు రోజులు పెరగటంతో స్టాక్ ధర ఏకంగా రూ.1000కి పైగా పెరుగుదలను నమోదు చేసింది. దీంతో ప్రస్తుతం ప్రుడెంట్ కంపెనీ షేర్ల ధర ఒక్కోటి రూ.3578 స్థాయికి చేరుకుంది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో కంపెనీ ఆదాయం రూ.286.10 కోట్లుగా నమోదైంది. ఈ క్రమంలో ఆదాయం వార్షిక ప్రాతిపదికన 50 శాతానికి పైగా పెరుగుదలను చూసింది. అలాగే రెండవ త్రైమాసికంలో నికర లాభం రూ.68.70 కోట్లుగా ఉంది. ఇది వార్షిక ప్రాతిపదికన 59 శాతం పెరుగుదలను చూసింది. ఈ అద్భుతమైన ఆర్థిక పనితీరుతో కంపెనీ షేర్లు రెండు రోజుల మెగా ర్యాలీతో దాదాపు 37 శాతం పెరుగుదలను చూశాయి. అక్టోబర్ 31న కంపెనీ షేర్లు రూ.2,714.35 వద్ద ఉన్నాయి. శుక్రవారం కంపెనీ షేర్లు రికార్డు స్థాయిలో రూ.3,741.15కి చేరాయి. దీంతో మార్కెట్ క్యాప్ రూ.14,813.86 కోట్లకు చేరింది.

కంపెనీ షేర్ల గత పనితీరును పరిశీలిస్తే.. గడచిన ఆరు నెలల కాలంలో 130 శాతానికి పైగా రాబడిని అందించింది. అలాగే 2024లో ఇప్పటి వరకు స్టాక్ 200 శాతం పెరుగుదలను చూసింది. ఇక దీర్ఘకాలంలో స్టాక్ పనితీరును గమనిస్తే రెండేళ్ల కాలంలో 413 శాతం పెరుగుదలను చూసింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం కంపెనీలో ప్రమోటర్ల వాటా 55.72 శాతంగా ఉండగా మిగిలిన వాటా 44.28 శాతాన్ని సాధారణ ప్రజల వద్ద పెట్టుబడిగా ఉంది. జూన్ త్రైమాసికంతో పోలిస్తే సెప్టెంబర్ త్రైమాసికంలో ప్రమోటర్ల వాటా తగ్గుదలను చూసింది.

# బంగ్లాదేశ్ ప్రభుత్వానికి 'ఆదానీ' షాక్

- ఏడో తేదీ లోపు బకాయిలు చెల్లించకుంటే విద్యుత్ సప్లయ్ నిలిపేస్తామని హెచ్చరిక



**న్యూఢిల్లీ, నవంబర్ 3 (జనంసాక్షి) :** పొరుగు దేశం బంగ్లాదేశ్‌కు అదానీ పవర్ గట్టి షాక్ ఇచ్చింది. బకాయిలు చెల్లించక పోవడంతో బంగ్లాదేశ్‌కు విద్యుత్ సరఫరా తగ్గించిన అదానీ పవర్.. బకాయిల చెల్లింపునకు గడువు పెట్టింది. ఈ నెల ఏడో తేదీ లోగా బకాయిలు చెల్లించకుంటే విద్యుత్ సరఫరా నిలిపేస్తామని అల్టిమేటం జారీ చేసింది. ప్రస్తుతం అదానీ పవర్ సంస్థకు బంగ్లాదేశ్ ప్రభుత్వం రూ.7,200 కోట్లు (850 మిలియన్ డాలర్లు) బకాయి ఉంది. ఈ బకాయి చెల్లింపు విషయమై బంగ్లాదేశ్ ప్రభుత్వ ఆధీనంలోని బంగ్లాదేశ్ పవర్ డెవలప్ మెంట్ బోర్డుకు, అదానీ పవర్‌కు మధ్య ఏమైనా సెటిల్మెంట్ జరిగిందా? అన్న విషయమై క్లారిటీ మిస్ అయ్యింది.

బకాయిలు చెల్లించడంతోపాటు సెక్యూరిటీ ఆఫ్ పేమెంట్ కోసం సుమారు రూ.1500 కోట్ల (170 మిలియన్ డాలర్లు)కు అక్టోబర్ 31 లోగా లెటర్ ఆఫ్ క్రెడిట్ అందజేయాలని బంగ్లాదేశ్ పవర్ డెవలప్ మెంట్ బోర్డుకు అదానీ పవర్ డెడ్ లైన్ పెట్టింది. కృషి బ్యాంకు ద్వారా లెటర్ ఆఫ్ క్రెడిట్ జారీ చేసేందుకు చర్యలు చేపట్టింది. కానీ ఇది పవర్ పర్చేజ్ అగ్రిమెంట్ లో భాగం కాదని బీపీడీబీ వర్గాలు తెలిపాయి. డాలర్ల కొరత వల్ల విద్యుత్ బకాయిలు చెల్లించక పోవడానికి మరో కారణం అని ఆ వర్గాల కథనం. ఫలితంగా అక్టోబర్ 31 నుంచి జార్ఖండ్‌లోని గొడ్డా పవర్ ప్లాంట్ నుంచి 1496 మెగావాట్ల విద్యుత్ బదులు 724 మెగావాట్ల విద్యుత్ సరఫరా చేసింది.

ఇటీవల రాజకీయ సంక్షోభంలో చిక్కుకున్న బంగ్లాదేశ్ లో ఆర్థిక సమస్యలు కూడా ఉన్నట్లు కనిపిస్తున్నది. గత నెలలో సుమారు 90 మిలియన్ల డాలర్ల విద్యుత్ బిల్లుల బకాయిలను అదానీ పవర్ కు బీపీడీబీ చెల్లించినట్లు సమాచారం. నెలవారీ 90-100 మిలియన్ డాలర్ల విద్యుత్ బిల్లులకు కేవలం 20-50 మిలియన్ డాలర్లు మాత్రమే చెల్లిస్తూ రావడం వల్లే బకాయిలు పెరిగిపోయాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ఆర్థిక, రాజకీయ సంక్షోభం నేపథ్యంలో బంగ్లాదేశ్ పవర్ సంస్థలు పవర్ పర్చేజింగ్ తగ్గించుకుంటున్నాయి. ఎన్టీపీసీతోకూడిన జాయింట్ వెంచర్ బంగ్లాదేశ్ ఇండియా ఫ్రెండ్ షిప్ పవర్ కంపెనీ సైతం బొగ్గు కొరత వల్ల సగానికంటే తక్కువ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నది. అదానీ పవర్ తయారు చేసే విద్యుత్ మీద యూనిట్‌కు రూ.10-12 పలుకుతుంది. ఇండోనేషియా, ఆస్ట్రేలియాల నుంచి దిగుమతి చేసుకుంటున్న బొగ్గుతో తయారు చేస్తున్న విద్యుత్ చార్జీలు కాస్త ఎక్కువగానే కనిపిస్తున్నాయి.

## జాతీయం అంతర్జాతీయం

# 16న పారిస్‌లో డైనోసార్ 'వల్కాన్' వేలం



**పారిస్, నవంబర్ 3 (జనంసాక్షి) :** ప్రపంచంలోనే అతిపెద్ద డైనోసార్‌లలో ఒకటైన వల్కాన్‌ను ఈ నెల 16న ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో వేలం వేయనున్నారు. డైనోసార్ అస్థిపంజరం బిడ్ నమోదు కాకముందే ధర 11 నుంచి 22 మిలియన్ అమెరికా డాలర్లు (దాదాపు రూ.92 నుంచి రూ.185కోట్లు) దాటిందని ఫ్రెంచ్ వేలం నిర్వాహకుడు కొలిన్ డు బోకేజ్ అండ్ బార్బరోస్సా పేర్కొన్నారు. ఈ స్కెలిటన్ 2018 యూఎస్ఏలోని వ్యోమింగ్‌లో గుర్తించారు. దాని పరిమాణం 20.50 మీటర్లు.. ఇందులో 80శాతం ఎముకలు డైనోసార్‌కు చెందినవి. వల్కాన్ డైనోసార్ లక్షణాలు అపాటోసారస్, బ్రోంటోసారస్‌లా ఉంటాయి. వల్కాన్ అతిపెద్ద డైనోసార్. ఇది జీవితకాలంలో అత్యంత పురాతనమైన ఆవిష్కరణ అని కొలిన్ డు బోకేజ్ వ్యవస్థాపకుడు, వేలంపాట నిర్వాహకుడు ఆలివర్ కొలిన్ డు బోకేజ్ పేర్కొన్నారు.

కొనుగోలుదారుకు జీపీఎస్ పాయింట్లతో పాటు నమూనా కాపీరైట్, త్రవ్వకాల ప్రణాళికతో పాటు అధికారికంగా డైనోసార్ పేరు మార్చే హక్కు ఉంటుంది. వల్కాన్‌ను ప్రఖ్యాత పాలియోంటాలజీ నిపుణులు సైతం అధ్యయనం చేశారు. ఇందులో జర్మనీలోని రోస్టాక్ విశ్వవిద్యాలయానికి చెందిన క్రిస్టియన్ ఫోత్ సైతం ఉన్నారు. ఆయన ఇటీవల కొత్త డైనోసార్ జాతి నమూనాలను వెల్లడించారు. వల్కాన్ డైనోసార్ లక్షణాలు అపాటోసారస్, బ్రోంటోసారస్ రెండింటికీ సరిపోతున్నాయి. దాని లక్షణాలు అజాక్స్‌తో సమానంగా ఉంటాయి. శిలాజ నేల పొరలో లభించే పదార్థం ఆధారంగా దీన్ని శాకాహారిగా వర్గీకరించారు. భారీ డైనోసార్‌ను ప్యారిస్‌లోని చాటో డీ డాంపియర్ ఎన్ వైలైన్స్‌లో ప్రదర్శించారు. జులైలో ఎగ్జిబిషన్ ప్రారంభించినప్పటి నుంచి 40వేల మందికిపైగా సందర్శకులు దీన్ని చూసేందుకు వచ్చారు. ఇది నవంబర్ 3 నుంచి 16 వరకు సందర్శనకు అందుబాటులో ఉంటుంది.

# గుమ్మడికాయ పడవపై 26 గంటల ప్రయాణం

- గిన్నీస్ రికార్డు సొంతం



**వాషింగ్టన్, నవంబర్ 2 (జనంసాక్షి) :** కడవంత గుమ్మడికాయను పడవగా చేసుకొని దానిపై 26 గంటల్లో 73.50 కిలోమీటర్లు ప్రయాణించి గిన్నిస్ ప్రపంచ రికార్డును సాధించాడు అమెరికాకు చెందిన గ్యారీ క్రిస్టెన్‌సేన్. ఒరెగ్యాన్ హ్యాపీవాయలీకి చెందిన గ్యారీ 555.2 కేజీల గుమ్మడికాయలోని గుజ్జును తీసి పడవగా మార్చాడు. దీంతో కొలంబియా నదిలో వాషింగ్టన్‌లోని నార్త్ బొన్నెవిల్లి నుంచి వాంకోవర్ వరకు ప్రయాణించాడు. గుమ్మడికాయ పడవపై అంతకు ముందెవ్వరూ ఇంత దూరం ప్రయాణం చేయకపోవడంతో దానిని గిన్నిస్ రికార్డుగా నమోదు చేశారు. స్వతాహాగా భారీ సైజులో గుమ్మడికాయలు పెంచడం గ్యారీకి అలవాటు. 2013లో అలా తయారు చేసిన గుమ్మడికాయ పడవపై ప్రయాణం చేసి స్థానిక పోటీలో బహుమతి గెల్చుకున్నాడు.

# యూపీ సీఎం యోగికి బెదిరింపు కాల్ కేసులో మహిళా టెక్కీ అరెస్టు

**లక్నో, నవంబర్ 3 (జనంసాక్షి) :** ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్య నాథ్ ను చంపేస్తామని బెదిరించిన కేసులో ముంబై పోలీసులు పురోగతి సాధించారు. ముంబై నగరానికి సమీపంలోని థానే నగరంలో నివసిస్తున్న ఫాతిమా ఖాన్ (24)ను అరెస్ట్ చేశారు. పది రోజుల్లో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయకుంటే 'బాబా సిద్ధిఖీ' మాదిరిగా చంపేస్తామని బెదిరింపు ఫోన్ కాల్ వచ్చింది. పోలీసులు ఫాతిమా ఖాన్ ను అరెస్ట్ చేసిన విచారించిన తర్వాత తన ఫోన్ నంబర్ నుంచే బెదిరింపు ఫోన్ కాల్ వచ్చిందని ఆమె అంగీకరించింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో బీఎస్సీ డిగ్రీ పూర్తి చేసిన ఫాతిమా ఖాన్ మానసిక ఆరోగ్య సమస్యలతో సతమతం అవుతుందని పోలీసు వర్గాలు తెలిపాయి. ఆమె థానెలో తన కుటుంబంతో కలిసి జీవిస్తుందని, ఆమె తండ్రి టింబర్ బిజినెస్ చేస్తారని పోలీసులు తెలిపారు. శనివారం సాయంత్రం ముంబై ట్రాఫిక్ పోలీస్ కంట్రోల్ రూంకు యోగి ఆదిత్యనాథ్‌కు బెదిరింపు కాల్ వచ్చింది. గుర్తు తెలియని ఫోన్ నంబర్ నుంచి ఈ బెదిరింపు కాల్ వచ్చింది. ఇటీవల కొన్ని వారాలుగా ముంబై పోలీసులకు వివిధ వ్యక్తులను చంపేస్తామని బెదిరింపు కాల్స్ వెల్లువెత్తుతున్నాయి. వీటిలో అత్యధికం సల్మాన్ ఖాన్‌ను లక్ష్యంగా చేసుకుని వచ్చిన బెదిరింపు కాల్స్ ఎక్కువగా ఉన్నాయి. ఇటీవల బాబా సిద్ధిఖీ అనే ఎన్సీపీ నేతను గ్యాంగ్ స్టర్ లారెన్స్ బిష్ణోయ్ ముఠా కాల్చి చంపింది.

# చెరువులోకి దూసుకెళ్లిన కారు..

- ఎనిమిది మంది దుర్మరణం



**రాయ్‌పూర్, నవంబర్ 3 (జనంసాక్షి) :** ఛత్తీస్‌గఢ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకున్నది. బలరాంపూర్ జిల్లాలో అదుపు తప్పి కారు చెరువులోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఎనిమిది ప్రాణాలు కోల్పోయారు. శనివారం అర్ధరాత్రి ఈ ప్రమాదం చోటు చేసుకున్నది. సంఘటనా స్థలంలోనే పలువురు ప్రాణాలు కోల్పోగా.. మరికొందరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందినట్లుగా పోలీసులు పేర్కొన్నారు. రాజ్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బుధా బాగీచా ప్రధాన రహదారిపై ఓ మలుపు వద్ద ఎస్‌యూవీ వాహనం అదుపు తప్పి రోడ్డు పక్కనే చెరువులోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఆరుగురు సంఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయారు. డ్రైవర్‌తో పాటు మరొకరు చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతులు లారిమా నుంచి పొరుగునే ఉన్న సూరజ్‌పూర్ జిల్లాకు వెళుతుండగా ప్రమాదం జరిగిందని పోలీసులు పేర్కొన్నారు. అయితే, వాహనం వేగంగా వెళ్లడంతోనే నియంత్రణ కోల్పోయి చెరువులోకి దూసుకెళ్లినట్లు తెలిపారు. స్థానికుల సమాచారం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వాహనాన్ని క్రేన్ సహాయం బయటకు తీశారు. ప్రమాదం జరిగిన సమయంలో కారులో డ్రైవర్ సహా ఎనిమిది మంది ఉన్నారని పోలీసులు తెలిపారు. మృతుల్లో ఓ మహిళ, మరో చిన్నారి ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.



# ఢిల్లీలో డేంజర్ బెల్స్..

- రోజురోజుకు పడిపోతున్న వాయు నాణ్యత

**న్యూఢిల్లీ, నవంబర్ 3 (జనంసాక్షి) :** దేశరాజధాని ఢిల్లీలో వాయు నాణ్యత అంతకంతకూ పడిపోతున్నది. కాలుష్యం రోజురోజుకు పెరుగుతుండటంతో గాలి నాణ్యత పూర్తిగా క్షీణించిపోయింది. ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు బురారీలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) 385 పాయింట్లుగా నమోదయింది. గాలి కాలుష్యానికి తోడు ఢిల్లీ అంతటా దట్టమైన పొగమంచు కమ్మేయడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. విషవాయువును పీల్చుకుంటున్న ప్రజలు తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. కాగా, దేశ రాజధానిలో దీపావళి రాత్రి అధిక స్థాయిలో వాయు కాలుష్యం నమోదైంది. పలు ప్రాంతాల్లో ఏక్యూఐ రీడింగ్‌లు గరిష్ఠ సాయి 999కి చేరాయి. ఏక్యూఐ 507 పాయింట్లకు చేరితే ప్రమాదకర స్థాయి కాలుష్యంగా పరిగణిస్తారు. ఈ గాలి పీల్చితే ప్రజలకు శ్వాసకోశ సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు.

# గంగా నదిలో పడవ మునక..

- ఏడుగురు గల్లంతు..!



**పాట్నా, నవంబర్ 3 (జనంసాక్షి) :** బీహార్ రాష్ట్రం కతిహార్ జిల్లా మణిహరిలోని హత్నోల్ గంగా ఘాట్ సమీపంలో నదిలో పడవ మునిగిన ప్రమాదంలో ఏడుగురు కూలీలు గల్లంతయ్యారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న ఎస్డీఆర్ఎఫ్ రెస్క్యూ బృందం నదిలో గల్లంతైన వారి కోసం గాలిస్తోంది. రైతులు గంగనదికి అవతలివైపున ఉన్న దయారా ప్రాంతంలోని తమ పొలాలకు రాకపోకలు సాగించే క్రమంలో పడవల్లో ప్రయాణిస్తుంటారు. ఆదివారం 12 మంది కూలీలు పడవలో గంగానది దాటే క్రమంలో బోటు నది మధ్యలోకి రాగానే ఒకవైపు బరువు పెరిగి నదిలో మునిగిపోయింది. పడవ మునిగిపోతుండటాన్ని చూసిన ఘాట్ వద్ద ఉన్న ప్రజలు కేకలు వేశారు.

స్థానికులు పడవలో వచ్చి నదిలో మునిగిపోతున్న వారిలో ఐదుగురిని రక్షించినప్పటికి, మరో ఏడుగురు జాడ లభించలేదు. కాగా పడవలోని ఓ యువకుడు తన ప్రాణాలను పట్టించుకోకుండా ఇద్దరు పిల్లలను మరో పడవ ఎక్కేందుకు సహాయం చేయగా, తను మాత్రం నదిలో కొట్టుకుపోయాడని స్థానికులు తెలిపారు. రెస్క్యూ బృందాలు గల్లంతైన వారి కోసం గాలింపు చేపట్టాయి. గల్లంతైన వారిలో ఇద్దరు బాలికలు కూడా ఉన్నారు. అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయ చర్యలు పర్యవేక్షిస్తున్నారు.

# శ్రీనగర్ మార్కెట్‌లో గ్రెనేడ్ పేలుడు..

- 12 మందికి గాయాలు

**శ్రీనగర్, నవంబర్ 3 (జనంసాక్షి)** సెంట్రల్ కశ్మీర్ శ్రీనగర్ జిల్లా ఆదివారం మార్కెట్‌లో గ్రెనేడ్ పేలుడు కలకలం సృష్టించింది. ఈ ఘటనలో 12 మంది వరకు గాయపడ్డారు. సీనియర్ పోలీసు అధికారి తెలిపిన వివరాల ప్రకారం.. టీఆర్‌సీ సమీపంలో రద్దీగా ఉండే మార్కెట్‌లో ఉగ్రవాదులు గ్రెనేడ్ విసిరారు. ఈ ఘటనలో 12 మందికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి నిలకడగా ఉన్నది. అందరూ చిన్న గాయాలు మాత్రమే అయ్యాయని.. ఎవరికీ ప్రాణాపాయం లేదని పోలీసులు తెలిపారు. దాడి సంఘటన జరిగిన వెంటనే, ఉగ్రవాదులను పట్టుకునేందుకు భద్రతా దళాలు మొత్తం ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. దాడికి సంబంధించి మరింత సమాచారం సేకరించేందుకు దర్యాప్తు ప్రారంభించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
04.11.2024

## సంక్షిప్తంగా..



### బేకరీ ప్రారంభించిన పురుమల్ల

**కరీంనగర్(జనంసాక్షి):**ఆదివారం కరీంనగర్ రూరల్ మండలంలోని దుర్శేడ్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అన్విక బేకరీని కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ...దుర్శేడ్ గ్రామంలో శ్రీ అన్విక బేకరిని ప్రారంభించటం వలన గ్రామస్తులకు అవసరమైన బేకరి ఐటమ్స్ అందుబాటులో ఉంటాయని అంతకు ముందు కరీంనగర్ పట్టణంకు వెళ్లి తెచ్చుకునే వారని ఇప్పుడు స్థానికంగా లభించే విధంగా ఏర్పాటు చేసిన షాప్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. షాపు యాజమాన్యం పురుమల్లను శాలువాతో సత్కరించారు. బేకరీ యాజమాన్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### మలి విడత ఉద్యమకారుని కుమారునికి ప్రభుత్వ ఉద్యోగం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 3 (జనంసాక్షి):**కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం పద్మాజివాడి గ్రామానికి చెందిన మలి విడత ఉద్యమకారుడు మాజీ ఉపసర్పంచ్ తీగల ఎల్లా గౌడ్ కుమారుడు ప్రదీప్ గౌడ్ ప్రభుత్వ ఉపాధ్యాయునిగా ఎంపిక కావడంతో ఆదివారం ఆయనను ఘనంగా సన్మానించారు. పద్మాజివాడి చౌరస్తాలో ప్రదీప్ గౌడ్ ను మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు, పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు బాపిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామ్మోహన్, దస్తగిరి, శ్రీనివాస్, గంగారెడ్డి, నర్సారెడ్డి, మధుసూదన్ రెడ్డి, దత్తారెడ్డి, వెంకట్రావు, వంకాయల రవి, తో పాటు పలువురు పాల్గొన్నారు.

### నియామకం..

**తెలంగాణ చేనేత ఐక్య వేదిక జిల్లా అధికార ప్రతినిధిగా పొరండ్ల ప్రవీణ్**



**గోదావరిఖని, జనంసాక్షి:** తెలంగాణ చేనేత ఐక్య వేదిక జిల్లా నూతన కార్యవర్గంలోకి పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పట్టణానికి చెందిన పద్మశాలి సంఘం నాయకులు సమాజ సేవలో ముందుండి నడిపించే సేవా గుణం కలిగిన హరిహర పుత్ర ఇన్ ఫ్రా డెవలపర్స్ ఛైర్మన్, తెలంగాణ స్టేట్ కరెస్పాండెంట్ పొరండ్ల ప్రవీణ్ని రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ ఆదేశం మేరకు తెలంగాణ చేనేత ఐక్య వేదిక జిల్లా అధికార ప్రతినిధిలిగా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు. పద్మశాలి జాతి చైతన్యం కోసం..చేనేత కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని సూచించారు.

### బీజేపీ సభ్యత్వ నమోదు వర్క్ షాప్



**ఎడపల్లి(జనంసాక్షి):** ఎడపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వం నమోదు వర్క్ షాప్ శివ చైతన్య అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సభ్యత్వం నమోదు కోఆర్డినేటర్ ఇందల్వాయి కిషన్, విశ్వకర్మ రాష్ట్ర కో కన్వీనర్ లింబాద్రి, బోధన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, బిజెపి సీనియర్ నాయకులు కందగట్ల రామచందర్ (అన్నా సేట్ ), బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గెంటి శ్రీనివాస్, ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు చిలక ప్రవీణ్, బీజేవైఎం మండల ప్రజలు తోట వెంకటేష్, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'స్థానిక'బరిలో ఎంఐఎం

- సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసీ ఎన్నికల్లో పోటీచేస్తాం
- ఆశావహులు ఆయా ప్రాంతాల్లో పార్టీ బాధ్యులను సంప్రదించాలి
- ఏ పార్టీతో పొత్తు అనేది అధిష్ఠానం నిర్ణయిస్తుంది
- బండి.. కరీంనగర్ను అభివృద్ధి చేసి ఇతరుల గురించి మాట్లాడు..
- ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్.


**కరీంనగర్ బ్యూరో,కరీంనగర్ ప్రతినిధి, నవంబర్ 03 (జనంసాక్షి) :**




స్థానిక సంస్థల ఎన్నికలైనా సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో మొట్టమొదటిసారిగా, తమ అధినేత అసదుద్దీన్ ఒవైసీ సూచనలతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎంఐఎం పార్టీ పోటీ చేయబోతుందని కరీంనగర్ ఎంఐఎం పార్టీ అధ్యక్షుడలు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ వెల్లడిరచారు. ఆదివారం కరీంనగర్ లోని గులాం అహ్మద్ నివాసంలో ఏర్పాటుచేసిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎంఐఎం పార్టీ విస్తృతస్థాయి కార్యకర్తలు, ప్రజాప్రతినిధుల సమావేశం ఎంఐఎం పార్టీ అధినేత హైదరాబాద్ ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు, గులాం అహ్మద్ హుస్సేన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ... ఉమ్మడి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలను కలుపుకొని సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల్లో పోటీ చేస్తున్నామన్నారు. ఉమ్మడి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడం కోసం ఆశావహులు ఆయా ప్రాంతాల్లో ఎంఐఎం పార్టీ బాధ్యులను సంప్రదించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ పార్టీతో పొత్తు అనేది ఎంఐఎం హై కమాండ్ నిర్ణయిస్తుందన్నారు. ఉమ్మడి జిల్లాలో రాబోయే మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని 75 కార్పొరేటర్, కౌన్సిలర్ సీట్లలో పోటీ చేస్తుందని తెలిపారు. కరీంనగర్ కార్పొరేషన్లో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 25 సీట్లలో పోటీ చేసి కనీసం 20 సీట్లు గెలుచుకునేలా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను సైతం చేజిక్కించుకుని మున్సిపల్ కార్పొరేషన్ పై ఎంఐఎం జెండా ఎగురవేస్తామన్నారు. రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబుతో పాటు కాంగ్రెస్ ఎమ్మెల్యేల సహకారంతో ఎంఐఎం డివిజన్లను అభివృద్ధి చేస్తామన్నారు. గడచిన 5సంవత్సరాలలో ఎంఐఎం పార్టీ కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో బలమైన నిర్ణయాత్మక శక్తిగా ఎదిగిందన్నారు. ఎంఐఎం పార్టీ పనితనమే ఇందుకు ఉదాహరణ అని వివరించారు. ఎంఐఎం పార్టీ జపం చేయకుంటే బిజెపికి, బండి సంజయ్ కి రాజకీయ మనుగడ లేదన్నారు. పాత బస్తిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారు కాబట్టే, గడచిన నాలుగు దశాబ్దాలుగా నిర్విరామంగా ఎంఐఎం పార్టీ విజయం సాధిస్తూ వస్తుందన్న మాట బండి సంజయ్ గుర్తుతెరగాలని తెలిపారు. దివంగత ఎంఐఎం పార్టీ మాజీ అధ్యక్షుడు సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసీ ఆలోచన విధానంతో, ప్రస్తుతం తమ అధినేత, ఎంపీ బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ కృషితో, శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ పట్టుదలతో, పాతబస్తీలో ఎంఐఎం విద్యాభివృద్ధికి చేసినటువంటి ప్రగతితో హైదరాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లో లక్షలాది మంది విద్యార్థులు, ఎంఐఎం విద్యాసంస్థల్లో చది వి డాక్టర్లుగా, ఇంజనీర్లుగా, లాయర్లుగా, ఐటీ సెక్టార్లలో హెచ్ఆర్లుగా రాణిస్తున్నారని, కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలను సాధించి, జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించారని గుర్తు చేశారు. బండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి, ఇతరుల గురించి మాట్లాడితే మంచిదని సలహా ఇచ్చారు. ఎంపీగా ఉండి, ఇప్పుడు కేంద్ర మంత్రిగా ఉన్నా కరీంనగర్ కు ఒక్క రూపాయి తెచ్చిన దాఖలాలు లేవనీ, ఎంఐఎం పై, ఓవైసీ సోదరులపై విమర్శలు చేయడం సర్వ సాధారణమని అభివర్ణించారు. మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, యూనుస్ నదీమ్ జగిత్యాల, అబ్దుల్ రఫీ కోరుట్ల, అక్రమ్ మెట్ పల్లి, ఇమ్రాన్ అలీ పెద్దపల్లి, మీర్ జాకీర్ అలీ రామగుండం, ముస్తఫా సిరిసిల్ల అధ్యక్షులతోపాటు, ఎంఐఎం నాయకులు బర్కత్ అలి, హఫీజ్ సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, ఖమరుద్దీన్, ఆతిన, ఇబ్రహీం, కార్పొరేటర్లు అఖిల్ ఫిరోజ్, శర్ఫుద్దీన్, నాయకులు అలీబాబా, అజర్ దబీర్ తో పాటు ఎంఐఎం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కరీంనగర్ ఎంఐఎం డివిజన్ల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# అన్నింటా బీజేపీనే గెలవాలి

**సంస్థాగతంగా బలంగా ఉంటేనే రాబోయే స్థానిక ఎన్నికల్లో విజయం: ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 3 (జనంసాక్షి):**బూత్ అధ్యక్షుడి నుండి జిల్లా స్థాయి నాయకుల వరకు అందరూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలని,నియోజకవర్గంలో వార్డు సభ్యుడి నుండి జెడ్పి ఛైర్మెన్ వరకు అన్ని బీజేపీ నాయకులే గెలవాలని,కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అన్నారు.కామారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయంలో ఆదివారం కామారెడ్డి, రాజంపేట మండలాల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఇంకా వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, సంస్థాగతంగా బలంగా ఉంటేనే రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలవగలం అని అన్నారు. ప్రతి బీజేపీ నాయకుడు బూత్ అధ్యక్షుడి నుండి జిల్లా స్థాయి నాయకుల వరకు అందరూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనీ అన్నారు. నియోజకవర్గంలో వార్డు సభ్యుడి సర్పంచ్, ఉపసర్పంచ్, ఎంపీటీసీ , జెడ్పిటిసి, జెడ్పి ఛైర్మెన్ వరకు అన్ని బీజేపీ నాయకులే గెలవాలనీ అందుకు ఇప్పటి నుండి ప్రతి బీజేపీ కార్యకర్త క్షేత్ర స్థాయిలో పని చేయాలనీ అన్నారు. కార్యక్రమం అనంతరం కామారెడ్డి, రాజంపేట మండలాలకు చెందిన 22 మంది నాయకులకు బీజేపీ క్రియాశీల సభ్యత్వం కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అందజేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి,మండలాల అధ్యక్షులు శ్రీనివాస్, శ్రీధర్ మహిళా నాయకురాలు సంధ్య, నాయకులు ఆనందరావు, గంగారెడ్డి, నరేష్ రెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

# నేషనల్ హైవే డిజైన్ను పున:పరిశీలించాలి

**కేంద్రమంత్రికి భూముల పట్టాదారులు వినతి**



**తంగళ్ళపల్లి నవంబర్ 03(జనంసాక్షి):** సిద్దిపేట'సిరిసిల్ల నేషనల్ హైవే రోడ్డు విస్తరణ బద్దెనపల్లి, పద్మనగర్ ,తంగళ్ళపల్లి అలైన్మెంట్ నేరుగా కాకుండా మూలమలుపులతో డిజైన్ చేశారని దీనివలనపట్టా భూములు కోల్పోతున్న పట్టాదారులు హైవే ప్లాన్ ను పున: పరిశీలించాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కు కరీంనగర్ లోని ఆయన కార్యాలయంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా రాబోతున్న నేషనల్ హైవే సిద్దిపేట' సిరిసిల్ల రోడ్డు విస్తరణ బద్దెనపల్లి, తంగళ్ళపల్లి, పద్మనగర్ నేరుగా కాకుండా మలుపులతో కూడిన అలైన్మెంట్ డిజైన్ చేశారని అన్నారు. పరోక్షంగా కొందరికి లబ్ధి చేయాలనే ఉద్దేశంతో ఈ డిజైన్ నేరుగా కాకుండా మలుపులతో కూడిన జాతీయ రహదారి డిజైన్ చేయడం చాలా ఆశ్చర్యకరంగా ఉందని పేర్కొన్నారు. ఈ డిజైన్ పరిశీలించి నూతన రోడ్డు అలైన్మెంట్ పట్టా భూములలోకి వచ్చేసరికి మలుపులతో వెళుతుందని జాతీయ రహదారి మ్యాప్ పరిశీలన చేసి మా భూముల వద్ద చేపట్టినటువంటి మలుపులతో కూడిన అలైన్మెంట్ రద్దుచేసి మాకు న్యాయం చేయాలని వినతిపత్రం అందించడం జరిగిందని తెలిపారు.

# జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రథమ మహాసభను విజయవంతం చేయాలి

**అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ చేతుల మీదుగా కరపత్రం ఆవిష్కరణ**



**పెద్దపల్లి,నవంబర్ 03(జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రథమ మహాసభ కరపత్రాన్ని శుక్రవారం అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. హైదరాబాద్లో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ను తన నివాసంలో తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్పీకర్కు అసోసియేషన్ రాష్ట్ర నాయకులు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నవంబర్ 10న హైదరాబాదులో జరుగనున్న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రథమ మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ చేతుల మీదుగా అవిష్కరింపజేశారు. మహాసభలకు ముక్య అతిథిగా రావాలని స్పీకర్ను ఈ సందర్భంగా అసోసియేషన్ రాష్ట్ర కమిటీ కోరింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ళ అసెంబ్లి ఇన్చార్జి పామెన భీమ్ భారత్, ఎస్సీ ,ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కట్కూరి మల్లేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరెల్లి మల్లేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మాల సాయిరాజ్, గుండ్ల కుమారస్వామి, సీనియర్ జర్నలిస్ట్ దేగరీ వెంకటేష్ , ఎల్ల సంతోష్, పాల్గొన్నారు.



### ధర్మ యుద్ధ మహాసభకు తరలిన నాయకులు

**నాగిరెడ్డిపేట్(జనంసాక్షి):**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఈఎస్ఆర్ గార్డెన్లో నిర్వహించినటువంటి ధర్మ యుద్ధ మహాసభకు నాగిరెడ్డిపేట మండలం నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు కుంటోళ్ల యాదయ్య,తొంట సాయిలు ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యే కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాల నుండి భారీగా ఎమ్మార్పీఎస్ నాయకులు తరలి వెళ్లారు.ఎస్సీ వర్గీకరణ సాధించేవరకు పోరాటం ఆగేది లేదని ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి ఎంఆర్పిఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

### 'ఖని' నూతన కమిటిని ప్రకటించిన సీపీఎం



**గోదావరిఖని, జనంసాక్షి:** సిపిఎం గోదా వరిఖని పట్టణ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అనుముల మహేశ్వరిని, కమిటీ సభ్యులుగా వేల్పుల కుమారస్వామి, మెండె శ్రీనివాస్, మేదరి సారయ్య, వడ్లకొండ నాగమణి, ఉపేందర్, జన్నే కొమరయ్య, కో'ఆప్షన్లో నాలుగురు సభ్యులను తదుపరి కమిటీలోకి తీసుకునేందుకు ఏకగ్రీవంగా తీర్మానించారు. మహాసభల్లో గోదావరిఖని పేద ప్రజలు ప్రభుత్వ భూములలో వేసుకున్న గుడిసెలకు కాంగ్రెస్ ప్రభుత్వం పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వాలని తీర్మానించారు. తెలంగాణలోని బొగ్గు బ్లాక్లను ఈ వేలం ద్వారా ప్రైవేటీకరణ ప్రయత్నాలను రద్దు చేయాలన్నారు. సింగరేణికే కేటాయించాలని, కాంటాక్ట్ కార్మికులందరికీ కనీస సౌకర్యాలు కల్పించాలని రెగ్యులేషన్ చేయాలని పలు తీర్మానాలు చేశారు. నిరంతరం ప్రజా,కార్మిక సమస్యలపై పోరాటాలు చేయాలని, వాటి పరిష్కారం కోసం సిపిఎం ముందుండి పోరాడుతుందని జిల్లా కార్యదర్శి యాకయ్య తెలిపారు.

# భూమి..భక్తి..విముక్తికై పోరాడిన పోచన్న..




**గోదావరిఖని, జనంసాక్షి:**భూమి భక్తి ఈ దేశ విముక్తి కోసం పోరాడి అమరులైన వీరులను స్మరించుకుంటూ నవంబర్ 1 నుంచి 9 వరకు సంస్మ రణ సభలు జరిపామని..రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆదివారం రామగుండం హౌసింగ్బోర్డు కాలనీలో ఉన్న కత్తెరమల్ల పోచన్న స్మారక స్థూ పం వద్ద జరిగిన సభకు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు గూడూరి వైకుంఠం అధ్యక్షత వహించారు.సిపిఐ (ఎంఎల్) మాస్లైన్ ప్రజా పంథా పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ మాట్లాడుతూ అమరవీరులు చూపిన బాటలో పయనిస్తూ ఎర్రజెండాను మరింత ఎరుపెక్కి విధంగా పనిచేయాలన్నారు. అలా పనిచేసినప్పుడే అమరవీరులకు ఇచ్చే గౌరవం అని పేర్కొన్నారు.అమరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ఉధృతం చేయాల్సిన సమయం వచ్చిందన్నారు.ఆయన ఆశయ సాధన కోసం నిరంతరం విప్లవ బాటలో పేదల రాజ్యం కోసం పోరాటం చేయడమే వారికి నిజమైన నివాళి అని వారన్నారు. అమరుల ఆశయ సాధన కోసం మనమందరం పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్లైన్ ప్రజాపంథా పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ , అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న జిల్లా నాయకులు గూడూరి వైకుంఠం,మార్త రాములు గొల్లపల్లి చంద్రయ్య తీగుట్ల రాములు, పెండ్యాల ఓదెలు, కలువల రాయమల్లు,గుండ్ల పోశం పాల్గొన్నారు.




### కొనుగోలు కేంద్రం ప్రారంభం

**బోధన్, నవంబర్ 3 (జనంసాక్షి) :** సాలూర మండల కేంద్రంలో ఆదివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సహకార సంఘం చైర్మన్ అల్లె జనార్దన్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అందించి మోసపోవద్దని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు పెద్దపీట వేయడంతో పాటు వారి సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు వెచ్చిస్తుందని చైర్మన్ ఆల్లె జనార్ధన్ స్పష్టం చేశారు. సహకార సంఘం కార్యదర్శి బసవంతరావు పటేల్, సహకార సంఘం డైరెక్టర్లు, నాయకులు అల్లె రమేష్, కేజీ గంగారం, ఖాజాపూర్ అశోక్, రైతులు పాల్గొన్నారు.

### కోల ఇంద్రకరణ్ జన్మదినవేడుకలు

**ఎంపీ అరవింద్ శుభాకాంక్షలు**

ఎడపల్లి(జనంసాక్షి): మండల భారతీయ బీజేపీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ కోల ఇంద్రకరణ్ జన్మదినం సందర్భంగా ఎంపీ అరవింద్ ధర్మపురి శుభాకాంక్షలు తెలిపారు. కోల ఇంద్ర కరణ్ జన్మదినం సందర్భంగా అనాధ ఆశ్రమంలోని పిల్లలతో కుటుంబ సభ్యులు గడపడంతో పాటు రాత్రి వేళలో శరణార్థులకు దుప్పట్లను సైతం అందించడం జరిగింది. ఈ మేరకు కోల ఇంద్రకరణ్ కు ఎంపీ అరవింద్ ధర్మపురి స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# యూనియన్ చందా రికవరీ ఎలా ?

**సింగరేణి యాజమాన్యానికి సిఐటియు సూటి ప్రశ్న..**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జెబిసిసిఐ సభ్యులు నరసింహారావు..**



**గోదావరిఖని, జనంసాక్షి:** సింగరేణి యాజమాన్యం గుర్తింపు సంఘానికి కార్మికుల అనుమతి లేకుండా అక్టోబర్ నెల జీతంలో ఒక్కొక్కరికి 500 చొప్పున టెంపుల్ పేరుతో రికవరీ చేసినట్లుగా దృష్టికి వచ్చిందని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందా నరసింహారావు పేర్కొన్నారు.కార్మికుని అనుమతితో అతని జీతం నుండి యూనియన్ చందా కొరకు 1875 యూనియన్ కోడ్ మీద రికవరీ చేయాలి తప్ప కార్మికుల అనుమతి లేకుండా టెంపుల్ కమిటీ కోడ్తో రికవరీ చేయటం యజమాన్యానికి తగదని, ఏకపక్షంగా యూనియన్ దగ్గర నుండి కార్మికుల రికవరీకి సంబంధించిన ఆతరైజేషన్ మరియు స్టేట్మెంట్ సరిచూడకుండా రికవరీ చేయటం సరైన పద్ధతి కాదని దీనికి పూర్తి బాధ్యత యజమాన్యమే వహించాలని ఆయన పేర్కొన్నారు. రికవరీ చేయటం సరైన పద్ధతి కాదని దీనికి పూర్తి బాధ్యత యజమాన్యమే వహించాలని ఆయన పేర్కొన్నారు.ఎవరైతే (ఆథరేట్కజేషన్) రికవరీ కొరకు అనుమతించ లేదో యజమాన్యమే పూర్తి తనిఖీ చేసుకొని వారందరికీ వెంటనే అట్టి మొత్తాన్ని తిరిగి చెల్లించాలని ఇలాంటి విషయాలలో ఇండస్ట్రియల్ రిలేషన్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత సింగరేణి యాజమాన్యంపై ఉన్నదని ఆయన పేర్కొన్నారు.




# కల్లాల్లోనే ధాన్యం.. కొనేదెన్నడో?

- ధాన్యం కుప్పల వద్ద రైతన్నల ఇబ్బందులు
- త్వరగా కొనుగోలు చేయాలని వేడుకోలు

మండలంలోని పలు గ్రామాలలో వరికొనుగోలు కేంద్రాలు ప్రారంభించి సుమారు 15 రోజులు గడుస్తున్నా నేటి వరకు ధాన్యం సేకరించక పోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. కల్లాలలో స్థలం సరిపోక ధాన్యాన్ని ప్రధాన రహదారులకు ఇరువైపులా నిలువ చేస్తున్నామని, ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలకు ధాన్యం కుప్పలు తడుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రుళ్లు ధాన్యం కుప్పలను కాపాడుకునేందుకు రహదారులపై దాన్యం కుప్పల మీద నిద్రించాల్సి వస్తోందంటున్నారు. త్వరగా కొనుగోలు కోరుతున్నారు

– పెద్ద కొడప్గల్ (జనంసాక్షి):

# నివురుగప్పిన నిప్పులా పశ్చిమాసియా

పాట్ రైడర్ మాట్లాడుతూ "ఇరాన్, దాని మద్దతున్న సంస్థలు అమెరికా సైన్యం లేదా మా దేశ ప్రయోజనాలను దెబ్బతీయాలని ప్రయత్నిస్తే అడ్డుకుని మా వారిని కాపాడుకోవడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు. అమెరికా బాంబర్లను తరలిస్తున్న విషయం తెలియగానే ఇరాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అగ్రరాజ్యానికి గట్టి సమాధానం చెబుతామని ఆ దేశ సుప్రీం లీడర్ అలీ ఖమేనీ హెచ్చరించారు. తాము అణు విధానాన్ని పునః పరిశీలించాల్సి ఉంటుందని ఖమేనీ సలహాదారు కమాల్ ఖర్రాజ్ పేర్కొన్నారు.ఈ ప్రకటన తర్వాత ఇజ్రాయెల్ కమాండోలు లెబనాన్లో పలు ప్రాంతాల్లో దాడులు జరిపారు. లెబనాన్ తీరంలో ఓ హెజ్బొల్లా సీనియర్ ఆపరేటివ్ను అదుపులోకి తీసుకొన్నారు. ఈ దాడులను లెబనాన్ తీవ్రంగా పరిగణించింది. ఐరాసలో ఫిర్యాదు చేసింది. దీనిపై లెబనాన్ సైన్యం, ఐరాస శాంతి పరిరక్షక దళం దర్యాప్తు మొదలుపెట్టాయి.

# అనుమతులు లేకుండా టెండర్లా!

తీసుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం మారితే పథకాల పేర్లు మారుతాయనీ.. కానీ కాంగ్రెస్ పాలనలో పథకాలే నామరూపాలు లేకుండాపోయాయని 'ఎక్స్' వేదికగా ఆరోపించారు. మూసీ మురికిలో రూ.కోట్లు కుమ్మరించడంపై ఉన్న ప్రేమ.. మూసీ మురికిలో రూ.కోట్లు కుమ్మరించడంపై ఉన్న ప్రేమ..జలాశయాల్లో జలపుష్పా(చేపలు)లను వదలడంలో లేదని విమర్శించారు. ఉపాధి లేక బోసిపోయిన బెస్తవాడలపై.. వారి దీన స్థితిపై ప్రభుత్వానికి కనీసం పట్టింపు లేదని పోస్టులో పేర్కొన్నారు.

# మద్దతు ధర ఇవ్వండి

అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు రెండు సీజన్లకు రైతు బంధు వేయలేదు. ఎన్ని కష్టాలు వచ్చినా.. కేసీఆర్ రైతు బంధును ఆపలేదు.భారాస ప్రభుత్వ హాయంలో వారికి ఎటువంటి లోటు రాకుండా చూసుకున్నాం. రైతులకు మేలు చేసే రైతుబీమా లేకుండా చేశారు. కొనుగోలు కేంద్రాల్లో బస్తాలు లేవు, రైతులకు టార్పాలిన్లు లేవు" అని హరీశ్రావు విమర్శించారు.






# టీమిండియా వైట్‌వాష్

## ముంబై టెస్టులోనూ తప్పని ఓటమి

- పది వికెట్లు పడగొట్టిన జడ్డూ..
- పంత్ వీరోచిత హాఫ్ సెంచరీ.. వృథా
- 25 పరుగుల తేడాతో చేజారిన మూడో టెస్టు
- ఓటమి బాధిస్తోంది.. కెప్టెన్‌గా, ఆటగాడిగా విఫలమయ్యా : రోహిత్
- ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ అగ్రస్థానం గల్లంతు

**ముంబై:** అదే చెత్త బ్యాటింగ్.. అదే నిలకడలేని ఆటతీరు.. ముంబై టెస్టులోనూ బెంగళూరు, పూణే టెస్టుల ఫలితమే ఎదురైంది. న్యూజిలాండ్‌తో మూడవ టెస్ట్ మ్యాచ్‌లోనూ భారత్ చిత్తుచిత్తుగా ఓడిపోయింది. సెకండ్ ఇన్నింగ్స్‌లో 147 పరుగుల లక్ష్య సాధనలో భారత్ ఆటగాళ్లు దారుణంగా విఫలమయ్యారు. కేవలం 121 పరుగులకే ఆలౌట్ అయ్యారు. దీంతో 25 పరుగుల తేడాతో మరో ఓటమిని మూటగట్టుకుంది.లక్ష్య ఛేదనలో స్టార్ బ్యాటర్ రిషబ్ పంత్ మినహా ఎవరూ రాణించలేకపోయారు. పంత్ 64 పరుగులతో పోరాడినప్పటికీ కీలకమైన దశలో అతడి వికెట్ పడడంతో భారత్‌కు అవమానకర రీతిలో 0-3 తేడాతో సిరీస్ ఓటమి ఎదురైంది.

యశస్వి జైస్వాల్ 5, రోహిత్ శర్మ 11, శుభ్‌మాన్ గిల్ 1, విరాట్ కోహ్లీ 1, సర్ఫరాజ్ ఖాన్ 1, రవీంద్ర జడేజా 6, వాషింగ్టన్ సుందర్ 12, రవిచంద్రన్ అశ్విన్ 8, ఆకాశ్ దీప్ 0, మహ్మద్ సిరాజ్ 0 (నాటౌట్) చొప్పున స్వల్ప స్కోర్లు చేశారు. ఇక న్యూజిలాండ్ బౌలర్లల ఎజాజ్ పటేల్ ఏకంగా 6 వికెట్లు తీసి భారత్ పతనాన్ని శాసించాడు. మిగతా బౌలర్లలో గ్లెన్ ఫిలిప్స్ 3 వికెట్లు, మ్యాట్ హెన్రీ 1 వికెట్ తీశారు.

### అవమానకర ఓటమి..

స్వదేశంలో జరిగిన రెండు లేదా అంతకంటే ఎక్కువ మ్యాచ్‌లతో కూడిన టెస్టు సిరీస్‌లో భారత జట్టు వైట్‌వాష్‌కు గురికావడం 24 ఏళ్ల చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. కివీస్ చేతిలో 0-3 తేడాతో ఓడిపోవడంతో గత 24 ఏళ్ల తర్వాత తిరిగి వైట్‌వాష్ రిపీట్ అయింది. చివరిసారిగా 2000లో టీమిండియా ఈ పరాభవాన్ని ఎదుర్కొం ది. రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను దక్షిణాఫ్రికా 2-0తో గెలుచుకుంది. ఆ సిరీస్‌లో ముంబైలో జరిగిన మ్యాచ్‌ను 4 వికెట్ల తేడాతో, బెంగళూరు వేదికగా జరిగిన మ్యాచ్‌ను ఇన్నింగ్స్, 71 పరుగుల తేడాతో కైవసం చేసుకుంది. సచిన్ టెండూల్కర్ నాటి జట్టుకు కెప్టెన్‌గా ఉన్నాడు. ఆ సిరీస్‌లో భారత జట్టు అత్యంత పేలవంగా ప్రదర్శన చేసింది. నాలుగు ఇన్నింగ్స్‌ల్లో ఒక్కసారి కూడా 250 ప్లస్ పరుగుల మార్కును దాటలేకపోయింది. దక్షిణాఫ్రికా సంపూర్ణ ఆధిపత్యం చెలాయించింది. ఈ సిరీస్‌లో పర్యాటక జట్టు అత్యధికంగా 479 స్కోరు నమోదు చేసింది. దీనిని బట్టి దక్షిణాఫ్రికా ఎంత బాగా ఆడిందో అర్థం చేసుకోవచ్చు.

### పది వికెట్లు పడగొట్టిన జడ్డూ..

భారత సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా వరుసపెట్టి రికార్డులు సృష్టిస్తున్నాడు. వాంఖడేలో న్యూజిలాండ్ బ్యాటర్ల ను వణికించిన జడేజా 24 గంటల్లోనే సుదీర్ఘ ఫార్మాట్‌లో మరో రికార్డు సాధించాడు. వాంఖడే టెస్టులో న్యూజిలాండ్‌పై రెండో ఇన్నింగ్స్‌లోనూ ఐదు వికెట్లు తీసిన జడేజా టెస్టుల్లో 15వ సారి ఈ ప్రదర్శన చేశాడు. తద్వారా టీమిండియా తరఫున టెస్టుల్లో నాలుగోసారి 10 వికెట్లు తీసిన బౌలర్‌గా చరిత్ర సృష్టించాడు. తద్వారా భారత దిగ్గజం కపిల్ దేవ్ రికార్డను జడ్డూ బద్దలు కొట్టాడు. టెస్టుల్లో విశేషంగా రాణిస్తు న్న జడేజా కీలకమైన టెస్టులో సత్తా చాటుతూ కివీస్ నడ్డి విరిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో 6 వికెట్లు, రెండో ఇన్నింగ్స్ లో ఐదు వికెట్లు పడగొట్టి నాలుగోసారి 10 వికెట్ల ఫీట్ నమోదు చేశాడు.


ప్రస్తుతం అనిల్ కుంబ్లే ఏడు పర్యాయాలు 10 వికెట్లు తీసి అగ్రస్థానంలో ఉన్నాడు. రవిచంద్రరన్ అశ్విన్ ఆరు సార్లు 10 వికెట్లతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. మూడో స్థానంలో హర్భజన్ సింగ్ ఉన్నాడు. కుంబ్లే 63 మ్యాచుల్లో, అశ్విన్ 65 మ్యాచుల్లో ఈ ఘనత సాధించగా.. జడేజా 49 మ్యాచుల్లో 4వసారి 10 వికెట్లు తీశాడు. ఇక కపిల్ దేవ్ 65 మ్యాచుల్లో రెండు పర్యాయాలు పది వికెట్లతో గర్జించాడు.

### టీమిండియా అగ్రస్థానం గోవిందా

స్వదేశంలో వరుసగా 18వ సిరీస్ విజయానందం ఆవిరైంది. 12 ఏండ్లుగా ట్రోఫీని వదలని టీమిండియా తొలిసారి ఘోర పరాభవం మూటగట్టుకుంది. టన్నుల కొద్దీ పరుగులు.. రికార్డుల మీద రికార్డులు బద్దలు కొట్టిన యోధులంతా ఆడలేక చేతులెత్తేశారు. ఫలితంగా స్పిన్ పిచ్‌లతో ప్రత్యర్థులను దెబ్బకొట్టే భారత జట్టు ఇప్పుడు అదే అస్త్రానికి తలొంచింది. రోహిత్ శర్మ బృందం 3-0తో సిరీస్ కోల్పోవడం అభిమానులకు మింగుడుపడడం లేదు. ముంబైలో 25 పరుగుల ఓటమితో వైట్‌వాష్‌కు గురైన టీమిండియాకు మరో షాక్. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ (2023-25) పాయింట్ల పట్టికలో అగ్రస్థానం చేజారింది.

### 0-3తో క్లీన్ స్వీప్ చేసిన శ్రీలంక

టీమిండియా 1997లో మరింత దారుణంగా 0-3 తేడాతో టెస్ట్ సిరీస్‌ను ఓడిపోయి అవమానకర ఓటమిని మూటగట్టుకుంది. టీమిండియాను శ్రీలంక జట్టు చిత్తుచిత్తుగా ఓడించింది. నాటి జట్టుకు కూడా సచిన్ టెండూల్కర్ కెప్టెన్‌గా ఉన్నాడు. అర్జున్ రణతుంగ నేతృత్వంలోని శ్రీలంక జట్టు సంపూర్ణ ఆధిపత్యం చెలాయించింది. దీంతో అత్యంత అవమానకర రీతిలో టెస్ట్ సిరీస్ ఓటమిని మూటగట్టుకోవాల్సి వచ్చింది.



# మెస్సీ ఆడేనా?

## రెండేండ్లలో ఫిఫా వరల్డ్ కప్..

రెండేండ్లలో ఫుట్‌బాల్ పెద్ద పండుగ రాబోతోంది. ఇప్పటికే క్వాలిఫయర్ మ్యాచ్‌లు పూర్తికావడంతో అన్ని జట్లు ఫిఫా వరల్డ్ కప్ కోసం సన్నద్ధమవుతున్నాయి. ఈ మెగా టోర్నీలో అర్జెంటీనా డిఫెండింగ్ చాంపియన్‌గా ఆడనుంది. అయితే.. ఆ జట్టుకు 2022లో ట్రోఫీ అందించిన కెప్టెన్ లియోనల్ మెస్సీ వరల్డ్ కప్ ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి. ఇదే విషయంపై మెస్సీ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'మా జట్టు వరల్డ్ కప్ కోసం సిద్ధమవుతోంది. అయితే.. అందుకు చాలా సమయం ఉంది. ఫుట్‌బాల్‌లో అప్పటివరకూ ఏదైనా జరగొచ్చు. అందుకని నేను ఎక్కువగా ఆలోచించడం లేదు. ప్రతిరోజు ఆటను ఆస్వాదించడంపైనే నా దృష్టంతా ఉంది' అని మెస్సీ వరల్డ్ కప్ ఆడడంపై స్పందించాడు. ప్రస్తుతం మెస్సీకి 37 ఏండ్లు. మరో రెండేండ్లలో 39కి చేరుకుంటాడు. అయితే.. ఫిట్‌నెస్ రీత్యా మునపటిలా మైదానంలో చురుకుగా కదలడం కష్టమే. ఈ విషయం తెలిసిన మెస్సీ వరల్డ్ కప్ ఆడడంపై స్పష్టత ఇవ్వలేకపోతున్నాడు.నిరుడు సంచలన ప్రదర్శన చేసిన మెస్సీ పలు అవార్డులు కొల్లగొట్టాడు. 'బెస్ట్ ఫిఫా మెన్స్ ఫుట్‌బాలర్' అవార్డుతో పాటు రికార్డు స్థాయిలో ఎనిమిదోసారి 'బాలెన్ డిఓర్' అవార్డును గెలుచుకున్నాడు. ఖతార్‌లో జరిగిన ఫిఫా వరల్డ్ కప్‌లో మెస్సీ అదరగొట్టాడు. లూసెయిల్ స్టేడియంలో జరిగిన ఫైనల్లో షూటౌట్‌లో 4-2తో ఫ్రాన్స్‌ను ఓడించింది.

# వేలంలో మ్యాచ్ విన్నర్..



టీ20 ఆటకు కేరాఫ్.. సుదీర్ఘ ఫార్మాట్‌లో విధ్వంసక ఇన్నింగ్స్‌లకు పెట్టింది పేరు.. మెరుపు బ్యాటింగ్ చేస్తూ ఒంటిచేత్తో మ్యాచ్‌లు గెలిపిస్తుంటాడు.. అంతేనా వికెట్ కీపింగ్‌లోనూ అదరగొట్టేస్తాడు.. ఇన్ని విశేషాలు ఎవరి గురించే మీకు ఇప్పటికే అర్థమై ఉంటుంది. అవును.. భారత జట్టు వికెట్ కీపర్ రిషభ్ పంత్ గురించే. ఈ చిచ్చరపిడుగు 9 ఏండ్ల తర్వాత ఇండియన్ ప్రీమియర్ లీగ్ వేలానికి వస్తున్నాడు.

ఎనిమిది సీజన్లుగా ఢిల్లీ క్యాపిటల్స్‌కు సారథిగా ఉన్న అతడిని ఫ్రాంచైజీ వదిలించుకుంది. దాంతో, పంత్ వేలంలో పాల్గొననున్నాడు. ఈసారి మెగా వేలంలో ఈ లెఫ్ట్ హ్యాండర్ రూ.25 నుంచి రూ.30 కోట్ల రికార్డు ధర పలుకుతాడని క్రీడా పండితులు అంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ డాషింగ్ బ్యాటర్‌ను కొనేందుకు పలు ఫ్రాంచైజీలు సిద్ధమవుతున్నాయి. కారు యాక్సిడెంట్ కారణంగా ఏడాదిన్నర పాటు ఆటకు దూరమైన పంత్ పునరామనంలో రెచ్చిపోతున్నాడు. పరగులదాహంతో ఉన్న అతడు ఐపీఎల్‌లో అదరగొట్టేశాడు. ఆపై టీ20 వరల్డ్ కప్‌లో ధనాధన్ ఆడిన పంత్.. ఐపీఎల్ 18వ సీజన్ ముందు హాట్ టాపిక్ అవుతున్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్ నాయకుడిగా సీజన్‌కు రూ.16 కోట్లు ఆర్జించిన పంత్ ఇప్పుడు కొత్త జట్టుకు ఆడడం ఖాయమైంది. ఈసారి అతడు చెన్నై సూపర్ కింగ్స్‌కు ఆడుతాడనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే.. మ్యాచ్ విన్నర్ అయిన పంత్‌ను మెగా వేలంలో కొనేందుకు సీఎస్కేతో పాటు పలు ఫ్రాంచైజీలు ఎదురు చూస్తున్నాయి. వాటిలో పంజాబ్ కింగ్స్ ఒకటి.

### పాంటింగ్ పట్టుపడితే

కేవలం ఇద్దరినే అట్టిపెట్టుకున్న పంజాబ్ పర్స్‌లో రూ.110.5 కోట్లు ఉన్నాయి. ఆ ఫ్రాంచైజీ అనుభవజ్ఞుడైన వికెట్ కీపర్, బ్యాటర్ అవసరం ఎంతో ఉంది. అందుకని పంత్ కోసం ఎంత ధరైనా చెల్లించేందుకు పంజాబ్ వెనుకాడకపోవచ్చు. పైగా.. ఢిల్లీకి కోచ్‌గా వ్యవహరించిన రికీ పాంటింగ్ ఇప్పుడు పంజాబ్‌కు హెడ్‌కోచ్. అందువల్ల అతడు పంత్‌ను కొనేందుకు యాజమాన్యాన్ని ఒప్పించే వీలుంది.

ఇక.. 17 సీజన్లలో ఒక్కసారైనా కప్ కొట్టని రాయల్ చాలెంజర్స్ బెంగళూరు సైతం పంత్ కోసం రేసులో ఉండనుంది. విరాట్ కోహ్లీ, రజత్ పాటిదార్, యశ్ దయాల్‌లను మాత్రమే రిటరైన్ చేసుకున్న ఆర్సీబీకీ వికెట్ కీపర్ అవసరం ఎంతో ఉంది. అందుకని.. పంత్‌ను పట్టేయాలని బెంగళూరు భావిస్తోంది. పర్స్‌లో రూ.83 కోట్లు ఉండడంతో ఆర్సీబీ అతడికి భారీ ధర పెట్టేందుకు రెడీగా ఉంది.

కెప్టెన్ కేఎల్ రాహుల్‌ను రిటైన్ చేసుకోని లక్నో సూపర్ జెయింట్స్ కూడా పంత్‌ను దక్కించుకోవాలనే పట్టుదలతో ఉంది. పర్స్‌లో రూ.69 కోట్లు ఉండడంతో వేలంలో గట్టిగానే ప్రయత్నించాలని సంజీవ్ గొయెంకా బృందం అనుకుంటోంది. మాజీ చాంపియన్ గుజరాత్ టైటాన్స్ కూడా పంత్‌ను కొనేందుకు ఆసక్తి చూపిస్తోంది. వికెట్ కీపర్లు వృద్ధిమాన్ సాహా, మాథ్యూ వేడ్‌లను వదిలేసిన గుజరాత్ పంత్ కోసం 'నువ్వానేనా' అన్నట్టు వేలం పాటలో పాల్గొనే అవకాశముంది.

# స్థానిక పోరుకు సిద్ధంకండి

- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ సంఖ్యలో గెలిపించుకోవాలి
- టీపిసిసి అధ్యక్షుడు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్



**నవాబుపేట నవంబర్ 3( జనం సాక్షి) :** త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ సంఖ్యలో గెలిపించి తెలంగాణ రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలువాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ వికారాబాద్ జిల్లా పార్టీ నాయకులకు సూచించారు. ఆదివారం నగరంలోని ఆయన నివాసంలో వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా శాలువాలు పుష్పగుచ్చాలు సమర్పించి ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా వాసులతో ఆయన మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలోని అన్ని మండల పరిషత్తులు జడ్పిటిసి స్థానాలు సర్పంచులు ఎంపిటిసి సభ్యులు భారీ సంఖ్యలో గెలిపించి వికారాబాద్ జిల్లా సత్తా మరోసారి నిరూపించాలని ఆయన సూచించారు. బిజెపి బిఆర్ఎస్ పార్టీలకు జిల్లాల్లో స్థానం లేకుండా చేయాలని అందుకోసం పార్టీ నాయకులు సమన్వయంతో పార్టీ ప్రతిష్టకు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి ప్రజలను అర్థమయ్యే రీతిలో వివరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలు కైవసం చేసుకోవాలని ఆయన సూచించారు. తెలంగాణ పిసిసి అధ్యక్షుడిని కలిసిన వారిలో వికారాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్థ సుధాకర్ రెడ్డి, నవాబుపేట మండల సర్పంచ్ల సంఘం మాజీ అధ్యక్షుడు, సాయిధమం దేవాలయ కమిటీ చైర్మన్ రావు గారి వెంకట్ రెడ్డి, చిట్టెపు మల్లారెడ్డి యువజన కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ ముదిరాజ్ లతోపాటు జిల్లాలోని వివిధ మండలాల కార్యకర్తల నాయకులు పాల్గొన్నారు.



# దళారీ వ్యవస్థ చేతిలో రైతులు మోసపోవద్దు

## పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య

**కుల్కచర్ల, నవంబర్ 3 (జనంసాక్షి):** రైతులు దళారీ వ్యవస్థ చేతిలో మోసపోకూడదనే ఆలోచనతో ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టీ.రామ్మోహన్ రెడ్డి అన్నారు.ఆదివారం కుల్కచర్ల మండల కేంద్రంలో పీఏసీఎస్, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను మార్కెట్ యార్డులో సింగిల్ విండో చైర్మన్ కనకం మొగులయ్య, డైరెక్టర్లు, సీఈవో బక్కారెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రభుత్వం రైతుల కోసం గిట్టుబాటు ధర అందిస్తున్నదని, తాలు చెత్తాచెదారం లేకుండా బాగా ఆరబోసి శుద్ధి చేసిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బొలసని భీంరెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్ష కార్యదర్శులు బిఎస్ ఆంజనేయులు, గోపాల్ నాయక్, బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్, నాయకులు జోగు వెంకటయ్య గౌడ్, సీహెచ్ ఆనందం, అంజీలయ్య గౌడ్, రవీందర్ నాయక్, బచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా యూత్ నాయకులు కుమ్మరి స్వామి, మాజీ సర్పంచ్ అంతారం కృష్ణయ్య, పీరంపల్లి జంగయ్య, భరత్, వెంకటేష్, పుడ్ విల్లా గోపాల్, కొమ్ము శ్రీను,పాలకవర్గం, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# డా నీరజా ఫెర్టిలిటీ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

## నాణ్యమైన వైద్య సేవలందించాలి : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 03 (జనంసాక్షి):** నాణ్యమైన వైద్య సేవలందించడంలో పోటీ పడాలని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.ఆదివారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఏబివి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో డా నీరజా ఫెర్టిలిటీ సెంటర్ ను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.ముందుగా ఎమ్మెల్యేను డాక్టర్ నీరజా, డాక్టర్ భార్గవి, డాక్టర్ ఆనంద్ పూల బొకె ఇచ్చి శాలువాతో సత్కరించారు.అత్యధిక వైద్య సేవలను అందుబాటులోకి చేస్తున్న వైద్యులను వారు అభినందించారు. వైద్య సేవలకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారాలు అందిస్తున్నారు. పేద మధ్యతరగతి వర్గాల వారికి అందుబాటులో వైద్య సేవలు ఉండాలన్నారు. వైద్య అభివృద్ధి తోనే సమాజ శ్రేయస్సు మనుగడ సాధిస్తుందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ నీరజా మాట్లాడుతూ సమగ్ర పరిశీలన సంపూర్ణ పరిష్కారం మేము మా దగ్గరికి వచ్చిన దంపతులను సమగ్రంగా పరిశీలించి, వారి సమస్యను కూలంకుషంగా అర్థం చేసుకుంటామని, తర్వాత వారికి తగిన జీవనశైలి మార్పులను తెలియజేస్తామని, అలాగే తగిన మందులను ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.ప్రతి ఒక్కరి గురించి ప్రత్యేక శ్రద్ధ మేము ప్రతి ఒక్కరి గురించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని.. వారికి చేసే ప్రతి ప్రక్రియకు ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవడం, ప్రతి ప్రక్రియను చాలా జాగ్రత్తగా చేయడము మా ప్రతేకత అని చెప్పారు. ఈ కార్యమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షులు కొంకళ్ల చెన్నయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాబర్ ఖాన్,రఘు నాయక్, బసవేశ్వర్, ఇబ్రహీం,జమృద్ ఖాన్,పురుషోత్తం రెడ్డి,కృష్ణ రెడ్డి, జకారం చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# డబ్బాల మాటున డబ్బులు వసూల్!

## హైదర్ షాకోట్ ఎర్రకుంట చెరువు వద్ద 'అక్రమాలు'

- స్థానిక కాంగ్రెస్ నాయకుడి అండతో యథేచ్ఛగా దందా
- ఒకవైపు కార్పొరేషన్‌లో విధులు.. మరోవైపు అద్దెల దందా
- అభివృద్ధి పనులకు ఆటంకంగా మారిన వైనం

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అధికారుల పనితీరు అధ్వానంగా మారింది. కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ ఎర్రకుంట చెరువు సుందరీకరణ పనులు శరవేగంగా జరుగుతుంటే అంతే వేగంగా అక్రమ డబ్బాల నిర్మాణాలు పుట్టగొడుగులా పుట్టుకొస్తున్నాయి. దీనిపై మొదట్లోనే అరికట్టాల్సిన అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడంతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. ఒకవైపు కార్పొరేషన్‌లో విధులు నిర్వర్తిస్తూనే మరోవైపు ఓ సీనియర్ కాంగ్రెస్ నాయకుడి అండదండలతో అక్రమ డబ్బాలు పెట్టుకున్నవారు యథేచ్ఛగా అద్దె వసూలు చేస్తున్నారు. ఇటు విధులూ, అటు అద్దెలతో సొంత జేబులు నింపుకుంటున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తున్నాయి.



**రాజేంద్రనగర్,నవంబర్ 3(జనంసాక్షి) :** శానిటేషన్ విభాగంలో అటెండర్‌గా పనిచేస్తున్న ఓ దంపతులు అక్రమ డబ్బాలు నిర్మించి అద్దెలు వసూలు చేస్తున్నారు. కార్పొరేషన్‌లో జీతాలు తీసుకుంటూ ప్రభుత్వ స్థలంలో అక్రమ డబ్బాలు నిర్మించి సోమ్ము చేసుకోవటం పట్ల గ్రామస్తులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. అడిగితే తాము డబ్బాలు తొలగించేది లేదని అవసరమైతే ఇక్కడే ధర్నాలు చేపడతామని అనడం గమనార్హం. అధికారులకు ఓ న్యాయం సామాన్యులకైతే మరో న్యాయమా అంటూ ప్రజలు నిలదీస్తున్నారు. దీనిపై అధికారులు ఎందుకు దృష్టి పెట్టడం లేదని ప్రశ్నిస్తున్నారు. కార్పొరేషన్‌లో విధులు నిర్వహిస్తున్నందుకు అధికారులు అండగా నిలుస్తున్నారని పలువురి ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో పలు అక్రమ డబ్బాలు ఈ ప్రాంతంలో వెలిసినా స్వచ్ఛందంగా కొందరు విరమించుకుని వెనక్కి తగ్గారు. కానీ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పార్టీలో చేరిన తర్వాత అదే కాంగ్రెస్ నాయకుడి మరింత విఱ్రవీగుతున్నట్టు తెలుస్తోంది. ఎమ్మెల్యే అండ నిండుగా ఉందని ఇలాంటి అక్రమ కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నట్టు విమర్శలొస్తున్నాయి. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేరు ఉపయోగిస్తూ ఆయనకు మచ్చ తెస్తున్నారని ఎమ్మెల్యే అభిమానులు వాపోతున్నారు. ఈ విషయమై కమిషనర్ ను వివరణ కోరగా ఫోన్‌లో అందుబాటులోకి రాలేదు. ఇక ఈ రహదారి గుండా హైదర్ షాకోట్, గంధంగూడ నార్సింగి ప్రధాన ప్రాంతాలకు మార్గం ఉండడంతో డబ్బాలతో ట్రాఫిక్ ఏర్పడి నరకయాతన అనుభవిస్తున్నామని స్థానికులు, గ్రామస్తులు వాపోతున్నారు. ఎర్రకుంట చెరువు అభివృద్ధి పనులకు ఆటంకం కాకుండా అక్రమంగా వెలిసిన డబ్బాలను అధికారులు వెంటనే తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.




# అనాథలకు ఆసరాగా దుస్తులు, ఔషధాలు

**హైదరాబాద్ (జనంసాక్షి) :** హైదరాబాద్ నగరంలో రోడ్ల పక్కన ఫుట్‌పాత్‌లు జీవనాధారంగా దయనీయ స్థితులలో జీవనం సాగిస్తున్న అనాథలు, అభాగ్యులు, నిరుపేదలకు స్కై ఫౌండేషన్ అండగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో ప్రతి ఆదివారం తన సేవా కార్యక్రమంలో భాగంగా నిన్నటి ఆదివారం నాడు దుస్తులు పంపిణీ చేసింది. వివిధ రుగ్మతలతో బాధపడుతున్న వారిని గుర్తించి ఔషధాలు అందించింది. ఈ అభాగ్యుల జీవన పరిస్థితి మెరుగుపడే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చట్టాలను రూపొందించి, ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి అమలుపరచాలని విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్. వై.సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని పాల్గొన్నారు.

# వరంగల్‌ను రెండో రాజధాన్ని చేస్తాం

**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార, పౌరసంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**వరంగల్ ఈస్ట్, నవంబర్ 03 (జనం సాక్షి) :** వరంగల్ మహా నగరాన్ని రెండవ రాజధానిగా అభివృద్ధి చేయుటకు అన్ని చర్యలు తీసుకొంటున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార, పౌరసంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, వరంగల్ హనుమకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి. ప్రావీణ్య లతో కలిసి వరంగల్ నగరంలోని భద్రకాళి బండ్ సుందరీకరణ పనులను, భద్రకాళి చెరువు బొంది వాగు వరద నివారణ పనులను, నిర్మిస్తున్న భద్రకాళి మాడ వీధులను పరిశీలించి పనులలో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భద్రకాళి చెరువు బొంది వాగు వరద నివారణకు ప్రభుత్వం 158 కోట్లు మంజూరు చేసిందని,బొంది వాగు నాలా, భద్రకాళి నాలా, భద్రకాళి క్యాష్మెంట్ ఏరియా లలో చేపట్టే వరద నివారణకు సంబంధించిన అభివృద్ధి పనుల మ్యాప్ ను మంత్రి పరిశీలించి, వివరాలు అధికారులను అడిగి తెలుసుకుని సమర్థవంతంగా ఆయా పనులు నిర్వహించుటకు మంత్రి తగు సూచనలు చేశారు. భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ క్రీస్తుపూర్వం 600 ఏళ్ల క్రింద నిర్మించిన భద్రకాళి అమ్మవారి దేవాలయానికి ఒక ప్రత్యేకమైన చరిత్ర ఉందని, ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి ఖమం, ఉమ్మడి నిజాంబాద్, ఉమ్మడి మెదక్ జిల్లాల నుండి భక్తులు వస్తారని,ఈ ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో హైదరాబాద్ తర్వాత వరంగల్ పట్టణంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించి రెండవ రాజధానిగా అభివృద్ధి చేయడానికి ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు. వరంగల్ సమగ్రాభివృద్ధి చర్యల్లో భాగంగా భక్తుల అభిరుచికి అనుగుణంగా భద్రకాళి ఆలయం, మాడ వీధులను ఆగమ శాస్త్రం ప్రకారం అభివృద్ధి. చేస్తామని అన్నారు. ఆలయాన్ని అనుకొని ఉన్న చెరువు ను అభివృద్ధి చేయడానికి పరిశీలించడం జరిగిందని, సుమారు 380 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువు పూడిక పేరుకుపోయి, చెరువు లోతు తగ్గి సమాంతరంగా మారడం కారణంగా నీరు నిలువ సామర్థ్యం తగ్గిపోయిందని, వెంటనే చెరువు పూడికతీతకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను అదేశిచడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చిన వెంటనే వరంగల్ ప్రాంత వాసులకు ఎయిర్పోర్టు సేవలు అందుబాటులోకి తీసుకురానట్లు తెలిపారు. ఓ ఆర్ ఆర్, ఇన్నర్ రింగ్ రోడ్డు ఏర్పాటులతోపాటు రాబోయే 30 సంవత్సరాల వరకు నగర ప్రజలకు అవసరమగు మౌలిక వసతులు, అండర్ డ్రైనేజీ, ఎలక్ట్రిఫికేషన్ తదితర మౌలిక వసతులు కల్పించుటకు ప్రణాళికలను తయారు చేయడం జరిగిందని తెలిపారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాళోజీ నారాయణరావు కళా క్షేత్రాన్ని, పట్టణానికి సంబంధించిన మౌలిక వసతుల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారని. మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. భద్రకాళి చెరువు కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, సర్వే చేయించి అక్రమ నిర్మాణం తొలగిస్తామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇరిగేషన్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, కుడా పిఓ అజిత్ రెడ్డి, జిడబ్ల్యుఎంసి ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, ఈఈ లు భీం రావు, సంతోష్ బాబు, సీతారాం, ఇరిగేషన్, కూడా, జిడబ్ల్యూ ఎంసీ, రెవెన్యూ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు అక్కడక్కడ వర్షాలు

**హైదరాబాద్, నవంబర్ 3 (జనంసాక్షి) :** ఉపరితల ఆవర్తనం కారణంగా తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల భారీ వర్షాలు కురిసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ అధికారులు మరోసారి తెలంగాణ ప్రజలకు రెయిన్ అలర్ట్ జారీ చేశారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సోమవారం వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, గద్వాల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయని ఎల్లో అలర్ట్ జారీ చేసింది. మిగతా చోట్ల మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ క్రమంలో రైతులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ అధికారులు సూచించారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వ కృషి






- **అన్ని వర్గాల విద్యార్థులు అందరూ ఒకే చోట చదువుకునేల అద్భుతంగా నిర్మాణం**
- **10 ఏళ్ల పాలనలో టిఆర్ఎస్ నేతలు సంక్షేమ విద్యార్థుల మెస్ చార్జీలకు ఒక్క రూపాయి పెంచలేదు**
- **7 లక్షల కోట్ల అప్పులు మాత్రం చేశారు**
- **బడుగు, బలహీన వర్గాల కోసమే కోరి కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నాం**
- **పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం ఎస్ఎల్బీసీ సొరంగంలో ఒక్క కిలోమీటర్లు తవ్వలేదు**
- **20 నెలల్లో ఎస్ఎల్బీసీ సొరంగం ప్రాజెక్టు పూర్తి చేస్తాం**
- **తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**గరిడేపల్లి, నవంబర్ 3 (జనంసాక్షి) :** ప్రజా సంక్షేమమే ద్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.గత ప్రభుత్వం గత ఏడాది రెసిడెన్షియల్ పాఠశాలలకు 70 కోట్లు కేటాయించింది.. కానీ మా ప్రభుత్వం ఒకే ఏడాది 5 వేల కోట్లు కేటాయించి నిరుపేద పిల్లలపై మాకు ఉన్న చిత్తశుద్ధిని చాటాం ప్రగతిశీల భావాలతో ముందుకు పోవాలి అద్భుతమైన తెలంగాణ ను ఆవిష్కరించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు యావత్ మంత్రిమండలి రోజుకు 18 గంటల పాటు పనిచేస్తున్నామన్నారు.ఈ రాష్ట్ర సంపద ప్రజలకు ఉపయోగపడాలి పాలకులు పంచుకోవడానికి కాదు గత పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పరిపాలించిన టిఆర్ఎస్ నేతలు సంక్షేమ విద్యార్థుల మెస్, కాస్మోటిక్స్ చార్జీలు ఒక్క రూపాయి కూడా పెంచలేదని అలాంటివారు తగుదునమ్మా అంటూ మా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఆదివారం హుజూర్ నగర్ నియోజకవర్గంలోని గడ్డిపల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన అనంతరం డిప్యూటీ సీఎం స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. ఈ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసమే కోరి కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నామని గుర్తు చేశారు. అలాంటి రాష్ట్రంలో గత పాలకులు పదేళ్లపాటు ఈ వర్గాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని వివరించారు. 2007 తర్వాత నిరుపేద విద్యార్థులు చదువుకునే సంక్షేమ వసతిగృహాలు రెసిడెన్షియల్ పాఠశాలలో మెస్, కాస్మోటిక్ ఛార్జీలు ఒక్క రూపాయి కూడా పెంచలేదని అన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే ఇందిరమ్మ ప్రభుత్వం దీపావళి పండుగ రోజు 7.50 లక్షల మంది నిరుపేద విద్యార్థులు చదువుకునే సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో మెస్, కాస్మోటిక్స్ చార్జీలు ఒక్కసారిగా 40 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకుందామని ఆ మేరకు ఆదేశాలు విడుదల చేశామని తెలిపారు. మూడు నుంచి ఏడవ తరగతి వరకు చదువుకునే విద్యార్థుల మెస్ చార్జీలు 950 నుంచి 1330కి పెంచామని, 8 నుంచి 10 వ తరగతి వరకు చదువుకునే విద్యార్థుల మెస్ చార్జీలు 1100 ఉండగా వాటిని 1540కి పెంచామని తెలిపారు. ఇంటర్ నుంచి పీజీ వరకు విద్యార్థుల మెస్ చార్జీలు 1500 ఉండగా 2100 పెంచామన్నారు.

భారతదేశంలో ఎక్కడ లేని విధంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ భూమి పూజలో పాల్గొనడం ఈరోజు విద్యారంగానికి చారిత్రాత్మకం అని అభివర్ణించారు.నాలుగో తరగతి నుంచి 12వ తరగతి వరకు అన్ని వర్గాల విద్యార్థులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, జనరల్ అందరూ ఒకే చోట చదువుకునేల అద్భుతంగా నిర్మాణం చేపడుతున్నా మన్నారు. ప్రధానంగా విద్య, వైద్యం పై దృష్టి పెట్టి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. పాఠశాలలు పెట్టడమే కాదు వాటికి నిధులు కేటాయించి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. గత ప్రభుత్వం గత ఏడాది రేజించల్ పాఠశాలలకు 70 కోట్లు మాత్రమే కేటాయించింది కానీ మా ప్రభుత్వం ఇదే రంగానికి ఒకే ఏడాదిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కోసం ఐదు వేల కోట్లు కేటాయించాం అంటే పేద పిల్లల భవిష్యత్తుపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి ఏంటో మీ అందరూ గమనించాలని అన్నారు. ప్రతి పైసా పోగు చేసి ప్రజల కోసం ఖర్చు పెడతాం సంపద సృష్టిస్తాం పేదలకు పంచుతాం పేదల కోసం కష్టపడతామని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ప్రారంభించేల ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. ప్రగతిశీల భావాలతో ముందుకు పోవాలని, అద్భుతమైన తెలంగాణ ఆవిష్కరించుకుందామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు యావత్ క్యాబినెట్ నిర్ణయించుకొని రోజుకు 18 గంటల పాటు పనిచేస్తున్నామని తెలిపారు. ఈ రాష్ట్ర సంపద ప్రజలకు ఉపయోగపడాలి కానీ పాలకులు పంచుకోవడానికి కాదు అన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ ఎక్కడి పనులు అక్కడే నిలిచి ఉండగా మేము అధికారంలోకి రాగానే పర్యావరణ అనుమతులు సాధించామని తెలిపారు. ఏడాదిలో మూడు సార్లు పర్యటించి రెండు యూనిట్లు సింక్రనైజ్ చేశామని తెలిపారు.ఎస్ ఎల్ బి సి సొ రంగం ప్రాజెక్టును కుర్చీ వేసుకుని కూర్చుని పూర్తి చేయిస్తామని, నల్లగొండ జిల్లాను సస్యశ్యామలం చేస్తామని చెప్పిన గత పాలకులు పదేళ్ల కాలంలో ఒక్క కిలోమీటర్ సొరంగం తొవ్వకం పూర్తి చేయలేదని విమర్శించారు. మొత్తం 42 కిలోమీటర్ల సొరంగ మార్గం కాగా 32 కిలోమీటర్లు కాంగ్రెస్ ప్రభుత్వాల కాలంలోనే తవ్వితే మిగిలిన 10 కిలోమీటర్లలో ఒక్క కిలోమీటర్ కూడా పదేళ్లు పాలించిన టిఆర్ఎస్ పాలకులు పూర్తి చేయలేదని విమర్శించారు. మేం అధికారంలోకి రాగానే ఎస్ఎల్బీసీ దగ్గర సమీక్ష సమావేశం పెట్టి ప్రతి నెల ఎంత పని జరిగితే అంత మొత్తానికి వెను వెంటనే నిధులు మంజూరు చేస్తామని చెప్పాం. 20 నెలల్లో ఎస్ఎల్బీసీ సొరంగం పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి తాను ఎస్ ఎల్ బి సి దగ్గర సమీక్ష చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ పి రాంబాబు, మండల ప్రత్యేక అధికారి శ్యాంసుందర్, తాహసిల్దార్ బండ కవిత, ఎంపీడీవో సరోజ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీలు కటకం ఆశ రమేష్ , పైడిమర్రి రంగనాథ్, ఎల్ 27 లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ సుందరి నాగేశ్వరరావు, ఆరె పూరి నారాయణ, బానోతు శ్రీనివాస్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి వడ్ల గింజనూ కొంటాం

- **ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ ఏర్పాటు పూర్తి..**
- **రైతులకు అందుబాటులోకి ధాన్యం గోదాములు**
- **మంత్రి దనసరి అనసూయ సీతక్క**



**ములుగు ప్రతినిధి, నవంబర్ 03(జనంసాక్షి) :** రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందనీ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రము లోని పాల్ సబ్ పల్లి రోడ్డు లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 1000 ఎంటి గోదాంను మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పి ఎస్ సి ఎస్ చైర్మన్ సత్తి రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రవి చందర్ లతొ కలసి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి వడ్ల గింజలను ప్రభుత్వం కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు. ములుగు ప్రాంతంలో చాలా మంది రైతులు ఎక్కువ ధాన్యాన్ని పండించడం జరుగుతుందని, పండించిన పంటను దృష్టిలో ఉంచుకొని ములుగు ప్రాంతంలో ఎక్కువ సంఖ్యలో గోదాం లు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. రైస్ మిల్లర్లు, పిఎసిఎస్ కేంద్రాలు సమన్వయంతో రైతులు పండించిన పంటను కొనుగోలు చేసి రైతులకు మేలు చేసే విధంగా చూడాలని అన్నారు. ములుగు ప్రాంతంలో ధాన్యం రావడానికి కొంత ఆలస్యం అవుతున్నప్పటికీ అధికారులు పకడ్బందీ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని సూచించారు. రాబోయే రోజుల్లో ములుగు ప్రాంతంలో అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏకకాలంలో ప్రారంభించడం జరుగుతుందని, త్వరలోనే రైతులకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అదేవిధంగా ఎక్కడైతే గోదాం నిర్మాణం అవసరం ఉంటుందో రైతులు జిల్లా కలెక్టర్ కు తెలియజేయాలని పేర్కొన్నారు. ములుగు ప్రాంతంలో ఉపాధి హామీ పథకం పనులలో భాగంగా రైతులకు ఉపయోగపడే పనులను చేసే దిశగా చూడాలని, చెక్ డ్యాం ల నిర్మాణం వంటి పనులు చేయాలని అన్నారు. వీటి కోసం దాదాపు రాష్ట్రం వ్యాప్తంగా 1370 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. ఐటీడీఏ నుంచి 50 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని, పంచాయతీ రాజ్ విభాగం నుంచి సీసీ రోడ్స్ నిర్మాణం వంటి పనులు గుర్తించడం జరిగిందని తెలిపారు. ఉపాధి హామీ పనులపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపెట్టాలని, గ్రామాలలోని ఉపాధి హామీ కూలీలకు పని దినాలు కల్పించడంతోపాటు, పనులు అందరికీ ఉపయోగపడే విధంగా ఉండే విధంగా చూసుకోవాలని, చేసే ప్రతి పని అందరికీ ఉపయోగకరంగా ఉండాలని, పనుల విషయంలో నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని అన్నారు. ఉపాధి హామీ పథకం కూలీల జీవన ప్రమాణాలను పెంపొందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, డిసిఓ సర్దార్ సింగ్, పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మెన్ రాజు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బాదం ప్రవీణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఝాన్సీరెడ్డి త్వరగా కోలుకోవాలి

**పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**





**పాలకుర్తి నవంబర్ 03 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అక్టోబర్ 3 తేదీన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలో ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడంతో ప్రమాదవశాత్తు వేదిక కూలి కాలు విరగడంతో పాటు తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాదులో గల ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం హైదరాబాద్ బంజారాహిల్స్ లో తన స్వగృహంలో విశ్రాంతి పొందుతున్న ఝాన్సీ రెడ్డి ని ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, హైదరాబాద్ డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, ఝాన్సీ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించాలని, త్వరగా కోలుకొని ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడాలని ఆకాంక్షించారు. ఝాన్సీ రెడ్డి ని పరామర్శించేందుకు బంజారాహిల్స్ లో గల తన స్వగృహానికి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు నరేందర్ రెడ్డి లను పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, ఆహ్వానించి, పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



# గుమ్మడిదలలో దొంగల కలకలం

**గుమ్మడిదల, నవంబర్ 3 (జనంసాక్షి) :** గుమ్మడిదల మండల కేంద్రంలో ఆదివారం పట్టపగలు ఇద్దరు ఇంట్లో చోరీ జరగడం కలకలం రేపింది. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. గుమ్మడిదల గ్రామానికి చెందిన చిమ్ముల రవీందర్ రెడ్డి ఇంట్లో అతని భార్య రజిత సమీపంలోని బంధువుల ఇంట్లో సుమారు 11 గంటల సమయంలో పూజ కి వెళ్లి తిరిగి ఇంటికి వచ్చేసరికి ఇల్లు తాళం పగల కొట్టి ఉండడం ఇంట్లో వస్తువులన్నీ చిందరవందరగా ఉండడం గుర్తించింది. దీంతో ఒక్కసారిగా బీరువా వద్దకు వెళ్లి చూడగా సుమారు 31 తులాల బంగారు ఆభరణాలు, 10 తులాల వెండి, నాలుగు వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. అలాగే మండల కేంద్రానికి చెందిన జె శ్రీనివాస నాయక్ జిన్నారం లో వసతి గృహంలో ఉంటున్న తన కూతురి వద్దకు శనివారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో వెళ్లినట్లు తెలిపారు. తిరిగి తాను ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటి తాళం పగిలి ఉండడం ఇంట్లో సుమారు ఐదు తులాల వెండి, 15 వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. బాధితుల ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన సీఐ సురేందర్, ఎస్సై మహేశ్వర్ రెడ్డి పోలీసుల బృందం సీసీ ఫుటేజ్ ల ద్వారా దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన గురించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వచ్చే ఎన్నికల్లో భారీ మెజారిటీతో అధికారంలోకి కాంగ్రెస్

- **మళ్లీ రేవంత్ రెడ్డినే తెలంగాణ సీఎం**
- **బిజెపి నేత మహేశ్వర్ రెడ్డి చిలకజోస్యం మానుకోవాలి**
- **మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ సాగర్ రావు**



**మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 3 (జనంసాక్షి) :** రాబోయే ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో అధికారంలోకి వస్తుందని , రేవంత్ రెడ్డి మరో 5 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా ఉంటారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పదవీ వియోగం ఉందని బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి చిలక జోష్యం చెప్పడం మానుకోవాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు హితవు పలికారు. ఆదివారం నాడు మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ..... మహేశ్వర్ రెడ్డి బీజేపీలో చేరిన తర్వాత జ్యోతిష్యం నేర్చుకున్నాడెమో అని ఎద్దేవాచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యం లో అధికారంలోకి వచ్చాము మళ్లీ జరిగే ఎన్నికల్లో కూడా రేవంత్ నాయకత్వంలోనే 100 సీట్లతో అధికారంలోకి వస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం అనేది అసంభవమని ,బీఆరెస్ దుకాణం మూత పడిందని తెలిపారు. కాంగ్రెస్ లో అంతర్గత విభేదాలు కుటుంబ సమస్యలులాంటివన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మంచిర్యాల పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మంచిర్యాల లో 300 కోట్ల వ్యయంతో 650 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం పనులు ఈనెలాఖరులో ఆరంభం అవుతాయని పేర్కొన్నారు. 255 కోట్లతో కరకట్ట నిర్మాణం పనులు కూడా మొదలవుతాయని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం నిర్దేశిత గడువులో పూర్తి చేసి తీరుతానని స్పష్టం చేశారు. ఒకవేళ సకాలంలో నిర్మాణం జరిగితే ప్రతిపక్షాల నేతలు రాజకీయ సన్యాసం తీసుకుంటారా అని ప్రశ్నించారు. ఆసుపత్రి నిర్మాణంపై పెదవి విరుస్తున్న విపక్షాలకు అభివృద్ధి తో బుద్ధి చెబుతానని అన్నారు. తనను రాజకీయంగా ఎదుర్కోలేక బీజేపీ, బీఆరెస్ రెండు పార్టీలు ఏకమయ్యాయని విమర్శించారు. రెండు పార్టీలు ఒకటి కాలేదని కాణిపాకం గణపతి ఆలయంలో ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. మంచిర్యాల నియోజకవర్గ ములో పంచాయతీ రాజ్ శాఖ , ఆర్ అండ్ బీ ద్వారా రహదారుల నిర్మాణంకు 70 కోట్లు మంజూరు చేయించనున్నట్లు తెలిపారు. రైతు భరోసా పై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. కొన్ని సవరణలు చేయడం వల్ల జాప్యం జరిగిందని వివరణ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370